



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

ఆదివారం | 4 జనవరి 2026 | విజయవాడ

సంపుటి 19 | సంచిక 75

| పేజీలు 8+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

☞ కరెంట్ అఫైర్స్

☞ నమూనా ప్రశ్నాపత్రాలు

☞ విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - హేమంతఋతువు, పుష్య మాసం బహుళ పాడ్యమి మ.2.29, పునర్వసు సా.5.40, వర్జ్యం ఉ.7.47 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం ఉ.4.07 నుంచి 4.51 వరకు

## మా అదుపులోనే వెనెజువెలా అధ్యక్షుడు



6 లో

- మదురోను కస్టడీలోకి తీసుకున్నామన్న ట్రంప్
- వెనెజువెలాపై అమెరికా వైమానిక దాడి
- ఇది సైనిక దురాక్రమణేనని రష్యా వ్యాఖ్య

వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను, ఆయన సతీమణి సిలియా ఫ్లోర్స్ను తమ కస్టడీలోకి తీసుకున్నామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. వారిద్దరినీ ప్రస్తుతం వెనెజువెలా వెలుపలకు తరలించినట్లు తన సోషల్ మీడియా ప్లాటామ్ ట్రూత్ సోషల్లో వెల్లడించారు.

## ఛత్తీస్‌గఢ్‌లో వేర్వేరు ఎన్‌కౌంటర్లు

- 14 మంది మావోయిస్టులు హతం
- సుక్మా జిల్లాలో కాల్పులు, కాల్పుల్లో కుంటా ఏరియా కమిటీ కార్యదర్శి మంగడు మృతి, ఘటనాస్థలి నుంచి ఏకే-47, ఇన్సాస్ రైఫిల్స్, ఆయుధాలు స్వాధీనం చేసుకున్న పోలీసులు

వివరాలు-6లో



## చరిత్ర సృష్టించిన సిద్ధరామయ్య



6 లో

- సుదీర్ఘకాలం కర్ణాటక సీఎంగా సిద్ధరామయ్య రికార్డు
- సీఎంగా 2,791 రోజులు దాటిన సిద్ధు పదవీకాలం
- మాజీ సీఎం దేవరాజ్ ఉర్స్ 2,789 రోజుల రికార్డు బ్రేక్

కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సరికొత్త రికార్డును సొంతం చేసుకున్నారు. సుదీర్ఘకాలం పాటు రాష్ట్ర సీఎంగా సేవలు అందించిన నేతగా చరిత్ర సృష్టించారు. అది కూడా ఈ ఏడాది నూతన సంవత్సర వేడుకల రోజున (జనవరి 1న) ఈ రికార్డ్ను క్రియేట్ చేశారు. ఇంతకుముందు ఈ రికార్డు మాజీ సీఎం దేవరాజ్ ఉర్స్ పేరిట ఉండేది. 2026 జనవరి 2 నాటికి సీఎం హోదాలో 2,791 రోజుల పదవీ కాలాన్ని సిద్ధరామయ్య పూర్తి చేసుకున్నారని పేర్కొంటూ కర్ణాటక ప్రభుత్వం అధికారిక గెజిట్ నోటిఫికేషన్ను విడుదల చేసింది.

## చైనాకు వంత పాడిన పాక్

- ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్-పాక్ మధ్య ఘర్షణలను తగ్గించడంలో కీలక పాత్ర పోషించామన్న చైనా
- శాంతి కోసం చైనా దౌత్యం చేసిందని వెల్లడి



6 లో

## రాష్ట్రంలో పెట్టుబడుల ఊపు

- కొత్త సంవత్సరానికి బలమైన ఆరంభం
- దేశీయ పెట్టుబడుల్లో ప్రథమ స్థానంలో ఏపీ
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఫలితాలు సుస్పష్టం
- పాలసీ సంస్కరణలతో పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెరిగింది
- ఇన్వెస్టర్లకు కృతజ్ఞతలు తెలిపిన సీఎం చంద్రబాబు

దేశంలో అత్యంత ఆకర్షణీయమైన పెట్టుబడుల గమ్యస్థానంగా రాష్ట్రం మారింది. 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి తొమ్మిది నెలల్లో దేశానికి వచ్చిన మొత్తం పెట్టుబడుల్లో 25.3 శాతం వాటా ఏపీ దక్కించుకున్నట్లు బ్యాంక్ ఆఫ్ బరోడా సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సీఎంఐఈ) నివేదికలో వెల్లడించింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడుల ఊపు, కొత్త సంవత్సరానికి బలమైన ఆరంభమని వ్యాఖ్యానించారు.



2 లో

## కొండగట్టులో నేను కరసేవ చేస్తా

- అంజన్న గిరి ప్రదక్షిణకు రోడ్డు మొదలుపెట్టండి
- టీటీడీ నిధులతో నిర్మించనున్న భవనాలకు శంకుస్థాపన చేసిన పవన్
- దీక్ష విరమణ మండపం, 96 గదుల సత్రం నిర్మాణం
- ప్రత్యేక పూజలు అనంతరం ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్



2 లో

ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు పవన్ కల్యాణ్ తెలంగాణలోని జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. రూ.35.19 కోట్ల టీటీడీ నిధులతో భక్తుల వసతి కోసం 96 గదుల ధర్మశాల, దీక్ష విరమణ మండప నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు.

## గుంటూరులో ఘనంగా తెలుగు మహాసభలు

- భారీగా తరలి వచ్చిన తెలుగు భాషాభిమానులు, సాహితీప్రియులు
- అన్నమయ్య కీర్తనల సహస్ర గళార్చనతో మార్మోగిన ప్రాంగణం
- అమ్మ భాష అమృతంలాంటిదన్న స్పీకర్ అయ్యన్న పాత్రుడు
- మాతృభాషను ఎన్నడూ మరవొద్దన్న సుప్రీం జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహ,



2 లో



ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో గుంటూ రులో మూడో ప్రపంచ తెలుగు మహాసభలు నేడు ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు జరగనున్న ఈ వేడుకలకు తెలుగు భాషాభిమానులు, సాహితీప్రియులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అన్నమయ్య కీర్తనల సహస్ర గళార్చ న నడుమ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహ, విశ్వయోగి విశ్వంజీ, ఏపీ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు, గుంటూరు మేయర్ కోవెల మూడి రవీంద్ర చేతుల మీదుగా ఈ కార్యక్రమం ప్రారంభ మైంది. ప్రధాన వేదిక ముందు ఏర్పాటు చేసిన రామోజీరావు హస్తకళల ప్రాంగణంలో తెలుగు భాష ప్రాచీనత్వాన్ని ప్రస్ఫుటించేలా పురాతన సాహిత్యం, ప్రాచీన నాణేలు, తెలుగు సంప్రదాయ వంటకాలు సందడి చేశాయి.


సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


## నగదు రహిత వైద్య సేవల్లో భారీ పురోగతి

- డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ వ్యయంలో 60 శాతం పెరుగుదల
- 21 శాతం పెరిగిన లబ్ధిదారులు
- నిర్దేశిత సమయంలో రోగుల వద్దకు చేరుకుంటున్న 108 వాహనాలు
- అగ్రిమెంట్ ప్రకారం 95 శాతం రోగులను గంటలో ఆసుపత్రులకు చేరుస్తున్న 108 అంబులెన్సులు
- 104 వాహనాల ద్వారా త్వరలో ఇంటి వద్దనే 41 వైద్య పరీక్షలు
- అమలు, నిర్వహణను సమీక్షించిన మంత్రి సత్యకుమార్ యాదవ్



7 లో

కూటమి ప్రభుత్వ నిరంతర పర్యవేక్షణతో ప్రజలకు డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద ఉచిత వైద్య సేవలు అందించడంలో సానుకూలమైన మార్పు స్పష్టంగా కనిపిస్తోందని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. ఈ పథకం కింద కూటమి ప్రభుత్వ పాలనలో భారీగా పెరిగిన వ్యయం మరియు లబ్ధిదారుల సంఖ్య ఇందుకు నిదర్శనమని మంత్రి తెలిపారు. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవల అమలును, 108 మరియు 104 సేవలను శనివారంనాడు వర్చువల్ గా సంబంధిత అధికారులతో మంత్రి వివరంగా సమీక్షించారు.

## నేడే భోగాపురం గగన విహారానికి ముహూర్తం



2 లో

- ట్రయల్ రన్ ప్రారంభించనున్న మంత్రి రామ్మోహన్ నాయుడు
- ఢిల్లీ నుండి నేరుగా భోగాపురంకు విమానంలో రాక
- మారనున్న ఉత్తరాంధ్రా రూపు రేఖలు

విజయనగరం జిల్లాలోని భోగాపురం గ్రీన్ ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో గేమ్-ఛేంజర్‌గా మారబోతోంది. ఉత్తరాంధ్ర వాసుల చిరకాల స్వప్నమైన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి ట్రైల్ రన్‌గా జనవరి 4న తొలి వాణిజ్య విమానం దిగనుంది.

## అన్నవరం వ్రతాల సెక్షన్‌లో లక్షల మాయాజాలం



7 లో

- వెలుగుచూసిన బినామీ భాగోతం
- సత్యదేవుని సాక్షిగా.. నిలువు దోపిడీ!
- పురోహితుల పొట్టకొట్టి.. బినామీల అకౌంట్లకు లక్షల మళ్లింపు!
- దొంగ ఖాతాల వెనుక ఉన్న ఆ పెద్ద తలకాయ ఎవరు?
- రూ. కోటి యాభై లక్షల వరకు దారి మళ్లించిన వ్రతాల సెక్షన్ అధికారులు..! నిజం నిగ్గు తేలేనా ? నిద్రపోతున్న నిఘా-ఆడిట్ వ్యవస్థలు




# ఏపీలో పెట్టుబడుల ఊపు

**● కొత్త సంవత్సరానికి బలమైన ఆరంభం ● దేశీయ పెట్టుబడుల్లో ప్రథమ స్థానంలో ఏపీ ● స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఫలితాలు సుస్పష్టం ● పాలసీ సంస్కరణలతో పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెరిగింది ● ఇన్వెస్టర్లకు కృతజ్ఞతలు తెలిపిన సీఎం చంద్రబాబు నాయుడు**



అమరావతి : దేశంలో అత్యంత ఆకర్షణీయమైన పెట్టుబడుల గమ్యస్థానంగా రాష్ట్రం మారింది. 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి తొమ్మిది నెలల్లో దేశానికి వచ్చిన మొత్తం పెట్టుబడుల్లో 25.3 శాతం వాటా ఏపీ దక్కించుకున్నట్లు బ్యాంక్ ఆఫ్ బరోడా సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సీఎంఐఈ) నివేదికలో వెల్లడించింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడుల ఊపు, కొత్త సంవత్సరానికి బలమైన ఆరంభమని వ్యాఖ్యానించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఫలితాలు సుస్పష్టమని అన్నారు. పాలసీ సంస్కరణలతో పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెరిగిందని తెలిపారు.

**పెట్టుబడిదారులకు వేగవంతమైన సేవలు :** దేశీయ పెట్టుబడుల్లో ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంలో నిలవడం ప్రజలకు శుభవార్త అన్న ఆయన, ముందుచూపుతో అమలు చేస్తున్న పాలసీ సంస్కరణల ప్రభావం ఇదని తెలిపారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కార్యక్రమాల ద్వారా పెట్టుబడిదారులకు వేగవంతమైన సేవలు అందుతున్నాయన్నారు. ప్రోత్సాహకాల పంపిణీలో పారదర్శకత కోసం ఎస్క్రో ఆధారిత వ్యవస్థను ప్రవేశపెట్టామని వెల్లడించారు. రంగాలవారీగా స్పష్టమైన విధానాలు అమల్లోకి తీసుకొచ్చామన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడుల గమ్యస్థానంగా ఎంచుకున్న ఇన్వెస్టర్లకు సీఎం కృతజ్ఞతలు తెలిపారు. విజన్‌పై నమ్మకం ఉంచినందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ బృందం చేసిన కృషిని ప్రశంసనీయమన్నారు. ఇది విజయానికి ముగింపుగా కాకుండా భవిష్యత్ అభివృద్ధికి పునాదిగా అభివర్ణిద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. పెట్టుబడులు, భాగస్వామ్యాలు, స్థిరమైన వృద్ధిపై ప్రభుత్వం మరింత దృష్టి పెట్టిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు.

**అగ్రస్థానంలో ఆంధ్రప్రదేశ్ :** ఏపీ తర్వాత స్థానాల్లో ఒడిశా (13.1 శాతం), మహారాష్ట్ర (12.8 శాతం) ఉన్నాయి. గతంలో ముందు వరుసలో ఉన్న మహారాష్ట్ర, ఒడిశాలను దాటి పెట్టుబడుల ఆకర్షణలో ఏపీ అగ్రస్థానంలో నిలిచింది. తెలంగాణ 9.5 శాతం, గుజరాత్ 7.1 శాతం పెట్టుబడులతో ఆ తర్వాత స్థానాల్లో నిలిచాయి.

**సీఐఐ భాగస్వామ్య సదస్సులో 613 ఒప్పందాలు :** విశాఖ వేదికగా జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో రాష్ట్రంతో దేశవిదేశాల పెట్టుబడిదారులు 613 ఒప్పందాలు ద్వారా 13.25 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని గతంలో సంబంధిత అధికారులు వెల్లడించిన సంగతి తెలిసిందే. వీటి ద్వారా 16 లక్షలకు పైగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. భాగస్వామ్య సదస్సులో దాదాపు 5,587 మంది పాల్గొని కలసికట్టుగా విజయవంతం చేశారు.

**బ్యాటరీ తయారీ యూనిట్ :** పెట్టుబడుల సదస్సుకు ముందే జరిగిన ఎంఓయూల ద్వారా భారీ పెట్టుబడులు రాష్ట్రానికి రానున్నాయి. పలు కీలక సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. రెన్యూ పవర్, 'హీరో ఫ్యూచర్ ఎనర్జీస్', యాక్సిస్ ఎనర్జీ' ఉన్నాయి. ఓర్వకల్లులో సాలిడ్ స్టేట్ బ్యాటరీ పరిశ్రమ, కుప్పంలో పాదరక్షల తయారీ యూనిట్ కి తైవాన్ సంస్థలు ముందుకు వచ్చాయి. కర్నూలు జిల్లా ఓర్వకల్లు సమీపంలో జాయింట్ వెంచర్ ద్వారా ఎడ్వాన్స్ బ్యాటరీ తయారీ యూనిట్ ఏర్పాటుకు ఈ-జౌల్ ఇండియా ముందుకు వచ్చింది. 19వేల 500 కోట్ల పెట్టుబడితో 23 గిగావాట్ల సామర్థ్యంతో సాలిడ్ స్టేట్ బ్యాటరీ, క్యాథోడ్ యాక్టివ్ మెటీరియల్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఆర్థిక అభివృద్ధి బోర్డు(ఈడీబీ)తో ఒప్పందం చేసుకుంది. కుప్పంలో 400 కోట్లతో పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు అలీజియన్స్ సంస్థ ఒప్పందం చేసుకుంది. పాదరక్షల తయారీ సంస్థ పౌ చెన్ గ్రూప్ ఓ యూనిట్ ఏర్పాటు చేయనుంది. ఓర్వకల్లులో ఇమేజ్ సెన్సర్ యూనిట్ల ఉత్పత్తికి క్రియేటివ్ సెన్సర్ ఇంక్ సంస్థ ఆసక్తి వ్యక్తం చేసింది. సెమీకండక్టర్ మిషన్ కింద ప్రోత్సాహకాలు అందించాలని కోరిన సంగతి తెలిసిందే.

## కొండగట్టులో నేను కరసేవ చేస్తా



తెలంగాణ బ్యూరో ప్రతినిధిః ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు పవన్ కల్యాణ్ తెలంగాణలోని జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకు న్నారు. రూ.35.19 కోట్ల టీటీడీ నిధులతో భక్తుల వసతి కోసం 96 గదుల ధర్మశాల, దీక్ష విరమణ మండప నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. స్వామివారిని దర్శించుకున్న పవన్కల్యాణ్కు అర్చకులు ఘన స్వాగతం పలికారు. స్వామివారి తీర్థ ప్రసాదాలను జనసేనానికి ఇచ్చారు. ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నారంటే దేవుడి దయ ఉండాలని ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. కొండగట్టు అంజన్నపై నాకు అపారమైన నమ్మకం ఉందని చెప్పారు. కొండగట్టు అంజన్న నాకు పునర్జన్మ ఇచ్చారని తెలిపారు. విద్యుత్ ప్రమాదం నుంచి ఎలా బయటపడ్డానో ఇప్పటికీ ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. కొండగట్టు ఆంజనేయ స్వామినే నున్న కాపాడారని వివరించారు. దీక్ష విరమణకు మండపం, సత్రం కావాలని గతంలో నన్ను కోరడం జరిగిందని అన్నారు. టీటీడీ సభ్యులు, నాయకుల సమష్టి కృషితోనే ఇది సాధ్యమైందన్నారు.

**భక్తుల కోసం కోరుకున్న బలమైన సంకల్పం ఇది :** భక్తుల కోసం కోరుకున్న బలమైన సంకల్పమిది అని తెలియజేశారు. కొండగట్టు ఆలయాభివృద్ధికి మరితం కృషి చేస్తానని ప్రకటించారు. ఆంజనేయస్వామి వారికి సేవ చేసుకునే భాగ్యం కలగడం మా అదృష్టమని ఆనందం వ్యక్తం చేశారు. స్వామివారి గిరి ప్రదక్షిణకు తన వంతు సహకారం చేస్తానని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. గిరి ప్రదక్షిణకు రోడ్డు మొదలుపెట్టండి నేను కరసేవ చేస్తానని జనసేన అధినేత పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు.ఏపీ సీఎం చంద్రబాబు వెంటనే ఆమోదం : కొండగట్టులో ఆంజనేయ భక్తులు దీక్షలు విరమించేందుకు సత్రం నిర్మాణం కోసం పవన్ కల్యాణ్ టీటీడీ బోర్డుకు లేఖ రాయగా, లేఖను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తే వెంటనే ఆమోదించారని టీటీడీ ఛైర్మన్ బి.ఆర్.నాయుడు తెలిపారు. టీటీడీ బోర్డు సమావేశంలో ఈ నిర్మాణాలకు వెంటనే అనుమతి ఇచ్చామన్నారు. కొండగట్టు అంజన్నపై నాకు అపారమైన నమ్మకం ఉంది.

# గుంటూరులో ఘనంగా తెలుగు మహాసభలు

**● భారీగా తరలి వచ్చిన తెలుగు భాషాభిమానులు, సాహితీప్రియులు ● అన్నమయ్య కీర్తనల సహస్ర గళార్చనతో మార్మోగిన ప్రాంగణం ● అమ్మ భాష అమృతంలాంటిదన్న స్పీకర్ అయ్యన్న పాత్రుడు ● మాతృభాషను ఎన్నడూ మరవొద్దన్న సుప్రీం జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహ,**



గుంటూరు : ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో గుంటూరులో మూడో ప్రపంచ తెలుగు మహాసభలు నేడు ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు జరగనున్న ఈ వేడుకలకు తెలుగు భాషాభిమానులు, సాహితీప్రియులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అన్నమయ్య కీర్తనల సహస్ర గళార్చన నడుమ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహ, విశ్వయోగి విశ్వంజీ, ఏపీ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు, గుంటూరు మేయర్ కోవెలమూడి రవీంద్ర చేతుల మీదుగా ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ప్రధాన వేదిక ముందు ఏర్పాటు చేసిన రామోజీరావు హస్తకళల ప్రాంగణంలో తెలుగు భాష ప్రాచీనత్వాన్ని ప్రస్ఫుటించేలా పురాతన సాహిత్యం, ప్రాచీన నాణేలు, తెలుగు సంప్రదాయ వంటకాలు సందడి చేశాయి. ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సి.హెచ్. మానవేంద్రనాథ్‌రాయ్, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, విశ్వహిందీ పరిషత్తు సభ్యులు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పాల్గొన్నారు. ఆంధ్ర శ్రీపూర్ణకుంభ పురస్కారాల సభకు ముఖ్య అతిథిగా ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు హాజరు కానున్నారు.

**ఇంత పెద్ద సభ జరుగుతుందని ఊహించలేదు :** మహాసభల ప్రారంభోత్సవ కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహ పాల్గొని ప్రసంగించారు. ఇంత పెద్ద తెలుగు సభ జరుగుతుందని నేను కలలో కూడా ఊహించలేదు. మనిషికి పుట్టుకతోనే మాతృబంధం, భాషాబంధం ఏర్పడతాయి. భాష కేవలం భావవ్యక్తీకరణకు మాత్రమే కాదు. ఒక ప్రపంచాన్ని సృష్టించేంత బలం భాషలో ఉంది. మనందరం భాష వల్ల బంధువులం. తెలుగు భాష వల్ల మనకు ఓ గుర్తింపు ఉంది. అధికార వ్యవహారాల్లో తప్పనిసరిగా తెలుగు ఉండాలి. జిల్లాస్థాయి వరకు కోర్టు కార్యకలాపాలు తెలుగులో జరగాలి అని ఆకాంక్షించారు.



**తెలుగు భాష ప్రభుత్వానికి అధికార భాష :** ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్ మహాసభలకు అధ్యక్షత వహించి మాట్లాడారు. తెలుగు భాష ప్రభుత్వానికి అధికార భాష, మాకు మాత్రం మమకార భాష. ఆంధ్ర సారస్వత పరిషత్తు తరఫున మూడోసారి ప్రపంచ మహాసభలు నిర్వహిస్తున్నాం. రెండు వేల సంవత్సరాల చరిత్ర ఉన్న ప్రాచీన భాష తెలుగు. నన్నయ్య, తిక్కన, ఎర్రన వంటి వారు తెలుగు భాషకు పట్టం కట్టారు. ఎన్టీఆర్, రామోజీరావు తెలుగుకు గుర్తింపు తెచ్చిన వారిలో ప్రముఖులు అని కొనియాడారు.

**ఇంగ్లీష్ వల్లే ఉద్యోగాలు రావు :** ఐదో తరగతి వరకు మాతృభాషలోనే చదవాలని జాతీయ విద్యా విధానం చెబుతోంది. నాకు తెలుగు బాగా వచ్చు కాబట్టే ఐదు భాషలు నేర్చుకున్నా. ప్రపంచంలో వివిధ రంగాల ప్రముఖులు వారి మాతృభాషలో చదువుకున్నారు. ఇంగ్లీష్ వల్లే ఉద్యోగాలు రావు. విషయ పరిజ్ఞానం ఉంటే వస్తాయి. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు ఈ విషయంపై దృష్టి పెట్టాలి అని సీబీఐ పూర్వ జేడీ లక్ష్మీనారాయణ తెలిపారు.

**రామోజీరావు విగ్రహం ఏర్పాటు :** గుంటూరు కేంద్రంగా జరుగుతున్న మూడవ ప్రపంచ తెలుగు మహాసభల్లో రామోజీ గ్రూప్ సంస్థల అధినేత, దివంగత రామోజీరావు ప్రాంగణం ప్రత్యేకంగా నిలుస్తోంది. తెలుగు భాష పరిరక్షణ కోసం ఈనాడు పత్రిక ద్వారా ఆయన చేసిన సేవలకు గుర్తుగా రామోజీరావు విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. మహాసభలకు విచ్చేసిన తెలుగువారిని రామోజీరావు విగ్రహం ఎంతగానో ఆకట్టుకుంటోందని చెబుతున్న విగ్రహాన్ని రూపొందించిన శిల్పి రాజ్‌కుమార్ వడియార్ తెలిపారు.

**పిల్లలకు మాతృభాషను దూరం చేయొద్దు: జస్టిస్ ఆకుల శేషసాయి**

"సందేశం ఇవ్వడానికి ఇక్కడికి రాలేదు.. నాలుగు అమ్మ మాటలు వినటానికి వచ్చా. మాతృభాషను విస్మరిస్తే ఆ జాతి మనుగడ కష్టం. అమ్మను, అమ్మ భాషని గౌరవించే వాళ్లు ఎప్పటికీ తప్పు చేయరు. పిల్లలను మాతృభాషకు దూరం చేయొద్దు. అమ్మ భాషను భావితరాలకు అందించాలి" అని హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఆకుల శేషసాయి అన్నారు.

**తెలుగు భాష కోసం ఎన్టీఆర్ ఎంతో కృషి చేశారు: టి.డి.జనార్ధన్**

"చాలామంది ఇతర దేశాల్లో తెలుగు భాష కోసం సంఘాల నడుపుతున్నారు. అలాంటి అభిమానులంతా ఈ మహాసభలకు హాజరయ్యారు. ప్రపంచంలో తెలుగువారు లేని దేశం లేదు. తెలుగువారి కోసం, తెలుగు భాష కోసం ఎన్టీఆర్ ఎంతో కృషి చేశారు. ఆయన చేసిన కృషిని సీఎం చంద్రబాబు కొనసాగిస్తున్నారు. మనమంతా అమ్మ భాష అభివృద్ధికి కృషి చేయాలి. తెలుగు మహాసభల లాంటి కార్యక్రమాల ద్వారా ప్రపంచంలో తెలుగు భాష ఔన్నత్యాన్ని ఘనంగా చాటాలి. సినిమాల్లో కూడా తెలుగు భాష అభివృద్ధికి ఎన్టీఆర్ ఎంతగానో కృషి చేశారు. అనేక దేశాల్లో తెలుగును రెండో భాషగా బోధిస్తున్నారు. మాతృభాష మనుగడలో ఉన్నప్పుడు మాత్రమే మన ఉనికి ఉంటుంది. పాఠశాలల్లో పిల్లలు ఆంగ్లం మాట్లాడినప్పటికీ ఇంట్లో మాత్రం తెలుగు మాట్లాడేలా చూడాలి" అని తెదేపా నేత టి.డి.జనార్ధన్ అన్నారు.

**తెలుగు భాష పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి: జస్టిస్ మానవేంద్ర రాయ్**

"తెలుగు మహాసభలకు హాజరు కావడానికి తొలుత సంకోచించా. ఉద్యోగరీత్యా ఆంగ్లంతో ఎక్కువ సంబంధం ఉంటుంది. అందువల్ల తెలుగులో మాట్లాడడం తక్కువగా ఉంటుంది. బ్రిటిష్ వారి పరిపాలన వల్ల చట్టాలన్నీ ఆంగ్లంలోనే ఉన్నాయి. వైద్య విద్య కూడా ఆంగ్లంలోనే కొనసాగుతోంది. బ్రిటిష్ వారు వెళ్లిపోయినా.. వారి భాషను మనం కొనసాగించడం వల్ల ఆంగ్లం మనం జీవితంలో భాగమైంది. ఆంగ్ల భాష ప్రభావం నుంచి బయటపడేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలి. గుజరాత్‌లో ప్రభుత్వ పరమైన అన్ని అంశాలు గుజరాతీ భాషలోనే ఉంటాయి. ప్రభుత్వ పరమైన విధానాల వల్ల మార్పు సాధ్యం. మాతృభాషను సంరక్షించుకోవాలనే ఉద్దేశంతో ఈ తెలుగు మహాసభలు నిర్వహించడం అభినందనీయం. కేవలం ఈ మూడు రోజులు మహాసభల ద్వారానే కాకుండా భాషా పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.

**తమిళనాడులో తమిళ భాషకు అత్యంత ప్రాధాన్యత ఇస్తారు: గోపీనాథ్**

"తెలుగుకు సంబంధించిన ఏ కార్యక్రమంలోనైనా పాల్గొనేందుకు ప్రయత్నిస్తాను. తమిళనాడులో తమిళ భాషకు అత్యంత ప్రాధాన్యత ఇస్తారు. నేను ప్రాతినిథ్యం వహించే ప్రాంతం కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతం. అప్పట్లో రాష్ట్ర విభజన సందర్భంగా ఎంతో ఇబ్బంది పడ్డాం. తెలుగు వారైనా మా పిల్లలకు తమిళంలో పరీక్షలు పెట్టారు. ఏ పార్టీ కూడా తమిళనాడులోని తెలుగువారి సమస్యను పట్టించుకోలేదు. దీంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నాం. తమిళనాడులో 40 మంది పార్లమెంట్ సభ్యులు ఉంటే నేనొక్కడినే తెలుగులో ప్రమాణ స్వీకారం చేస్తాను. తమిళనాడు నేతలు తమిళంలోనే ప్రసంగాలు చేస్తుంటారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి వచ్చిన ఎంపీలు ఎవరూ కూడా తెలుగులో మాట్లాడకపోవడం బాధాకరం" అని తమిళనాడు నేత గోపీనాథ్ అన్నారు.

### ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు
## అదనపు ప్రోత్సహకాలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రకృతి వ్యవసాయం ద్వారా వచ్చిన ఉత్పత్తులతో ప్రత్యేకంగా సంతలు, రైతు బజార్లు ఏర్పాటు చేయాలని బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు పంపిణీ చేయాలని కోరారు. కేంద్రం అమలు చేసే పథకాల గురించి అందరూ తెలుసుకుని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయం చేసే వారికి అదనంగా రూ.4 వేలు ప్రోత్సాహకాలు ఇవ్వాలని బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ వ్యాఖ్యానించారు. విజయవాడలో శనివారం బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై సహజ రైతు సదస్సు జరిగింది. ఈ సందర్భంగా సేంద్రీయ వ్యవసాయ విధానంతో మంచి దిగుబడి సాధించిన అన్నదాతలను మాధవ్ సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడారు మాధవ్. ప్రకృతి వ్యవసాయం చేసే వారి ఇబ్బందులు, కొత్త పద్ధతులు, ఆదర్శవంతమైన సాగుచేసే వారితో నేడు ఈ సదస్సు ఏర్పాటు చేశామని వెల్లడించారు పీవీఎన్ మాధవ్.ప్రకృతి వ్యవసాయ విధానం ద్వారా విజయవంతమైన రైతన్నల అభిప్రాయాలు, అనుభవాలు వివరించారని అన్నారు. ప్రకృతి వ్యవసాయ రైతులను ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. జాతీయ, ప్రకృతి, సేంద్రీయ వ్యవసాయంపై అనేక కొత్త పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ఫసల్ భీమా, రైతులకు ఇన్‌ఫుట్ సబ్సిడీ ఇచ్చేలా భరోసా ఇచ్చారని వెల్లడించారు. ప్రకృతి వ్యవసాయం చేసే వారిని అన్నివిధాలా ప్రోత్సహించాలని సూచించారు. దేశంలో ముప్పై శాతం మంది ప్రకృతి వ్యవసాయం రావాలనే లక్ష్యంతో పని చేస్తున్నారని అన్నారు. ఆర్థిక స్వావలంబన కావాలంటే ప్రకృతి వ్యవసాయ విధానమే మార్గమని చెప్పుకొచ్చారు పీవీఎన్ మాధవ్. యూరియా, పురుగు మందులు కొనే విధానం ఆగిపోవాలని సూచించారు. తక్కువ వడ్డీకి రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలని కోరారు. రైతు బజార్లలో కొన్ని స్టాల్స్‌ను పెడుతున్నారని వివరించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా వచ్చిన ఉత్పత్తులతో ప్రత్యేకంగా సంతలు, రైతు బజార్లు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు పంపిణీ చేయాలని కోరారు. కేంద్రం అమలు చేసే పథకాల గురించి అందరూ తెలుసుకుని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అందరూ ప్రకృతి వ్యవసాయం వైపు వెళ్లేలా ప్రోత్సహించాలని కోరారు.

# నేడే భోగాపురం గగన విహారానికి ముహూర్తం

**● ట్రయల్ రన్ ప్రారంభించనున్న మంత్రి రామ్మోహన్ నాయుడు ● ఢిల్లీ నుండి నేరుగా భోగాపురంకు విమానంలో రాక ● మారనున్న ఉత్తరాంధ్రా రూపు రేఖలు**



(సూర్య స్టేట్ బ్యూరో కరస్పాండెంట్): విజయనగరం జిల్లాలోని భోగాపురం గ్రీన్ ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో గేమ్-ఛేంజర్‌గా మారబోతోంది . ఉత్తరాంధ్ర వాసుల చిరకాల స్వప్నమైన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి ట్రైల్ రన్‌గా జనవరి 4న తొలి వాణిజ్య విమానం దిగనుంది. ఢిల్లీ నుంచి బయలుదేరే ఈఎయిర్ ఇండియా విమానం ఉదయం 11 గంటలకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఇతర విమానయాన శాఖ అధికారులతో రానుంది. ఈ చివరి ట్రయల్ రన్ విజయవంతం అయిన తర్వాత, ఈ మే నెల నుండే ఎయిర్‌పోర్ట్ నుంచి రాకపోకలు సాగించేందుకు సిద్ధంగా ఉన్న ఇతర విమానయాన సంస్థలతో మంత్రిత్వ శాఖ చర్చలు జరపనుంది. ఉత్తరాంధ్ర వాసుల కలల ప్రాజెక్టుగా భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం రూపుదిద్దుకుంటోంది. భోగాపురం విమానాశ్రయం అందుబాటులోకి వస్తే, విశాఖపట్నం దక్షిణ భారతదేశంలోనే ఒక ప్రధాన ఆర్థిక కేంద్రంగా మారుతుంది. 24 గంటల పాటు విమాన సర్వీసులు, అంతర్జాతీయ కనెక్టివిటీ, వేలాది ఉద్యోగాలతో ఉత్తరాంధ్ర దశ తిరగబోతోంది. మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు పేరిట రూపుదిద్దుకుంటున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఇప్పుడు శరవేగంగా వాస్తవ రూపం దాల్చుతోంది. ఇది కేవలం ఒక విమానాశ్రయం మాత్రమే కాదు, ఉత్తరాంధ్ర జిల్లాల ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చే ఒక అద్భుతం. భూసేకరణ, న్యాయపరమైన చిక్కులు దాటుకుని, మే 3, 2023న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునైడు శంకుస్థాపన చేసి ఆరోజే 2026 డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని ప్రకటించారు. ప్రస్తుతం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పర్యవేక్షణలో పనులు ఊహించని వేగంతో సాగుతూ అనుకున్న కన్నా ముందే సిద్ధం అయ్యింది. జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎస్.రామ్ సుందర్రెడ్డి ప్రతి నెలా విజిట్ చేస్తూ, పనుల పురోగతి పై సమీక్షిస్తూ మౌలిక వసతుల కల్పన వేగంగా జరిగేలా చూసారు.

**తొలి ఏడాది 60 లక్షల మంది ప్రయాణీకులు**

ముఖ గుర్తింపు ద్వారా పేపర్ లెస్ ఎంట్రీ.10 కంటే ఎక్కువ ఆధునిక ఏరోబ్రిడ్జిల ద్వారా నేరుగా విమాన ప్రవేశం. గంటకు 2,500 మంది ప్రయాణికులను నిర్వహించగల సామర్థ్యంతో సోలార్ పవర్ మరియు వర్షపు నీటి రీసైక్లింగ్ ద్వారాల లీడ్ గోల్డెన్ రేటింగ్ లక్ష్యంగా నిర్మాణం సాగుతోంది. మొదటి దశలో ఏటా 60 లక్షల మంది ప్రయాణికులను నిర్వహించేలా టెర్మినల్ నిర్మిస్తున్నారు. భవిష్యత్తులో దీనిని 1.8 కోట్ల వరకు పెంచే అవకాశం ఉంది. డిసెంబర్ 2025 నాటికి 91.7% పైగా పనులు పూర్తయ్యాయి. జనవరి 4 న విమానాల ట్రయల్ రన్ నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. 2026 జూన్ లోనే మన్యం వీరుని పేరుతో గగన వీధిలో భోగాపురం గర్జించనుంది.

**టెక్నీషియన్ నుంచి పైలట్‌వరకు ఏవియేషన్ హబ్**

కేంద్ర విమానయాన శాఖ మంత్రి గా కింజరాపు రామ్మోహన్ నాయుడు బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఈ ప్రాజెక్టును తన ప్రతిష్టాత్మక లక్ష్యంగా పెట్టుకున్నారు. తొలుత జూన్ 2026 లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ, పనులు వేగవంతం చేసి జూన్ 2026లోనే ప్రారంభించాలని నిర్ణయించారు. ఈ ప్రాజెక్ట్ కోసం సుమారు 4,592 కోట్లు తొలి దశలో ఖర్చు చేస్తున్నారు. భోగాపురం సమీపంలో 136 ఎకరాల్లో దేశంలోనే తొలి ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీని ఏర్పాటు చేస్తున్నారు. ఇది విమానయాన రంగంలో వేలాది మంది యువతకు శిక్షణ, ఉపాధిని అందిస్తుంది. విమానాశ్రయం నగరం నుండి 45 కి.మీ దూరంలో విశాఖనగరం ఉన్నప్పటికీ, ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం మూడు ప్రధాన మార్గాలను సిద్ధం చేస్తోంది. 6-లేన్ నేషనల్ హైవేను ఎన్‌హెచ్ 16 నుండి నేరుగా ఎయిర్‌పోర్ట్‌కు అప్రోచ్ రోడ్లు, ఫ్లైఓవర్లు నిర్మిస్తున్నారు విశాఖ పోర్టు నుండి భీమిలి మీదుగా భోగాపురం వరకు సముద్ర తీరం వెంబడి అత్యంత అందమైన బీచ్ రోడ్డును బీచ్ కారిడార్ గా అభివృద్ధి చేస్తున్నారు.

**ఉత్తరాంధ్రలో ఆర్థిక, పారిశ్రామిక విప్లవం**

భోగాపురం విమానాశ్రయం కేవలం ప్రయాణాలకే పరిమితం కాదు. ఉత్తరాంధ్రలోని ఫార్మా, మెరైన్ మరియు టెక్స్‌టైల్ ఉత్పత్తులను నేరుగా విదేశాలకు ఎగుమతి చేసేందుకు భారీ కార్గో టెర్మినల్ సిద్ధమవుతోంది. విమానాల మరమ్మతుల కేంద్రం ఇక్కడ ఏర్పాటు కానుంది. దీనివల్ల అంతర్జాతీయ విమానాలు కూడా ఇక్కడికి వస్తాయి. ఐటి కంపెనీలు, ఫైవ్ స్టార్ హోటళ్లు ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయి.

**ఉత్తరాంధ్ర జిల్లాల అనుసంధానం**

ఈ విమానాశ్రయానికి ప్రయాణికులకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం మరియు పార్వతీపురం మన్యం జిల్లాల నుండి అద్భుతమైన రవాణా సౌకర్యాలను కల్పిస్తున్నారు. విశాఖ నగరం నుండి ఎయిర్‌పోర్ట్ వరకు 76 కిలోమీటర్ల ప్రత్యేక కారిడార్.. ఎయిర్‌పోర్ట్ ఎక్స్‌ప్రెస్ ద్వారా 45-55 నిమిషాల్లో ప్రయాణించేలా చర్యలు చేపట్టారు. జాతీయ రహదారి-16 నుండి ట్రాఫిక్ సిగ్నల్స్ లేకుండా నేరుగా విమానాశ్రయంలోకి వెళ్లేలా ఫ్లైఓవర్ డిజైన్ చేయించారు. విశాఖ నుండి భీమిలి మీదుగా సముద్ర తీరం వెంబడి 6-లేన్ల సుందరమైన రహదారి నిర్మిస్తున్నారు. సుమారు 48 కిలోమీటర్ల బీచ్ ప్రయాణం పర్యాటకులను కూడా ఆహ్లాదపరచనుంది. విజయనగరం నుంచి 25 కిలోమీటర్ల దూరం, 4-లేన్ల విస్తరణ ద్వారా 30 నిమిషాల్లో చేరుకునేలా, అదేవిధంగా శ్రీకాకుళం మరియు పైడిభీమవరం పారిశ్రామిక ప్రాంతాల నుండి నేరుగా ఎన్‌హెచ్-16 కనెక్టివిటీ ఉంది. పార్వతీపురం మన్యం జిల్లా నుంచి బొబ్బిలి మీదుగా ఎన్‌హెచ్-26 ద్వారా మన్యం ప్రాంతానికి లబ్ది కలుగుతుంది. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల ప్రజలు గతంలో విమానం ఎక్కాలంటే 3 నుండి 4 గంటల ముందు బయలుదేరాల్సి వచ్చేది. భోగాపురం అందుబాటులోకి వస్తే ఆ సమయం సగానికి పైగా తగ్గుతుంది.

**రియల్ ఎస్టేట్ నుంచి ఐటి, ఎగుమతుల వరకు**

ఉత్తరాంధ్రలోని ఫార్మా, మెరైన్ మరియు మన్యం కాఫీ ఉత్పత్తుల ఎగుమతి కోసం కోల్డ్ స్టోరేజ్ వసతితో కూడిన భారీ కార్గో హబ్ ఏర్పాటు చేస్తున్నారు. 136 ఎకరాల్లో దేశంలోనే తొలి ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ ద్వారా వేలాది మంది యువతకు శిక్షణ మరియు ఉపాధి కల్పించనున్నారు. ఈమేరకు ఇటీవల మాన్సాస్‌తో ఒప్పందం కూడా జరిగింది. సాంస్కృతిక గౌరవం -మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టడం ద్వారా తెలుగు జాతి గౌరవాన్ని చాటిచెప్పారు. విమానాశ్రయ టెర్మినల్ లోపల తెలుగు సంస్కృతి ఉట్టిపడేలా అలంకరణలు మరియు అల్లూరి భారీ విగ్రహం పర్యాటకులను మంత్రముగ్ధులను చేయనున్నాయి. గిరిజన ఉత్పత్తుల ఎగుమతి విషయంలో పార్వతీపురం మన్యం ప్రాంతంలోని గిరిజన ఉత్పత్తులు, కాఫీ మరియు ఇతర వ్యవసాయ ఉత్పత్తులను నేరుగా విదేశాలకు ఎగుమతి చేసేందుకు ఇక్కడి కార్గో సదుపాయం ఎంతో తోడ్పడుతుంది.

**పర్యాటక అభివృద్ధి**

విమానాశ్రయం అందుబాటులోకి వస్తే టెంపుల్ టూరిజం , బీచ్ టూరిజం , ఎకో టూరిజం అభివృద్ధి చెందుతాయి. 5 స్టార్ హోటళ్ళు, రిజార్ట్ లు కొత్తగా రానున్నాయి. రామనారాయణం వద్ద బోటు షికారు,చింతపల్లి బీచ్ టూరిజం, తాటిపూడి ఎకో టూరిజం, రామతీర్థాలు వద్ద సుందరీకరణ తదితర అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. పార్వతీపురం చుట్టుపక్కల ఉన్న ప్రకృతి సిద్ధమైన పర్యాటక ప్రాంతాలకు అంతర్జాతీయ పర్యాటకుల రాక పెరుగుతుంది.

**మరిన్ని నగరాలతో అనుసంధానం**

ఈ విమానాశ్రయం వలన దుబాయ్ ? అబుదాబి వంటి గల్ఫ్ దేశాలకు వెళ్లే వారి సంఖ్య ఎక్కువగా ఉన్నందున ఈ రూట్లకు అధిక ప్రాధాన్యత ఉంటుంది.సింగపూర్ ? మలేషియా తదితర ఆగ్నేయాసియా దేశాలకు వ్యాపార, పర్యాటక సంబంధాలు మెరుగుపడతాయి. రన్‌వే పొడవు ఎక్కువగా ఉండటం వల్ల, భవిష్యత్తులో యూరోప్ మరియు అమెరికా దేశాలకు కూడా కనెక్టింగ్ విమానాలు లేదా నేరుగా విమానాలు నడిపేందుకు వీలవుతుంది. ఇప్పటికే ఉన్న హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, ఢిల్లీ, ముంబై నగరాలకు విమానాల సంఖ్య మరియు ఫ్రీక్వెన్సీ పెరుగుతుంది.కొత్తగా అహ్మదాబాద్, పుణె, కోల్‌కతా వంటి నగరాలకు మరిన్ని డైరెక్ట్ ఫ్లైట్స్ అందుబాటులోకి వస్తాయి.

**ఉత్తరాంధ్రకు ఉపాధి అవకాశాలు**

ఈ ప్రాజెక్ట్ వల్ల ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా వేలమందికి ఉపాధి లభించనుంది. ఎయిర్‌పోర్ట్ నిర్వహణ, గ్రౌండ్ స్టాఫ్, సెక్యూరిటీ, టికెటింగ్ మరియు కార్గో హ్యాండ్లింగ్‌లో సుమారు 5,000 నుండి 10,000 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది.

పరోక్ష ఉపాధి: క్యాబ్ సర్వీసులు, హోటల్ పరిశ్రమ, టూరిజం గైడ్‌లు మరియు మెయింటెనెన్స్ సర్వీసుల ద్వారా మరో 20,000 మందికి పైగా ఉపాధి లభిస్తుంది.

**యువత కు నూతన అధ్యాయం**

ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీ బాగుంటే కొత్త ఐటి కంపెనీలు విశాఖకు వచ్చే అవకాశం ఉంది. ఇది స్థానిక యువతకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలను తెచ్చిపెడుతుంది.భోగాపురం అందుబాటులోకి వస్తే రుషికొండ, భీమిలి బీచ్‌లు మరియు అరకు వంటి పర్యాటక ప్రాంతాలకు అంతర్జాతీయ పర్యాటకుల రాక పెరుగుతుంది. దీనివల్ల స్థానిక హస్తకళలు మరియు వ్యాపారాలకు మంచి గిరాకీ లభిస్తుంది. భోగాపురం అల్లూరి అంతర్జాతీయ విమానాశ్రయం ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థకు ఇంజిన్‌లా పనిచేయనుంది. అంతేగాక ఉత్తరాంధ్రకు అంతర్జాతీయ కళను ఆపాదించనుంది. అల్లూరి కీర్తి ఆకాశవీధుల్లో పయనించనుంది. ఉత్తరాంధ్ర తలరాతను మార్చనున్న భోగాపురం విమానాశ్రయం ప్రారంభానికి కౌంట్‌డౌన్ మొదలైంది. ప్రపంచ ప్రసిద్ధ జీఎంఆర్ గ్రూప్ ఈ విమానాశ్రయాన్ని నిర్మిస్తోంది. దీనికి పౌర పనుల కాంట్రాక్టును ఎల్ ?టి సంస్థ చేపట్టింది. వీరు 40 ఏళ్ల పాటు నిర్వహణ బాధ్యతలు చేపడతారు. సుమారు 3.8 కిలోమీటర్ల పొడవైన రన్‌వేను ఇక్కడ నిర్మిస్తున్నారు. దీని ప్రత్యేకత ఏమిటంటే, ప్రపంచంలోనే అతిపెద్ద విమానాలైన ఎయిర్ బస్ ఎ380, బోయింగ్ 47-8 వంటి భారీ విమానాలు వైడ్-బాడీ విమానాలు కూడా ఇక్కడ సులభంగా ల్యాండ్ అవగలవు.

## అఘాయిత్యాలకి పాల్పడితే కఠిన శిక్షలు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మహిళలు, చిన్నారులు పై అఘాయిత్యాలకి పాల్పడిన కేసులలో దర్యాప్తు వేగవంతం చేసి న్యాయ స్థానాల ద్వారా కఠిన శిక్షలు విధించడం జరుగుతుందని రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఐపిఎస్ తెలిపారు. మహిళలు, చిన్నారులపై జరిగే దాడులను ఉక్కుపాదంతో అణచివేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో మహిళలు మరియు బాలికల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ,నేరస్తులకు త్వరితగతిన శిక్షలు పడేలా డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ పర్యవేక్షణలో ఐజిపి బి. రాజకుమారి ఐపీఎస్ ఆధ్వర్యంలో స్పీడ్ ట్రయల్ మానిటరింగ్ విధా నాన్ని పకడ్బందీగా రాష్ట్రంలో అమలు చేస్తున్నారు. రాష్ట్రంలో మహిళలపై జరిగే నేరాలను అరికట్టడానికి జీరో టాలరెన్స్ విధానంతో పనిచేస్తున్నామని, మహిళలు మరియు పిల్లలు భయం లేకుండా, గౌరవంగా జీవించే సురక్షిత సమాజం నిర్మించడమే పోలీస్ శాఖ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ క్రమంలో భాగంగా తాడేపల్లిలో నూతనంగా ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్ కార్యాలయాన్ని ప్రారంభించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. పోలీసుల చొరవతో జూన్ 2024 నుండి జనవరి 02, 2026 వరకు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం గా 470 కేసుల్లో నిందితులకు న్యాయస్థానాలు శిక్షలు విధించాయి. కేవలం 2025 డిసెంబర్ నెలలోనే 28 కేసుల్లో శిక్షలు పడటం విశేషం. ఈ శిక్షల వివరాలను పరిశీలిస్తే 6 కేసుల్లో మరణ శిక్ష, 132 కేసుల్లో జీవిత ఖైదు, 7 కేసుల్లో 25 ఏళ్ల జైలు శిక్ష, 103 కేసుల్లో 20 ఏళ్ల జైలు శిక్ష, మరియు 56 కేసుల్లో 10 ఏళ్ల జైలు శిక్షలు ఖరారయ్యాయి. వీటితో పాటు 5 నుండి 7 ఏళ్ల శిక్షలు 65 కేసుల్లో, 5 ఏళ్ల లోపు శిక్షలు 87 కేసుల్లో పడ్డాయి. అలాగే 14 కేసుల్లో సిసిఎల్ మరియు జెసిసి కింద శిక్షలు అమలయ్యాయి. జిల్లాల వారీగా కన్విక్షన్స్ అమలులో విజయనగరం జిల్లా 49 కేసులతో మొదటి స్థానంలో నిలిచింది. ఆ తర్వాతి స్థానాల్లో ఎన్టీఆర్ కమిషనరేట్ (37), ఏలూరు (34), శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు (32), మరియు విశాఖపట్నం (31) జిల్లాలు ఉన్నాయి. కొత్తగా అమలులోకి వచ్చిన భారతీయ న్యాయ సంహిత () కింద కూడా తూర్పు గోదావరి, కాకినాడ, కృష్ణా, మరియు విశాఖపట్నం వంటి జిల్లాల్లో వేగవంతంగా శిక్షలు ఖరారు చేయబడ్డాయి. ముఖ్యంగా పోక్సో () మరియు అత్యాచార కేసుల్లో దోషులకు కఠిన శిక్షలు పడేలా పోలీసులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. మహిళల రక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 164 శక్తి టీమ్స్ నిరంతరం పహారా కాస్తున్నాయి. ఈ టీమ్ లు 112 మరియు శక్తి ఎస్ఓఎస్ () కాల్స్ కు ర్యాపిడ్ రెస్పాన్స్ యూనిట్లుగా తక్షణమే స్పందిస్తున్నాయి.బాధితులు నేరుగా 79934 85111 శక్తి వాట్సాప్ నంబర్ ద్వారా ఫిర్యాదులు చేయవచ్చని, శక్తి యాప్ ద్వారా లైవ్ ట్రాకింగ్ మరియు సేఫ్ ట్రావెల్ వంటి సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని డీజీపీ తెలిపారు. రక్షణ చర్యలతో పాటు అవగాహనపై దృష్టి సారిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా 12,873 పాఠశాలలు మరియు 1,315 కళాశాలల్లో సుమారు 4,06,500 మంది బాలికలకు స్వీయరక్షణపై శిక్షణ అందించడం జరిగింది. మహిళలపై జరుగుతున్న నేరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, ప్రతి కేసులోనూ వేగవంతమైన దర్యాప్తు, బాధితులకు చట్టపరమైన సహాయం, నిందితులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటున్నామని డీజీపీ తెలిపారు.మహిళల భద్రత కోసం మహిళా భద్రతా విభాగం,శక్తి టీమ్స్, డయల్ 112, డయల్ 181 వంటి సేవలను మరింత బలోపేతం చేస్తూ, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మహిళలు ఎలాంటి సమస్య ఎదురైనా ధైర్యంగా పోలీసులను సంప్రదించాలని ఆయన సూచించారు.రాష్ట్రంలో మహిళలకు సురక్షిత వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ పోలీసులు నిరంతరం పనిచేస్తున్నారని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.






## జగన్ హయాంలోనే ఆ చట్టం - ఆనం

- రైతులు ఎంతో నష్టపోయారు
- కూటమి ప్రభుత్వం మీ భూమి - మీ హక్కు' కార్యక్రమం చేపట్టింది

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం రైతులకు ద్రోహం చేసేలా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకువచ్చిందని ధ్వజమెత్తారు. ఈ యాక్ట్‌తో రైతులు ఎంతో నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతు ప్రయోజనాల దృష్ట్యా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రద్దు చేశారని ప్రస్తావించారు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి. ఇవాళ(శనివారం) నెల్లూరు జిల్లాలోని పేట మండలం హసనాపురంలో రాజముద్రతో ముద్రించిన పట్టాదారు పాసుపుస్తకాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మీడియాతో మాట్లాడారు. అన్నదాతల సంక్షేమానికి తమ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని చెప్పుకొచ్చారు. రైతులకు సంపూర్ణ భూయాజమాన్య హక్కులను తమ ప్రభుత్వం కల్పిస్తూ 'మీ భూమి - మీ హక్కు' కార్యక్రమం చేపట్టిందని తెలిపారు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి. గత జగన్ ప్రభుత్వం సార్వత్రిక ఎన్నికలకు మూడు నెలల ముందు 35లక్షల మంది రైతుల పాసుపుస్తకాలను మార్చేసిందని ఆరోపణలు చేశారు. ఆ పాసుపుస్తకాలు దొంగనోట్లు వంటివని విమర్శలు చేశారు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి. రీ సర్వే పేరుతో హద్దురాళ్లపై జగన్ మోహన్ రెడ్డి తన బొమ్మలు ముద్రించి రూ.650కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ధ్వజమెత్తారు. ట్రూఅప్ పేరుతో విద్యుత్తు ఛార్జీల మోతమోగించారని ఆక్షేపించారు. కూటమి ప్రభుత్వం ట్రూఅప్ ఛార్జీలని పూర్తిగా రద్దు చేసిందని గుర్తుచేశారు. ప్రతి నెలా 9వ తేదీన ఏదో ఒక గ్రామానికి స్వయంగా సీఎం చంద్రబాబు వచ్చి పట్టదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తారని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.




AU SMALL FINANCE BANK — A SCHEDULED COMMERCIAL BANK

# AU SMALL FINANCE BANK LIMITED (A Scheduled Commercial Bank)

నమోదిత కార్యాలయం: 19-ఎ, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్ - 302001 (CIN:L36911RJ1996PLC011381)

## అనుబంధం {నియమం 8(1)} స్వాధీనతా ప్రకటన చూడండి

"ఫైన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్", "ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" తో ఏప్రిల్ 01, 2024 నుండి విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. అయితే, కింద సంతకం చేసిన వ్యక్తి "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ [యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002)] కింద AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13 (12) మరియు రూల్ 3తో చదవబడిన అధికారాలను వినియోగించుకుంటూ, క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ పట్టికలో ఇవ్వబడిన వివరాల ప్రకారం, ఆ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు రుణగ్రహీతలు ఆ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని పిలుపునిచ్చారు: -

| రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీత తనఖాదారు / హామీదారు / లోన్ అకౌంట్ నెం. | 13(2) నోటీసు తేదీ | మరియు వ్యయం | స్వాధీనం చేసుకున్న తేదీ |
|---|---|---|---|
| (Loan A/C No.) 22630000044128, వల్లూరు ధనంజయ బాబు అరవ ప్రమీల | 15-May-24 | Rs. 17,79,963/- 02-మే-24 నాటికి పదిహేడు లక్షల డెబ్బై తొమ్మిది వేల తొమ్మిది వందల అరవై మూడు రూపాయలు మాత్రమే | 29-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, బుచ్చిరెడ్డిపాలెం రెవెన్యూ మండలం, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ పరిధి, వవ్వేరు మజరా, బుచ్చిరెడ్డిపాలెం ప్రాంతం, అసెస్‌మెంట్ నెం. 1360, ఇంటి నెం. 8-147, ఇల్లు మరియు స్థలం. ఈ సరిహద్దుల లోపల 12 అంకణాల 22 చదరపు అడుగులు లేదా 98.75 చదరపు గజాల స్థలం, గ్రౌండ్ ఫ్లోర్‌లో 800 చదరపు అడుగుల ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు, మొదటి అంతస్తులో 800 చదరపు అడుగుల ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు, రెండవ అంతస్తులో 375 చదరపు అడుగుల ఏసీసీ షీట్లతో నిర్మించిన ఇల్లు, ప్రస్తుత సర్వీస్ మీటర్ నెం. 5898, 5899, 3144, 7693, మరియు అందులోని అన్ని ఫిక్చర్లు మరియు ఫిట్టింగ్‌లతో పాటు, అందులోని అన్ని సులభతర హక్కులతో సహా. తూర్పు: రాజా వీధి, పడమర: కోలమల వెంకటేశ్వర్లు గారి ఇల్లు మరియు స్థలం, ఉత్తరం: తల్లా నాగభూషణం గారి ఇల్లు మరియు స్థలం, దక్షిణం: పన్నెం సుబ్బారావు గారి స్థలం.

| | | | |
|---|---|---|---|
| (Loan A/C No.) 20660000451355 & 21660000677748, జక్కుల పద్మావతి, జక్కుల వెంకటేశ్వరరావు | 25-Jun-24 | Rs. 11,36,827/- 20-జూన్-24 నాటికి పదకొండు లక్షల ముప్పై ఆరు వేల ఎనిమిది వందల ఇరవై ఏడు రూపాయలు మాత్రమే | 29-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, కోవూరు మండలం, పటూరు పంచాయతీ, పటూరు గ్రామం, సర్వే నెం. 270, వార్డు నెం. 7లోని పూరిల్లు మరియు ఆర్‌సిసి బాత్రూమ్. ఈ సరిహద్దుల లోపల 170 1/2 చదరపు గజాలు లేదా 142.53 చదరపు మీటర్ల స్థలంలో, 390 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏ.సి.సి. షీట్లతో కప్పబడిన ఇల్లు, 214 చదరపు అడుగుల విస్తీర్ణంలో పూరిల్లు మరియు 93 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆర్‌సిసి మరుగుదొడ్డి మరియు బాత్రూమ్, వాటిలోని అన్ని ఫిట్టింగ్‌లు మరియు ఫిక్చర్‌లతో పాటు, అన్ని సులభతర హక్కులతో సహా. తూర్పు: శంఖం నాగేశ్వరరావు ఇల్లు, పడమర: బైన శివకుమార్ ఇల్లు, ఉత్తరం: కొంతవరకు బైన శివకుమార్ ఖాళీ స్థలం మరియు రాజా వీధి, దక్షిణం: కొంతవరకు బైన పుల్లయ్య ఖాళీ స్థలం మరియు కొంతవరకు సుంటూరు మస్తానయ్య కాంపౌండ్ గోడ.

| | | | |
|---|---|---|---|
| (Loan A/C No.) 21630000010204, పొట్లూరు ప్రసాద్, పొట్లూరు ప్రభావతి | 18-Jul-24 | Rs. 9,73,579/- 17-జూలై-24 నాటికి తొమ్మిది లక్షల డెబ్బై మూడు వేల ఐదు వందల డెబ్బై తొమ్మిది రూపాయలు మాత్రమే | 29-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా కోవూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం కోవూరు మండలం కోవూరు పంచాయతీ కోవూరు గ్రామ సర్వే నెం. 183 వార్డు నెం. 11 గుమ్మళ్లదిబ్బ లొకేషన్ డోర్ నెం. 11-6-333 ఇంటి అసెస్‌మెంట్ నెం. 427 ఈ సరిహద్దులలో మరియు 18 అంకనాల విస్తీర్ణం లేదా 144 చ.మీ. 05 అంకనాలు లేదా 360 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న స్లాబ్ హౌస్‌కు గజాల స్థలం. అడుగులు మరియు షీట్డ్ ఇల్లు 3 'ఎ అంకనామ్‌లు లేదా 252 చ.మీ. అడుగులు అన్ని సౌలభ్యం హక్కులతో సహా అన్ని ఫిట్టింగ్‌లు & ఫిక్చర్‌లతో పాటు. తూర్పు: రోడ్డు, పడమర: తిరివీధి జయమ్మ ఇల్లు, ఉత్తరం: రాచగిరి బాబురావు ఇల్లు, దక్షిణం: బూదూరు శేషమ్మ ఇల్లు

| | | | |
|---|---|---|---|
| (Loan A/C No.) 22660001359238, పొట్లూరు శ్రీ హరి, పొట్లూరు అనూష | 23-Sep-24 | Rs. 9,98,206/- 13-సెప్టెంబర్-24 నాటికి తొమ్మిది లక్షల తొంబై ఎనిమిది వేల రెండు వందల ఆరు రూపాయలు మాత్రమే | 29-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
సరిహద్దులు: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా రిజిస్ట్రేషన్ జిల్లా - బుచ్చిరెడ్డిపాలెం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం - బుచ్చిరెడ్డిపాలెం మండలం - దామరమడుగు గ్రామ పంచాయతీ - దామరమడుగు గ్రామం - సర్వే నెం.31-బి, బ్లాక్ నెం.6, బాంబే రోడ్డు లోపలి ప్రాంతం (పి.ఆర్.ఆర్.నగర్) గ్రామ పంచాయతీ అసెస్‌మెంట్ నెం.1328 ఖాళీ స్థలం. ఈ స్థలం యొక్క కొలతలు: తూర్పు వైపు 38.6 అడుగులు, దక్షిణం వైపు 34 అడుగులు, పడమర వైపు 38.6 అడుగులు, ఉత్తరం వైపు 34 అడుగులు. మొత్తం 18 అంకణాల 13 చదరపు అడుగులు లేదా 145.44 చదరపు గజాలు లేదా 121.60 చదరపు మీటర్ల స్థలం మరియు దానిలో 755 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన ఆర్‌సిసి ఇల్లు, నిర్మాణాలు మరియు ఫిక్చర్‌లతో పాటు విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నెం.1470 మొదలైనవి. తూర్పు: వై. శకుంతల గారి ఇంటి స్థలం, పడమర: ఐ. పోలమ్మ గారి ఇంటి స్థలం, ఉత్తరం: వీధి, దక్షిణం: పి. శ్రీనివాసులు గారి భూమి.

| | | | |
|---|---|---|---|
| (Loan A/C No.) 22660000634648 & 23660002268980, దొర్నాధుల సుభాషిని, దొర్నాధుల వెంకట నవీన్ | 18-Jul-24 | Rs. 17,25,251/- 17-జూలై-24 నాటికి పదిహేడు లక్షల ఇరవై ఐదు వేల రెండు వందల యాభై ఒక్క రూపాయలు మాత్రమే | 29-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఆస్తి నెం. 9-76, 26 అంకణాలు 52 చదరపు అడుగులు, అసెస్‌మెంట్ నెం. 76, సర్వే నెం. 507/1, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా - నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా - బుచ్చిరెడ్డిపాలెం సబ్ డిస్ట్రిక్ట్ - పడమటిపాలెం మజరా - వెంకటరెడ్డిపాలెం గ్రామంలో ఉంది. తూర్పు: వీధి, పడమర: విజయ మిల్క్ డైరీ, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: ఎస్. యానాది నాయుడు గారి ఇల్లు.

| | | | |
|---|---|---|---|
| (Loan A/C No.) 23630000023466, నన్నం సుందరమ్మ, నన్నం రామకృష్ణయ్యం | 16-Aug-24 | Rs. 4,71,801/- 13-ఆగస్టు-24 నాటికి నాలుగు లక్షల డెబ్బై ఒక్కవేల ఎనిమిది వందల ఒక్క రూపాయలు మాత్రమే | 29-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
రిజిస్ట్రేషన్ కార్యాలయం, బుచ్చిరెడ్డిపాలెం మండలం, పెనుబల్లి గ్రామ పంచాయతీ పరిధి, పెనుబల్లి గ్రామం, సర్వే నెం. 40, అసెస్‌మెంట్ నెం. 467 గల స్థిరాస్తి, పాత ఇంటి స్థలాన్ని కూల్చివేసిన తర్వాత, 504 చదరపు అడుగుల విస్తీర్ణంలో బేస్‌మెంట్ నిర్మించబడింది. ఈ సరిహద్దుల లోపల 18 అంకణాల లేదా 144 చదరపు గజాల స్థలంలో ప్రస్తుతం 504 చదరపు అడుగుల బేస్‌మెంట్ నిర్మాణం ఉంది. ప్రస్తుత సర్వీస్ మీటర్ నెం. 3241306001498, అన్ని ఫిట్టింగ్‌లు మరియు ఫిక్చర్‌లతో సహా, మరియు అందులోని అన్ని సులభతర హక్కులతో పాటు. తూర్పు: పనేటి శ్రీనివాసులు ఇల్లు, పడమర: వీధి, ఉత్తరం: మనపాటి వెంకటేశ్వర్లు ఇల్లు, దక్షిణం: వీధి.

| | | | |
|---|---|---|---|
| (Loan A/C No.) 23660002062747, షేక్ షాజహాన్, షేక్ నూర్జహాన్ | 27-Aug-24 | Rs. 5,69,772/- 19-ఆగస్టు-24 నాటికి ఐదు లక్షల అరవై తొమ్మిది వేల ఏడు వందల డెబ్బై రెండు రూపాయలు మాత్రమే | 29-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
సర్వే నెం-292-1లో ఉన్న స్థలంలో, 10 అంకణాల 36 చదరపు అడుగులు లేదా 84 చదరపు గజాల విస్తీర్ణం గల ఆస్తి, అందులో 396 చదరవు అడుగుల ఆర్.సి.సి పైకప్పు గల ఇల్లు మరియు 45 చదరపు అడుగుల ఆర్.సి.సి బాత్రూమ్ ఉన్నాయి. ఈ ఆస్తి అసెస్‌మెంట్ నెం-920, దువ్వూరు గ్రామ పంచాయతీ పరిధి, దువ్వూరు గ్రామం, సంగం రెవెన్యూ మండలం, ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లాలో ఉంది. తూర్పు: ఖాళీ స్థలం, పడమర: షేక్ నాయబ్ బాషా ఇల్లు, ఉత్తరం: షేక్ జలీల్ ఇల్లు, దక్షిణం: సిమెంట్ రోడ్డు.

| | | | |
|---|---|---|---|
| (Loan A/C No.) 21630000007451, షేక్ యస్దని, షేక్ దిల్‌షాద్ | 28-Nov-24 | Rs. 11,67,161/- 13-నవంబర్-24 నాటికి పదకొండు లక్షల అరవై ఏడు వేల నూట అరవై ఒక్క రూపాయలు మాత్రమే | 29-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా కోవూరు సబ్-రిజిస్ట్రార్ అధికారి కోవూరు మండలం కోవూరు పంచాయతీ పరిధి కోవూరు గ్రామ సర్వే నెం. 1216-3/2, 16.52 అంకనాల విస్తీర్ణం లేదా 132.16 చ. గజాలు లేదా 110.51 చదరపు మీటర్లు ఆఫ్ సైట్ దాని స్లాబ్ హౌస్ విస్తీర్ణం 490 చదరపు అడుగులు, వార్డ్ నెం. 11 గాంధీ జన సంగం (చెర్లో సంగం) డోర్ నెం. 11 -5-58 దగ్గర బేరింగ్ అసెస్‌మెంట్ నెం. 6564 సరిహద్దులో ఉంది మరియు అందులోని అన్ని సులభ హక్కులతో సహా అన్ని ఫిట్టింగ్‌లు & ఫిక్చర్‌లు ఉన్నాయి. తూర్పు: వీధి, పడమర: హౌస్ ఆఫ్ కత్తి చెంచు రామయ్య, ఉత్తరం: నెల్లూరు వెంకయ్య ఇల్లు, దక్షిణం: శీలం వేణు ఇల్లు

| | | | |
|---|---|---|---|
| (Loan A/C No.) 23630000010361, ఉయ్యాల వెంకటేశ్వర్లు, ఉయ్యాల హేమలత | 31-Dec-24 | Rs. 10,23,690/- 12-డిసెంబర్-24 నాటికి పది లక్షల ఇరవై మూడు వేల ఆరు వందల తొంబై రూపాయలు మాత్రమే | 29-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా బుచ్చిరెడ్డిపాళెం సబ్ రిజిస్టర్ కార్యాలయం సంగం రెవెన్యూ మండలం సంగం గ్రామ పంచాయతీ పరిధి సంగం గ్రామ సర్వే నెం 197 ఖాళీగా ఉన్న ఈ సరిహద్దుల పరిధిలో 16 అంకనాల విస్తీర్ణంలో 16 అంకనాల విస్తీర్ణం 54 చదరపు అడుగుల తూర్పు స్థలం లేదా కుడివైపు మొత్తం 134 చదరపు అడుగుల స్థలం: దేవరాల కృష్ణయ్య, పశ్చిమం: 10 అడుగుల వెడల్పాటి రోడ్డు రాజా స్ట్రీట్ వైపు వెళ్లింది, ఉత్తరం: ఉయ్యాల కరుణాకర్ స్థలం, దక్షిణం: 6 అడుగుల వెడల్పాటి పాసేజ్ సైటు కొంత మేరకు ఇంటికి మరియు ఉయ్యాల శ్రీనివాసులు కొంత వరకు

| | | | |
|---|---|---|---|
| (Loan A/C No.) 23660000361129, తుమ్మల నాగరాజు, తుమ్మల పద్మ | 31-Dec-24 | Rs. 10,49,171/- 12-12-2024 నాటికి పది లక్షల నలభై తొమ్మిది వేల నూట డెబ్బై ఒక్క రూపాయలు మాత్రమే | 29-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, సంగం మండలం, అన్నారెడ్డిపాలెం గ్రామ పంచాయతీ, అన్నారెడ్డిపాలెం గ్రామం, సర్వే నెం. 33, అసెస్‌మెంట్ నెం. 128లో గల స్థిరాస్తి, 18 అంకణములు లేదా 144 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఆర్‌సిసి ఇల్లు, గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి 254 చదరపు అడుగులు మరియు ఏసిసి 180 చదరపు అడుగులు. సరిహద్దులు: తూర్పు: వి. చిన్న వెంకయ్య మరియు పెద్ద వెంకయ్య ఇల్లు, పడమర: ఎం. శ్యామల స్థలం, ఉత్తరం: ఎం. శ్యామల స్థలం, దక్షిణం: రోడ్డు.

| | | | |
|---|---|---|---|
| (Loan A/C No.) 24660000261155, షేక్ బాజీ, షేక్ చాందిని | 08-Jul-25 | Rs. 7,20,194/- 08-జూలై-25 నాటికి ఏడు లక్షల ఇరవై వేల నూట తొంబై నాలుగు రూపాయలు మాత్రమే | 29-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, సంగం మండలం, మక్తపురం గ్రామ పంచాయతీ పరిధి, మక్తపురం గ్రామం, సర్వే నెం. 144-2, అసెస్‌మెంట్ నెం. 242 గల ఇంటి స్థలం. ఈ సరిహద్దుల లోపల 14 అంకణములు లేదా 112 చదరపు గజముల స్థలంలో, అందులో 288 చదరపు అడుగుల ఆర్‌సిసి నిర్మాణం మరియు 72 చదరపు అడుగుల ఏసిసి నిర్మాణం గల ఇల్లు. ఈ ఇంటికి అమర్చిన తలుపులు, తలుపుల ఫ్రేములు, కిటికీలు, సీలింగ్ సామగ్రి, కరెంట్ సర్వీస్ నెం. 3241402000904 మొదలైనవి మరియు అందులోని అన్ని సులభతర హక్కులతో సహా. తూర్పు: రోడ్డు, పడమర: అల్లూరు వెంకట రమణ గారి భూమి, ఉత్తరం: తిరకాల ప్రభావతమ్మ గారి ఖాళీ స్థలం, దక్షిణం: షేక్ నాయబ్ బాషా గారి ఇంటి స్థలం.

| | | | |
|---|---|---|---|
| (Loan A/C No.) 22630000013247, కనురు మధు, కనురు ముని లక్ష్మీ | 01-Jul-25 | Rs. 7.46.208/- 30-జూన్-25 నాటికి ఏడు లక్షల నలభై ఆరువేల రెండు వందల ఎనిమిది రూపాయలు మాత్రమే | 29-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కోవూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, కోవూరు మండలం, కోవూరు పంచాయతీ, కోవూరు గ్రామం, సర్వే నెం. 183, వార్డు నెం. 11-6-429, అసెస్‌మెంట్ నెం. 4490 గల స్లాబ్ ఇల్లు మరియు స్థలం ఈ క్రింది సరిహద్దుల లోపల ఉంది. ఇందులో 18 అంకణాల లేదా 144 చదరపు గజాల స్థలంలో, 6 1/2 అంకణాల లేదా 468 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న స్లాబ్ ఇల్లు, దానిలోని సులభ వినియోగ హక్కులతో సహా అన్ని ఫిట్టింగ్‌లు మరియు ఫిక్చర్‌లతో పాటు. తూర్పు: చౌటూరు బాబు గారి ఇల్లు, పడమర: రోడ్డు, ఉత్తరం: కనూరు కృష్ణయ్య గారి ఇల్లు, దక్షిణం: రోడ్డు.

| | | | |
|---|---|---|---|
| (Loan A/C No.) 23660001289807, పల్లం వంశీ కుమార్, నెల్లూర్ సంధ్యా రాణి | 11-Jun-25 | Rs. 8,87,531/- 04-జూన్-25 నాటికి ఎనిమిది లక్షల ఎనభై ఏడు వేల ఐదు వందల ముప్పై ఒక్క రూపాయలు మాత్రమే | 29-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
(రిజిస్టర్డ్ సెటిల్‌మెంట్ డీడ్ నెం. 3530/2023, తేదీ 30.06.2023 ప్రకారం, కుమారి నెల్లూరు సంధ్యారాణి తండ్రి యెసుపథం గారికి అనుకూలంగా) ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, సంగం మండలం, దువ్వూరు గ్రామ పంచాయతీ పరిధి, దువ్వూరు గ్రామం, సర్వే నెం. 250, ఇంటి అసెస్‌మెంట్ నెం. 601 గల స్థలం యొక్క సరిహద్దులు: ఈ సరిహద్దుల లోపల 30 అంకణములు లేదా 240 చదరపు గజముల స్థలం, అందులో 06 అంకణములు లేదా 432 చదరపు అడుగుల ఆర్.సి.సి పైకప్పు గల ఇల్లు, అందులో 72 చదరపు అడుగుల ఏ.సి.సి షీట్ల ఇల్లు, ఈ ఇంటికి అమర్చిన తలుపులు, తలుపుల ఫ్రేములు, కిటికీలు, సీలింగ్ సామాగ్రి, ఒక అడుగు స్థలం, కరెంట్ సర్వీస్ నెం. 3241404002349 మొదలైనవి, మరియు అందులోని అన్ని సులభతర హక్కులతో సహా. తూర్పు: మారెళ్ల సీనయ్య గారి ఇల్లు, స్థలం, పడమర: గొల్ల సీనయ్య గారి ఇల్లు, స్థలం, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: నక్క పద్మమ్మ గారి ఇల్లు, స్థలం.

| | | | |
|---|---|---|---|
| (Loan A/C No.) 24660000161954, సజ్జా రాంబాబు, సజ్జా ప్రియాంక | 08-Jul-25 | Rs. 10,53,653/- 08-జూలై-25 నాటికి పది లక్షల యాభై మూడు వేల ఆరు వందల యాభై మూడు రూపాయలు మాత్రమే | 29-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, ప్రస్తుతం ఎస్పీఎస్ఆర్ నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, బుజబుజ నెల్లూరు సబ్ రిజిస్ట్రార్, నెల్లూరు గ్రామీణ మండలం, దేవరపాలెం మజరా కొండ్లపూడి గ్రామ పంచాయతీ, కొండ్లపూడి రాజగోపాలపురం గ్రామం, సర్వే నెం. 253లోని స్థలంలో, 10.97 అంకణములు లేదా 87.82 చదరపు గజముల స్థలంలో, అసెస్‌మెంట్ నెం. 715 గల ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు మొదలైనవి. ఈ సరిహద్దుల లోపల, 10.97 అంకణములు లేదా 87.82 చదరపు గజముల స్థలంలో, అందులో 8.47 అంకణములు లేదా 610.08 చదరపు అడుగుల ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు ఉంది. ఈ ఇంటికి అమర్చిన తలుపులు, తలుపుల ఫ్రేములు, కిటికీలు, సీలింగ్ సామగ్రి, ఒక అడుగు స్థలం, కరెంట్ సర్వీస్ హెచ్ఎస్‌సి నెం. 3511307000981 మీటర్లు మొదలైనవి, అందులోని అన్ని సులభతర హక్కులతో సహా. తూర్పు: ఏకుల పోలయ్య ఇల్లు, పడమర: తూపాకుల వంశీ కృష్ణ ఇల్లు, ఉత్తరం: ఉమ్మడి దారి, దక్షిణం: ఎంకుల వెంకట రమణయ్య ఇల్లు.

| | | | |
|---|---|---|---|
| (Loan A/C No.) 22660000513116, ముద్దా వెంకటేశ్వర్లు, ముద్దా శిరీష | 16-Aug-24 | Rs. 10,11,541/- 13-ఆగస్టు-24 నాటికి పది లక్షల పదకొండు వేల ఐదు వందల నలభై ఒక్క రూపాయలు మాత్రమే | 30-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ముత్తుకూరు సబ్-రిజిస్ట్రార్, టి.పి.గూడూరు మండలం, వరకవిపూడి గ్రామ పంచాయతీ, అనంతపురం రెవెన్యూ గ్రామం, సర్వే నెం. 49లో గల స్థిరాస్తి, 42 అంకణములు లేదా 336 చదరపు గజాల ఖాళీ స్థలం మరియు ఆ స్థలంలో నిర్మించిన అసెస్‌మెంట్ నెం. 67 గల ఇల్లు మొదలైనవి, 42 అంకణములు లేదా 336 చదరపు గజాల స్థలంలో నిర్మించిన 252 చదరపు అడుగుల ఇల్లు మరియు 144 చదరపు అడుగుల మరుగుదొడ్డితో సహా, ఆ ఇంటికి అమర్చిన వెంటిలేషన్లు, తలుపుల ఫ్రేములు, విద్యుత్ మీటర్ నెం. 3531569000281, మీటర్ డిపాజిట్, అన్ని గృహోపకరణాలు మరియు ఆ ఇంటిపై ఉన్న అన్ని ఫిక్చర్లు మరియు ఫిట్టింగ్‌లతో సహా. తూర్పు: జడపల్లి మల్లికార్జున స్థలం మరియు ఇల్లు, పడమర: సిమెంట్ రోడ్డు, ఉత్తరం: సిమెంట్ రోడ్డు, దక్షిణం: ఉప్పల నాగరాజు స్థలం.

| | | | |
|---|---|---|---|
| (Loan A/C No.) 22660000340571, మోచర్ల రాధమ్మ, మోచర్ల చండి | 01-Sep-24 | Rs. 8,00,541/- 13-ఆగస్టు-24 నాటికి ఎనిమిది లక్షల ఐదు వందల నలభై ఒక్క రూపాయలు మాత్రమే | 30-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్-రిజిస్ట్రేషన్, నెల్లూరు మునిసిపాలిటీ (వార్డు నెం. 26-1, ఇంటి నెం. 1990 సమీపంలో), కొండాయపాలెం గ్రామం, సర్వే నెం. 383/1లో 2.39 సెంట్లు విస్తీర్ణం, సర్వే నెం. 384లో 1.85 సెంట్లు విస్తీర?ం, మొత్తం 4.25 సెంట్ల భూమిలో, ప్లాట్ నెం. 51 భాగం మరియు 56 భాగంలో ఉన్న 42 1/2 అంకణములు లేదా 340 చదరపు గజాల స్థలం మరియు ఆ స్థలంలో నిర్మించిన ఇల్లు, దానిపై ఉన్న విద్యుత్ సర్వీస్ నెం. 3311305003517 మరియు ఆ ఇంటిలోని అన్ని ఫిక్చర్లు మరియు ఫిట్టింగులతో సహా. తూర్పు: ఈ వైపున 42.00 అడుగుల కొలతతో పంట కాలువ, పడమర: ఈ వైపున 36.00 అడుగుల కొలతతో రహదారి, ఉత్తరం: ఈ వైపున 85.00 అడుగుల కొలతతో ప్లాట్ నెం. 52, 53, దక్షిణం: ఈ వైపున 2.00 అడుగుల కొలతతో రహదారి.

| | | | |
|---|---|---|---|
| (Loan A/C No.) 23660000978988, కురుచెట్టి నాగేంద్రమ్మ, కురిచెట్టి వెంకటరమణయ్య | 30-Sep-24 | Rs. 7,93,872/- 13-సెప్టెంబర్-24 నాటికి ఏడు లక్షల తొంబై మూడు వేల ఎనిమిది వందల డెబ్బై రెండు రూపాయలు మాత్రమే | 30-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఎస్ పి ఎస్ ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ఇందుకూరుపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, టిపి గూడూరు మండలం, ఎదురు బిట్-1 మల్లికార్జునపురం గ్రామ పంచాయతీ, ఎదురు బిట్ 1 మల్లికార్జునపురం గ్రామం, సర్వే నెం. 44-1లో, దానిలో 10 అంకణములు లేదా 80 చదరపు గజాల ఖాళీ స్థలం, దానిలో గృహం మొదలైన వాటికి అసెస్‌మెంట్ నెం. 352, సరిహద్దుల లోపల 10 అంకణములు లేదా 80 చదరపు గజాల స్థలంలో 504 చదరపు అడుగుల ఏసీ షీట్ల ఇల్లు ఉంది. ఈ ఇంటికి స్థిరంగా అమర్చిన తలుపులు, తలుపుల ఫ్రేములు, కిటికీలు, సీలింగ్ మెటీరియల్స్, ఒక అడుగు స్థలం, కరెంట్ సర్వీస్ నెం. 3531578001205, మీటర్ సెక్యూరిటీ డిపాజిట్, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్, వైరింగ్, మరుగుదొడ్డి, స్నానాల గది, నాలుగు వైపులా ప్రహరీ గోడ, చేతి పంపు మొదలైనవి మరియు దానిలోని అన్ని సులభతర హక్కులతో సహా. భవనం వయస్సు 03 సంవత్సరాలు, భవనం యొక్క వార్షిక అద్దె రూ. 15000. తూర్పు: రోడ్డు, పడమర: నాడవాల వెంకమ్మ ఇల్లు, ఉత్తరం: కురిచెటి చెంచయ్య ఇల్లు, దక్షిణం: రోడ్డు.

| | | | |
|---|---|---|---|
| (Loan A/C No.) 22660001022222 & 23660001479200, చెంబటి చంద్రశేఖర్, చెంబెటి సులోచన | 13-Nov-24 | Rs. 11,88,224/- 14-అక్టోబర్-24 నాటికి పదకొండు లక్షల ఎనభై ఎనిమిది వేల రెండు వందల ఇరవై నాలుగు రూపాయలు మాత్రమే | 30-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ముత్తుకూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, ముత్తుకూరు మండలం, మామిడిపూడి గ్రామ పంచాయతీ, మామిడిపూడి రెవెన్యూ గ్రామం, సర్వే నెం. 282-3లో గల, 30 అంకణాల లేదా 240 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న, అసెస్‌మెంట్ నెం. 187 గల ఇల్లు మరియు స్థలం యొక్క మొత్తం స్థిరాస్తి. ఈ సరిహద్దుల లోపల, 30 అంకణాల లేదా 240 చదరపు గజాల స్థలంలో, 504 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఆర్‌సిసి ఇల్లు, దానిలోని అన్ని ఫిట్టింగ్‌లు మరియు ఫిక్చర్‌లతో సహా, మరియు ప్రస్తుత సర్వీస్ మీటర్ నెం. 3511128000700తో పాటు, దానిపై గల అన్ని సులభతర హక్కులతో సహా. తూర్పు: రాజా వీధి, పడమర: సిమెంట్ రోడ్డు మరియు పాత్ర సుబ్బయ్య ఇల్లు, ఉత్తరం: చింతపూడి రామయ్య ఇల్లు, దక్షిణం: సిమెంట్ రోడ్డు మరియు పాత్ర శేషమ్మ ఇల్లు.

| | | | |
|---|---|---|---|
| (Loan A/C No.) 23660001989300, బల్లె యానాదమ్మ, బల్లెం సుబ్రమణ్యం | 24-Dec-24 | Rs. 9,29,351/- 12-డిసెంబర్-24 నాటికి తొమ్మిది లక్షల ఇరవై తొమ్మిది వేల మూడు వందల యాభై ఒక్క రూపాయలు మాత్రమే | 30-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
(సుబ్రహ్మణ్యం భార్య శ్రీమతి బల్లెం యానాదమ్మకు అనుకూలంగా 11.10.2023 తేదీన నమోదు చేయబడిన సెటిల్‌మెంట్ డీడ్ నెం. 4571/2023 ప్రకారం) ఎస్ పి ఎస్ ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ముత్తుకూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, ముత్తుకూరు మండలం, మామిడిపూడి గ్రామ పంచాయతీ, మామిడిపూడి రెవెన్యూ గ్రామం, సర్వే నెం. 282-3లో గల 22 అంకణములు లేదా 176 చదరపు గజముల స్థలం, ఇంటి అసెస్‌మెంట్ నెం. 366 (ఆస్తి పన్ను రసీదు ప్రకారం ఇంటి నెం. 3-67) ఈ సరిహద్దుల లోపల, అందులో 22 అంకణములు లేదా 176 చదరపు గజముల ఖాళీ స్థలం, అందులో 5 అంకణములు లేదా 360 చదరపు అడుగుల ఆర్.సి.సి పైకప్పు గల ఇల్లు. ఈ ఇంటికి అమర్చిన తలుపులు, తలుపుల ఫ్రేములు, కిటికీలు, సీలింగ్ సామగ్రి, ఒక అడుగు స్థలం, కరెంట్ మీటర్ నెం. 3511128001103, మీటర్ సెక్యూరిటీ డిపాజిట్, ఎలక్ట్రికల్ ఫిట్టింగులు, వైరింగ్, మరుగుదొడ్డి, స్నానాల గది, నాలుగు వైపులా ప్రహరీ గోడలు, చేతి పంపు మొదలైనవి, వాటిపై గల అన్ని సులభతర హక్కులతో సహా. తూర్పు: దుడ్డి రమేష్ ఇల్లు, పడమర: సిమెంట్ రోడ్డు, ఉత్తరం: బల్లెం మంగమ్మ ఇల్లు, దక్షిణం: బల్లెం మంజుల దుకాణాలు మరియు స్థలం.

| | | | |
|---|---|---|---|
| (Loan A/C No.) 22660001213773, అడపాల యాకోబు, అడపాల హైమావతి | 31-Jan-25 | Rs. 9,31,712/- 16-జనవరి-25 నాటికి తొమ్మిది లక్షల ముప్పై ఒక్కవేల ఏడు వందల పన్నెండు రూపాయలు మాత్రమే | 30-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, నెల్లూరు నగరం, కొండాయపాలెం ప్రాంతం, సర్వే నెం. 413/1-1, "నక్కల గుంట" అనే పేరు గల హౌస్ సైట్ లేఅవుట్ ప్లాన్‌లో విభజించబడిన ప్లాట్, మున్సిపల్ వార్డు నెం. 26/1, ఇంటి నెం. 1716, 21.83 అంకణాల విస్తీర్ణం గల స్థిరాస్తి యొక్క పూర్తి భాగం, దీనికి సరిహద్దులు: ఈ సరిహద్దుల లోపల 21.83 అంకణాల విస్తీర్ణంలో, 05 అంకణాలు లేదా 360 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఏ.సి.సి. షీట్ కప్పుతో కూడిన ఇల్లు, అందులోని అన్ని ఫిట్టింగ్‌లు మరియు ఫిక్చర్‌లతో సహా, మరియు అందులోని అన్ని సులభతర హక్కులతో సహా. తూర్పు: కవిత ఇల్లు మరియు స్థలం, పడమర: హద్ ఇల్లు మరియు స్థలం, ఉత్తరం: శేషయ్య ఇల్లు మరియు స్థలం, దక్షిణం: రోడ్డు.

| | | | |
|---|---|---|---|
| (Loan A/C No.) 23660000074989 & 23660002287643, కొవ్వూరు సురేష్ కుమార్, కొవ్వూరు స్వర్ణలత | 03-Feb-25 | Rs. 12,02,177/- 16-జనవరి-25 నాటికి పన్నెండు లక్షల రెండు వేల నూట డెబ్బైఏడు రూపాయలు మాత్రమే | 30-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, నెల్లూరు మున్సిపాలిటీ పరిధి, కొండ్యపాలెం గ్రామం, నరసింహ నగర్ (నక్కలగుంట) నందు గల సర్వే నెం. 412 లోని ఇళ్ల స్థలాలుగా విభజించబడిన భూమిలో, ప్లాట్ నెం. 12, విస్తీర?ం 33 1/3 అంకణములు లేదా 223 చదరపు మీటర్ల స్థలం యొక్క సరిహద్దులు (సర్వే నివేదిక ప్రకారం సర్వే నెం. 413/1-1): ఈ సరిహద్దుల లోపల గల 33 1/3 అంకణములు లేదా 223 చదరపు మీటర్ల స్థలం, దానిపై గల అన్ని సుఖభోగపు హక్కులతో సహా. తూర్పు: దారా లక్ష్మయ్య గారి ఇల్లు మరియు స్థలం, పడమర: బత్తల రమణయ్య గారి ఇల్లు, ఉత్తరం: బత్తల వెంకయ్య గారి ప్లాట్, దక్షిణం: రోడ్డు.

| | | | |
|---|---|---|---|
| (Loan A/C No.) 23630000077393, జల్లి సతీష్, జల్లి మాధవి | 15-Mar-25 | Rs. 10,11,748/- 24-ఫిబ్రవరి-25 నాటికి పది లక్షల పదకొండు వేల ఏడు వందల నలభై ఎనిమిది రూపాయలు మాత్రమే | 30-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
నమోదిత సెటిల్‌మెంట్ దస్తావేజు నెం. 386/2023, తేదీ 02.09.2023, ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ముత్తుకూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, ముత్తుకూరు మండలం, బ్రహ్మదేవం గ్రామ పంచాయతీ, బ్రహ్మదేవం గ్రామ రెవెన్యూ, గురువయ్యసాల గ్రామం, సర్వే నెం. 554/2, అసెస్‌మెంట్ నెం. 800, అందులో 7 అంకణాల లేదా 56 చదరపు గజాల స్థలం, అందులో గ్రౌండ్ ఫ్లోర్ 432 చదరపు అడుగుల ఆర్‌సిసి మరియు మొదటి అంతస్తు 432 చదరపు అడుగుల ఆర్‌సిసి నిర్మాణంలో ఉన్న ఇల్లు మరియు దానిలోని అన్ని సులభతర హక్కులతో సహా, సరిహద్దులు:- ఈ సరిహద్దుల లోపల 7 అంకణాల లేదా 56 చదరపు గజాల విస్తీర?లో స్థలం, అందులో గ్రౌండ్ ఫ్లోర్ 432 చదరపు అడుగుల ఆర్‌సిసి మరియు మొదటి అంతస్తు 432 చదరపు అడుగుల ఆర్‌సిసి నిర్మాణంలో ఉన్న ఇల్లు, దానిలోని అన్ని ఫిట్టింగ్‌లు మరియు ఫిక్చర్‌లతో సహా, మరియు దానిలోని అన్ని సులభతర హక్కులతో కూడి ఉంటుంది. తూర్పు: నారాయణ కళాశాల కాంపౌండ్ గోడ, పడమర: సిమెంట్ రోడ్డు, ఉత్తరం: పెదూరు హడ్ ఇల్లు, దక్షిణం: నర్రా దినేష్ ఇల్లు.

| | | | |
|---|---|---|---|
| (Loan A/C No.) 23660001673234, పెదకల ప్రభాకర్, పెదకల సుమతి | 04-Apr-25 | Rs. 8,97,237/- 26-మార్చి-25 నాటికి ఎనిమిది లక్షల తొంబై ఏడు వేల రెండు వందల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే | 30-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా ముత్కూరు సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం ముతుకూరు మండలం మామిడిపూడి గ్రామ పంచాయతీ మామిడిపూడి రెవెన్యూ గ్రామం సర్వే నెం. 32-2లో 13 అంకణం లేదా 104 చదరపు గజాల ఖాళీ స్థలం అసెస్‌మెంట్ నెం. 45 ఇల్లు మొదలైనవి ఉన్నాయి. ఈ సరిహద్దుల్లో 13 అంకణం లేదా 104 చదరపు గజాల ఖాళీ స్థలం 216 చదరపు అడుగుల ఆర్‌సిసి స్లాబ్ హౌస్ 104 చదరపు అడుగుల అకౌంటెంట్ షీట్లు అందులో ఇల్లు ఈ ఇంటికి స్థిర తలుపులు తలుపు ఫ్రేమ్‌లు విండో సీలింగ్ మెటీరియల్స్ ఒక అడుగు స్థలం ప్రస్తుత సర్వీస్ నెం. 3511125000450 మీటర్ల సెక్యూరిటీ డిపాజిట్ అందులోని అన్ని సౌలభ్య హక్కులతో సహా ఇంటి వయస్సు 4 సంవత్సరాలు తూర్పు: రోడ్డు, పడమర: ప్రభుత్వ పాఠశాల కాంపౌండ్, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: పసుపులేటి సీనయ్య షీట్లు

| | | | |
|---|---|---|---|
| (Loan A/C No.) 23660001443238, జొన్నవాడ గోపి, జొన్నవాడ పోలమ్మ | 08-May-25 | Rs. 8,02,645/- 08-మార్చి-25 నాటికి ఎనిమిది లక్షల రెండు వేల ఆరు వందల నలభై ఐదు రూపాయలు మాత్రమే | 30-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఆస్తి నెం. మరియు సరిహద్దులు: ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ముత్తుకూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, ముత్తుకూరు మండలం, నెల్లటూరు గ్రామ పంచాయతీ, నెల్లటూరు గ్రామ రెవెన్యూ, సర్వే నెం. 139-1-1లో, దానిలో 30 అంకణములు లేదా 240 చదరపు గజాల స్థలం, ఇంటి అసెస్‌మెంట్ నెం. 257. సరిహద్దులు: ఈ సరిహద్దుల లోపల 30 అంకణములు లేదా 240 చదరపు గజాల స్థలం, దానిలో 360 చదరపు అడుగుల ఆర్.సి.సి. పైకప్పు ఇల్లు మరియు 360 చదరపు అడుగుల ఏ.సి.సి. షీట్ల ఇల్లు ఉన్నాయి. ఈ ఇంటికి అమర్చిన తలుపులు, తలుపుల ఫ్రేములు, కిటికీలు, సీలింగ్ సామగ్రి, ఒక అడుగు స్థలం, కరెంట్ సర్వీస్ మొదలైనవి, దానిలోని అన్ని సులభతర హక్కులతో సహా. భవనం వయస్సు 02 సంవత్సరాలు, భవనం యొక్క వార్షిక అద్దె రూ. 15,000/-. తూర్పు: రోడ్డు, పడమర: చీకిరి రూబన్ ఇల్లు, ఉత్తరం: చీకిరి ఆడి శేషయ్య ఇల్లు, దక్షిణం: చీకిరి చిన్న అంకమ్మ ఇల్లు.

| | | | |
|---|---|---|---|
| (Loan A/C No.) 24250000000613, పఠాన్ సుల్తాన, పఠాన్ హైదర్ ఖాన్, పఠాన్ మస్తాని | 08-May-25 | Rs. 16,74,605/- 08-మే-25 నాటికి పదహారు లక్షల డెబ్బై నాలుగు వేల ఆరు వందల ఐదు రూపాయలు మాత్రమే | 30-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, నెల్లూరు బిట్-1, సర్వే నెం. 2007, ప్రస్తుతం నెల్లూరు నగరం, లక్ష్మీ నరసింహాపురం ప్రాంతం, రసీదు ప్రకారం డోర్ నెం. 25/3/688-6, అసెస్‌మెంట్ నెం. 1031041739, ప్లాట్ నెం. 18లో 15 అంకణాల 36 చదరపు అడుగులు లేదా 124 చదరపు గజాల స్థలంలో నిర్మించిన షీట్ కప్పుల ఇల్లు. ఈ సరిహద్దుల లోపల, 15 అంకణాల 36 చదరపు అడుగులు లేదా 124 చదరపు గజాల స్థలంలో, 576 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన షీట్ కప్పుల ఇల్లు, హెచ్.ఎస్.సి. నెం. 3311207071059, 3311207139452, మున్సిపల్ కుళాయి అసెస్‌మెంట్ నెం. 1031026230, అన్ని ఫిట్టింగ్‌లతో సహా మరియు అందులోని అన్ని సులభతర హక్కులతో సహా. తూర్పు: మల్లి రమణమ్మ గారి ఇల్లు మరియు స్థలానికి ఆనుకుని ఉన్న ఈ ఆస్తి యొక్క సొంత ప్రహరీ గోడ, పడమర: ఇతరుల స్థలం, ఉత్తరం: ఈ ఆస్తికి ఆనుకుని ఉన్న సెయింట్ జోసెఫ్ కాన్వెంట్ పాఠశాల ప్రహరీ గోడ, దక్షిణం: రహదారి.

| | | | |
|---|---|---|---|
| (Loan A/C No.) 22660000521071, గొడసి మల్లికార్జున, గొడసి రాజేశ్వరి | 28-Nov-24 | Rs. 9,35,666/- 13-నవంబర్-24 నాటికి తొమ్మిది లక్షల ముప్పై ఐదు వేల ఆరు వందల అరవై ఆరు రూపాయలు మాత్రమే | 30-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ముత్తుకూరు సబ్ రిజిస్ట్రార్, టి.పి. గూడూరు మండలం, వరకవిపూడి గ్రామ పంచాయతీ, అనంతపురం రెవెన్యూ గ్రామం, సర్వే నెం. 604లో గల 25 అంకణములు లేదా 200 చదరపు గజముల ఖాళీ స్థలం మరియు ఆ స్థలంలో నిర్మించిన అసెస్‌మెంట్ నెం. 132 గల ఇల్లు మొదలైనవి. 25 అంకణములు లేదా 200 చదరపు గజముల విస్తీర్ణం గల స్థలం మరియు ఆ స్థలంలో నిర్మించిన 432 చదరపు అడుగుల ఆర్‌సిసి భవనం మరియు 216 చదరపు అడుగుల ఏసిసి వంటగది మరియు మరుగుదొడ్డి, మరియు ఆ ఇంటికి అమర్చిన వెంటిలేటర్లు, తలుపుల ఫ్రేములు, తలుపులు, విద్యుత్ మీటర్ నెం. 3531562001281, మీటర్ డిపాజిట్, అన్ని గృహోపకరణాలు మరియు ఆ ఇంటిపై ఉన్న అన్ని ఫిక్చర్లు మరియు ఫిట్టింగ్‌లతో సహా. సరిహద్దులు: తూర్పు: వీధి మరియు ముసలి చెన్నయ్య ఇల్లు, పడమర: సిమెంట్ రోడ్డు, ఉత్తరం: ముసలి చెన్నయ్య స్థలం, దక్షిణం: అమరి దేవసహాయం ఇల్లు.

| | | | |
|---|---|---|---|
| (Loan A/C No.) 22660000882490 & 23660002036377, కొల్లిపాక లక్ష్మీ కాంతమ్మ, కొల్లిపాక సురేంద్ర | 27-May-25 | Rs. 11,69,670/- 26-మే-25 నాటికి పదకొండు లక్షల అరవై తొమ్మిది వేల ఆరు వందల డెబ్బై రూపాయలు మాత్రమే | 30-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ముత్తుకూరు సబ్-రిజిస్ట్రార్, ముత్తుకూరు మండలం, మామిడిపూడి గ్రామ పంచాయతీ, మామిడిపూడి రెవెన్యూ గ్రామం సర్వే నెం.282-3లో గల 26 అంకణములు లేదా 208 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఖాళీ స్థలంలో నిర్మించిన భవనం అసెస్‌మెంట్ నెం.172 గల స్థిరాస్తి యొక్క పూర్తి స్థలం మరియు పార్సెల్, దీనికి సరిహద్దులు: తూర్పు: దువ్వూరు శ్రవణ్ కుమార్ రెడ్డి ఇల్లు, పడమర: రోడ్డు, ఉత్తరం: మల్లారెడ్డి శివకుమార్ రెడ్డి ఇల్లు, దక్షిణం: హౌస్ టావెర్స్. 26 అంకణములు లేదా 208 చదరపు గజాల కొలత గల ఖాళీ స్థలం మరియు ఆ స్థలంలో నిర్మించిన 396 చదరపు అడుగుల కొలత గల ఆర్‌సిసి భవనం మరియు 36 చదరపు అడుగుల కొలత గల ఏసిసి బాత్రూమ్, మరియు ఆ భవనానికి అమర్చిన వెంటిలేషన్లు, తలుపుల ఫ్రేములు, తలుపులు, విద్యుత్ మీటర్ నెం.3511128000870, మీటర్ డిపాజిట్, అన్ని గృహోపకరణాలు, రాకపోకల హక్కులు మొదలైనవి, అన్ని సులభతర హక్కులు మరియు ఆ భవనంపై ఉన్న అన్ని ఫిక్చర్లు మరియు ఫిట్టింగ్‌లతో సహా.

| | | | |
|---|---|---|---|
| (Loan A/C No.) 22630000029417, దరివేముల మేరీ గ్రేస్ గందం సునీల్ కుమార్ | 27-Mar-25 | Rs. 9,38,454/- 26-మార్చి-25 నాటికి తొమ్మిది లక్షల ముప్పై ఎనిమిది వేల నాలుగు వందల యాభై నాలుగు రూపాయలు మాత్రమే | 30-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
శ్రీమతి దరివేముల మేరీ గ్రేస్ గారికి అనుకూలంగా ఉన్న కుటుంబ భాగపంపకాల దస్తావేజు నెం. 1364/2021, తేదీ 05.02.2021 ప్రకారం (ఐటెం నెం. 01: ఎ-షెడ్యూల్) శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, నెల్లూరు బిట్-I, సి.ఎ.ఎస్. నెం. 1468, నెల్లూరు నగరం, మూలపేట, నీలగిరి సంఘం ప్రాంతంలో, డోర్ నెం. 24/1/1034, ప్లాట్ నెం. 97 గల స్థిరాస్తి, సర్వే నివేదిక ప్రకారం కొలతల ప్రకారం 12 1/2 అంకణాల విస్తీర్ణం, పశ్చిమ వైపున 4.66 అంకణాలు లేదా 37.328 చదరపు గజాల ఖాళీ స్థలం, ఈ క్రింది సరిహద్దులతో ఉంది:- ఈ సరిహద్దుల లోపల 4.66 అంకణాలు లేదా 37.328 చదరపు గజాల ఖాళీ స్థలం, దానిపై ఉన్న అన్ని సులభతర హక్కులతో సహా. ఐటెం నెం 02: శ్రీమతి దరివేముల మేరీ గ్రేస్ గారికి అనుకూలంగా ఉన్న సెటిల్‌మెంట్ దస్తావేజు నెం. 1376/2021, తేదీ 05.02.2021 ప్రకారం) శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, నెల్లూరు బిట్-I, సి.ఎ.ఎస్. నం.1468, నెల్లోట్ సిటీ, ముల్పేట్, నీఫగిరి సంగీతం లొకేషన్, డోర్ నెం.24/1/1034, ప్లాట్ నెం.97, సర్వే నివేదిక ప్రకారం కొలతల ప్రకారం 12 1/2 అంకణాల విస్తీర్ణం, మధ్య భాగంలో 14 అంకణాల విస్తీర్ణం 4.66 అంకణాలు లేదా 37.328 చదరపు గజాల ఖాళీ స్థలం ఈ క్రింది సరిహద్దులతో ఉంది. ఈ సరిహద్దుల లోపల, అందులోని అన్ని సులభతర హక్కులతో సహా 4.66 అంకణాలు లేదా 37.328 చదరపు గజాల ఖాళీ స్థలం ఉంది. పైన పేర్కొన్న ఐటెం నెం. 01 & 02 మొత్తం 9.32 అంకణాలు లేదా 74.656 చదరపు గజాల ఖాళీ స్థలం. తూర్పు: 1) బి-షెడ్యూల్ ఆస్తి 2) సి-షెడ్యూల్ ఆస్తి, పడమర: 1) షేక్ షకీలా ఇల్లు 2) ఎ-షెడ్యూల్ ఆస్తి, ఉత్తరం: 1) గెరిజ నారాయణ ఇల్లు 2) గెరిజ నారాయణ ఇల్లు, దక్షిణం: 1) రోడ్డు 2) రోడ్డు

| | | | |
|---|---|---|---|
| (Loan A/C No.) 23660001230269, కందల సుకుమార్, కొవ్వూరు లావణ్య | 03-Feb-25 | Rs. 15,30,428/- 16-జనవరి-25 నాటికి పదిహేను లక్షల ముప్పై వేల నాలుగు వందల ఇరవై ఎనిమిది రూపాయలు మాత్రమే | 30-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, నెల్లూరు నగరం, పడారుపల్లి సుందరయ్య కాలనీ ప్రాంతం, సర్వే నెం. 101లో 22 అంకణాల లేదా 147.158 చదరపు మీటర్ల స్థలం గల ఏసీసీ స్ట్రీట్ హౌస్. ఈ సరిహద్దుల లోపల 22 అంకణాల లేదా 147.158 చదరపు మీటర్ల స్థలంలో, 7 1/2 అంకణాల లేదా 540 చదరపు అడుగుల ఏసీసీ స్లాబ్ పైకప్పు గల ఇల్లు ఉంది. ఈ ఇంటికి అమర్చిన తలుపులు, తలుపుల ఫ్రేములు, కిటికీలు, సీలింగ్ సామగ్రి, ఒక అడుగు స్థలం, కరెంట్ సర్వీస్ హెచ్.ఎస్.ఓ నెం. 3311306200596 మొదలైనవి మరియు అందులోని అన్ని సులభతర హక్కులతో సహా. తూర్పు: చిట్టిపిరెడ్డి నీలిమ స్థలం, పశ్చిమ: షేక్ రిజ్వానా పర్వీన్ ఇంటి స్థలం, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: కొండ మురళి ఇంటి స్థలం.

| | | | |
|---|---|---|---|
| (Loan A/C No.) 22660000708640, కకుటూరు మాధవి, కకుటూరు సునీల్ | 18-Jul-24 | Rs. 10,11,716/- 17-జూలై-24 నాటికి పది లక్షల పదకొండు వేల ఏడు వందల పదహారురూపాయలు మాత్రమే | 30-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
సర్వే నెం. 604, అసెస్‌మెంట్ నెం. 330లో ఉన్న 20 అంకణాల లేదా 160 చదరపు గజాల స్థలంలో, శ్రీ పొట్టి శ్రీరాములు, నెల్లూరు జిల్లా, ముత్తుకూరు సబ్-రిజిస్ట్రేషన్, టి.పి.గూడూరు మండలం, వరకవిపూడి గ్రామ పంచాయతీ, అనంతపురం రెవెన్యూ గ్రామంలో గల 20 అంకణాల లేదా 160 చదరపు గజాల స్థలంలో నిర్మించిన ఆర్.సి.సి. ఇల్లు, దానితో పాటు నిర్మాణాలు మరియు అమరికలు, అలాగే విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నెం. 3531563001420, మొదలైన వాటితో సహా, ఆర్‌సిసి 648. తూర్పు: వై. శేషారెడ్డి ఇల్లు, పడమర: సిమెంట్ రోడ్డు, ఉత్తరం: వై. శ్రీధర్ రెడ్డి స్థలం, దక్షిణం: వై. శేషారెడ్డి ఇల్లు.

| | | | |
|---|---|---|---|
| (Loan A/C No.) 23630000019434, లేబురు చిన్న నాగమ్మ, లేబురు మణి | 18-Jul-24 | Rs. 10,74,446/- 17-జూలై-24 నాటికి పది లక్షల డెబ్బై నాలుగు వేల నాలుగు వందల నలభై ఆరు రూపాయలు మాత్రమే | 30-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు, రిజిస్ట్రేషన్ జిల్లా ఇందుకూరుపేట సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్ తోటపల్లి గూడూరు మండలం, ఎదురు బిట్-2 మండపం గ్రామ పంచాయితీ ప్రాంతం, ఎదురు బిట్-2 మండపం గ్రామం, సర్వే నెం.1392/1, అసెస్‌మెంట్ నెం.1392/1, ఎస్క్యూ8 200 ఎక్సస్‌మెంట్ నెం.500 500 అసెస్‌మెంట్ నంబర్. సైట్ యార్డ్‌లు , Rcc బిల్డింగ్ మొదలైనవి., ఈ సరిహద్దుల పరిధిలో 25 అంకనాలు లేదా 200 చదరపు గజాల స్థలం , 720 చదరపు అడుగుల Rcc ఇల్లు, ప్రస్తుత సర్వీస్ మీటర్ నం.353115000, అన్ని హక్కులతో సహా, మొత్తం 2238. తూర్పు: యజ్ఞమూర్తి శేషమ్మ స్థలం, పశ్చిమం: యజ్ఞమూర్తి శేషమ్మ ఇల్లు, ఉత్తరం: సిమెంట్ రోడ్డు, దక్షిణం: యజ్ఞమూర్తి శేషమ్మ ఇల్లు

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న తేదీలో పేర్కొన్న నియమంలోని సెక్షన్ 13(4)తో పాటు [చట్టం 2002] సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, పైన పేర్కొన్న పట్టికలో వివరించిన ఆస్తిని క్రింద సంతకం చేసిన వ్యక్తి స్వాధీనం చేసుకున్నాడని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. "సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, అంటే ఈ సమాచారం నుండి 30 రోజులలోపు, నియమం 8 (6)తో పాటు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టిని ఆహ్వానించబడ్డాడు."
ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీకి **AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్)** ఛార్జీకి లోబడి ఉంటాయి.

తేదీ : 03/01/2026
స్థలం : నెల్లూరు, ఆంధ్రప్రదేశ్

సం/-
అధీకృత అధికారి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్




suryaeditpage@gmail.com

## ముంచుకొస్తున్న ముప్పే 'సంతానోత్పత్తి సంక్షోభం'!

ప్రపంచవ్యాప్తంగా నేడు అనేక అగ్రరాజ్యాలు ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాలు జనాభా తగ్గుదల లేదా సంతానోత్పత్తి రేటు పడిపోవడం. చైనా, రష్యా, జపాన్, దక్షిణ కొరియా వంటి దేశాలతో పాటు పశ్చిమ దేశాలలో కూడా జంటలు పిల్లల్ని కనడానికి ఆసక్తి చూపడం లేదు. ఒక దేశ జనాభా స్థిరంగా ఉండాలంటే సంతానోత్పత్తి రేటు కనీసం 2.1 గా ఉండాలి, కానీ దక్షిణ కొరియాలో ఇది ప్రపంచంలోనే అతి తక్కువగా 0.72 కి పడిపోయింది. జపాన్‌లో కూడా ఇది 1.2 కంటే తక్కువగా ఉండటంతో అక్కడ వృద్ధుల జనాభా పెరిగిపోయి, యువ శ్రామిక కొరత ఏర్పడుతోంది. రష్యాలో యుద్ధ పరిస్థితులు మరియు ఆర్థిక అనిశ్చితి వల్ల జనాభా సంక్షోభం తలెత్తుతుండగా, చైనాలో గతంలో అమలు చేసిన వన్ చైల్డ్ పాలసీ ఇప్పుడు ఆ దేశానికే శాపంగా మారింది. శ్రామికశక్తి తగ్గిపోవడం వల్ల ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతుందనే భయంతో ఈ దేశాలు ఇప్పుడు రకరకాల ప్రోత్సాహకాలను ప్రకటిస్తున్నాయి.

చైనా ప్రభుత్వం తాజాగా సంతానోత్పత్తిని ప్రోత్సహించడానికి ఒక వినూత్నమైన మరియు సంచలనమైన నిర్ణయం తీసుకుంది. 2026 జనవరి 1 నుండి అమల్లోకి వచ్చేలా కండోమ్‌లు మరియు ఇతర గర్భనిరోధక సాధనాలపై 13 శాతం అమ్మకపు పన్నును విధించింది. గత మూడు దశాబ్దాలుగా చైనాలో గర్భనిరోధక సాధనాలపై ఉన్న పన్ను మినహాయింపును రద్దు చేయడం ద్వారా వాటి ధరలను పెంచి, ప్రజలు గర్భనిరోధక పద్ధతులకు దూరంగా ఉండేలా చూడాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యం. దీనితో పాటు వివాహ సంబంధిత సేవలు మరియు శిశు సంరక్షణ కేంద్రాలపై పన్నులను తగ్గిస్తూ ప్రభుత్వం రాయితీలు ప్రకటించింది. అయితే కేవలం పన్నులు పెంచడం వల్ల పిల్లల సంఖ్య పెరుగుతుందా అనే విషయంలో ప్రజల్లో మరియు నిపుణుల్లో అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

అభివృద్ధి చెందిన దేశాల్లో సంతానోత్పత్తి రేటు తగ్గడానికి ప్రధాన కారణం విపరీతంగా పెరిగిపోయిన జీవన వ్యయం. పిల్లల పెంపకం, విద్య మరియు ఆరోగ్య సంరక్షణ కోసం భారీగా ఖర్చు చేయాల్సి రావడం మధ్యతరగతి జంటలను భయపెడుతోంది. ముఖ్యంగా చైనా, దక్షిణ కొరియా వంటి దేశాల్లో విద్యా రంగంలో ఉన్న విపరీతమైన పోటీ వల్ల తల్లిదండ్రులు తమ పిల్లల ట్యూషన్ల కోసమే వేల డాలర్లు ఖర్చు చేయాల్సి వస్తోంది. అలాగే, ఆధునిక జీవనశైలిలో మహిళలు తమ కెరీర్‌కు ప్రాధాన్యత ఇవ్వడం, వివాహాలను ఆలస్యం చేయడం లేదా అసలు పెళ్లి చేసుకోకపోవడం వంటి ధోరణులు పెరిగాయి. పని ఒత్తిడి ఎక్కువగా ఉండటం వల్ల దంపతులకు కుటుంబం కోసం కేటాయించే సమయం దొరకకపోవడం కూడా మరో ముఖ్య కారణం.

ఈ జనాభా సంక్షోభాన్ని నివారించడానికి దేశాలు కేవలం పన్నులు విధించడం మాత్రమే కాకుండా మరిన్ని నిర్మాణాత్మక మార్పులు చేపట్టాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం ఇచ్చే చిన్నపాటి నగదు ప్రోత్సాహకాలు పిల్లల పెంపకానికి అయ్యే భారీ ఖర్చులతో పోలిస్తే చాలా తక్కువ. కాబట్టి, ఉచిత విద్య, మెరుగైన శిశు సంరక్షణ సౌకర్యాలు మరియు పని ప్రదేశాల్లో తల్లులకు సౌలభ్యాలు కల్పించడం వంటి చర్యలు తీసుకోవాలి. పురుషులు కూడా గృహ బాధ్యతల్లో సమానంగా పాలుపంచుకునేలా సామాజిక మార్పు రావాలి. కొన్ని దేశాలు వలసదారులను ప్రోత్సహించడం ద్వారా తమ శ్రామికశక్తిని నిలబెట్టుకోవాలని చూస్తున్నాయి, కానీ ఇది తాత్కాలిక పరిష్కారం మాత్రమే కాగలదు.

భారతదేశం విషయానికి వస్తే, ప్రస్తుతం మనం ఒక కీలకమైన దశలో ఉన్నాం. ఐక్యరాజ్యసమితి తాజా నివేదికల ప్రకారం భారతదేశంలో కూడా సంతానోత్పత్తి రేటు 1.9 కి పడిపోయింది, అంటే ఇది కూడా ప్రతిక్షేపణ స్థాయి 2.1 కంటే తక్కువగానే ఉంది. అయినప్పటికీ, భారతదేశంలో యువ జనాభా ఎక్కువగా ఉండటం వల్ల మరో నాలుగు దశాబ్దాల పాటు జనాభా పెరుగుతూనే ఉంటుంది మరియు 2060 నాటికి దాదాపు 170 కోట్లకు చేరుకుని అక్కడి నుండి తగ్గడం ప్రారంభమవుతుంది. దక్షిణ భారత రాష్ట్రాల్లో సంతానోత్పత్తి రేటు ఇప్పటికే చాలా తక్కువగా ఉండగా, బీహార్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఇంకా ఎక్కువగా ఉంది. భారత్ తన వద్ద ఉన్న యువ శక్తిని సరైన విధంగా వాడుకోకపోతే, భవిష్యత్తులో మనం కూడా చైనా, జపాన్ వంటి దేశాల తరహాలో వృద్ధాప్య జనాభా సమస్యను ఎదుర్కోవాల్సి వస్తుంది.

ప్రపంచ దేశాలు ఎదుర్కొంటున్న ఈ జనాభా సంక్షోభం కేవలం సంఖ్యలకు సంబంధించింది మాత్రమే కాదు, ఇది ఒక దేశ భవిష్యత్తు సామాజిక మరియు ఆర్థిక భద్రతకు పెను సవాలుగా మారుతోంది. జనాభా తగ్గుదల వల్ల భవిష్యత్తులో పన్నులు చెల్లించే యువత సంఖ్య తగ్గిపోతుంది, కానీ పెన్షన్లు మరియు వైద్య సేవలు అవసరమయ్యే వృద్ధుల సంఖ్య విపరీతంగా పెరుగుతుంది. దీనివల్ల ప్రభుత్వాలపై పెను భారం పడి, దేశ ఆర్థిక వృద్ధి కుంటుపడే ప్రమాదం ఉంది. జపాన్ వంటి దేశాల్లో ఇప్పటికే అనేక గ్రామాలు మనుషులు లేక వెలవెలబోతున్నాయి, పాఠశాలలు మూతపడుతున్నాయి. చైనాలో కాండమ్‌లపై పన్ను విధించడం వంటి కఠిన నిర్ణయాలు తీసుకున్నప్పటికీ, ప్రజల ఆలోచనా దృక్పథంలో మార్పు రానంత వరకు ఆశించిన ఫలితాలు రావడం కష్టమని సామాజిక శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఎందుకంటే ఆధునిక కాలంలో వ్యక్తిగత స్వేచ్ఛ మరియు జీవన ప్రమాణాలు అనేవి సంతానం కంటే ఎక్కువ ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

భారతదేశం ప్రస్తుతం ఈ ప్రపంచ పరిణామాల నుండి పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మన దేశంలో జనాభా భారీగా ఉన్నప్పటికీ, రాష్ట్రాల మధ్య అసమానతలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కేరళ, తమిళనాడు మరియు ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో సంతానోత్పత్తి రేటు ఇప్పటికే చైనా లేదా ఐరోపా దేశాల స్థాయికి పడిపోయింది. ఈ రాష్ట్రాల్లో వృద్ధుల జనాభా పెరుగుతుండటం వల్ల రాబోయే ఇరవై ఏళ్లలో ఇక్కడ కూడా కార్మికుల కొరత ఏర్పడే అవకాశం ఉంది. మరోవైపు ఉత్తరాది రాష్ట్రాల్లో జనాభా ఇంకా పెరుగుతూనే ఉండటం వల్ల వనరుల పంపిణీలో సమతుల్యత దెబ్బతింటోంది. భారత్ తన యువతకు సరైన నైపుణ్య శిక్షణ మరియు ఉపాధి అవకాశాలు కల్పించకపోతే, చైనా తరహాలో మనం సంపన్న దేశం కాకముందే ముసలి దేశంగా మారే ప్రమాదం పొంచి ఉంది.

మొత్తం మీద చూస్తే,సంతానోత్పత్తి రేటును పెంచడానికి కేవలం ఆర్థిక ఆంక్షలు లేదా గర్భనిరోధక సాధనాలపై పన్నులు విధించడం మాత్రమే సరిపోదు. జంటలు పిల్లల్ని కనడానికి భయపడని ఒక సామాజిక వాతావరణాన్ని నిర్మించాలి. తక్కువ ఖర్చుతో కూడిన నాణ్యమైన విద్య, ఆరోగ్య సంరక్షణ మరియు మహిళలకు వృత్తిరీత్యా ఎదగడానికి ఆటంకం కలగని కుటుంబ వ్యవస్థలు ఏర్పడాలి. దక్షిణ కొరియా మరియు చైనాలో ప్రభుత్వాలు వేల కోట్లు ఖర్చు చేసినా పుట్టుకల రేటు పెరగకపోవడానికి కారణం అక్కడి విపరీతమైన పోటీ మరియు ఒత్తిడితో కూడిన జీవనశైలి. భారతదేశం కూడా తన జనాభా విధానాలను రూపొందించేటప్పుడు కేవలం నియంత్రణ మీదనే కాకుండా, మారుతున్న జనాభా తీరుతెన్నులకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంపై దృష్టి పెట్టాలి. భవిష్యత్తులో ప్రపంచ ఆర్థిక వ్యవస్థను నడిపించేది కేవలం యంత్రాలు మాత్రమే కాదు, సమతుల్యంగా ఉన్న మానవ వనరులు మాత్రమే అని గ్రహించడం ముఖ్యం.

మొత్తంగా చూస్తే, అభివృద్ధి చెందిన మరియు అభివృద్ధి చెందుతున్న దేశాల ముందున్న అతిపెద్ద సవాలు జనాభా పెరుగుదలను నియంత్రించడం కాదు, పడిపోతున్న సంతానోత్పత్తి రేటును మళ్ళీ గాడిలో పెట్టడం. చైనా వంటి దేశాలు పన్నుల ద్వారా లేదా బలవంతపు నిబంధనల ద్వారా మార్పు తీసుకురావాలని ప్రయత్నిస్తున్నప్పటికీ, మారుతున్న ఆధునిక జీవనశైలిలో ఆర్థిక భద్రత మరియు పిల్లల భవిష్యత్తుపై నమ్మకం కలగనంత వరకు జంటలు స్వచ్ఛందంగా ముందుకు రావడం కష్టమే. భారతదేశం వంటి దేశాలు ఈ ప్రపంచ సంక్షోభాన్ని ఒక హెచ్చరికగా భావించి, యువ జనాభా ఉన్నప్పుడే వారిని ఆర్థికంగా శక్తివంతులను చేస్తూనే, భవిష్యత్తులో రాబోయే వృద్ధాప్య జనాభా సమస్యను ఎదుర్కోవడానికి అవసరమైన సామాజిక మౌలిక సదుపాయాలను ఇప్పుడే నిర్మించుకోవాలి. కేవలం సంఖ్యల మీద కాకుండా, మానవ వనరుల నాణ్యత మరియు సామాజిక మద్దతు మీద దృష్టి పెట్టినప్పుడే ఏదైనా దేశం ఈ జనాభా అసమతుల్యత నుండి బయటపడగలదు.

# మానవ సంబంధాలు ... ఆర్థిక సంబంధాలా?

- అనురాగాలు కుటుంబ ఆనందాలు మటు మాయం
- వ్యక్తిత్వం కంటే ఆర్థిక స్థోమతను బట్టే ఎవరినైనా గౌరవించే పరిస్థితి
- ప్రేమ, పెళ్ళి, సంతానం తదితర అంశాలలోనూ ఆర్థిక బంధాలుగా మారుతున్న తీరు
- విదేశీ సంస్కృతి కో- లివింగ్ పద్ధతి భారతావనిలోనూ ప్రవేశించిన వైనం
- దేశంలో ఈ బంధాలు ఎటువైపు దారి తీస్తుండటం ఆందోళన కరం



**తేజస్విని**
**హైదరాబాద్**

నేడుమనిషిని అతని వ్యక్తిత్వం కంటే అత ని ఆర్థిక స్థోమతను బట్టే గౌరవించే పరిస్థితి ఏర్పడింది. రక్త సంబంధాల నుం డి స్నేహాల వరకు ప్రతిచోటా నాకు దీనివల్ల వచ్చే లాభం ఏమిటి? అనే వ్యాపా ర దృక్పథం ప్రవేశించింది.దీనివల్ల సహజమైన ఆత్మీయతలు కనుమరుగై, కేవ లం అవసరాల చుట్టూ తిరిగే ఆర్థిక ఒప్పందాలు మాత్రమే మిగులుతున్నాయి.

ఈ మార్పుకు ప్రధాన కారణం జీవన ప్రమాణాల పెరుగుదల మరియుభౌతికవాద ప్రపంచంలో నెట్టుకురావాలనే తపన. సమాజంలో అంతస్తుల భేదం పెరగడంతో, మనుషులు తమ సంబంధాలను కూడా ఒక పెట్టుబడిగా చూడటం మొదలుపెట్టారు. వివాహాలు కేవలం రెండు మనసుల కలయికగా కాకుండా, రెండు కుటుంబాల ఆస్తుల కలయికగా లేదా సామాజిక హోదాను పెంచుకునే మార్గాలుగా మారుతున్నాయి. ప్రేమ,పెళ్ళి, సంతానంవంటి జీవితంలోని కీలక మైన అంశాలను కూడా నేటి తరం ఒక లయబిలిటీ గా చూస్తోంది. ఆర్థిక స్థిరత్వం లేనిదే ఏ బంధం నిలబడదు అనే కఠిన వాస్తవం, మనుషుల మధ్య ఉండాల్సిన సహజమైన భావోద్వేగాలను అణచివేసి, వాటి స్థానంలో లెక్కలను ప్రవేశపెడుతోంది.

**అంతర్జాతీయ ఉదాహరణలు – ప్రపంచ ధోరణులు**

**జపాన్: అద్దెకు బంధుత్వాలు** జపాన్‌లో ఒంటరితనం అనేది ఒక పెద్ద సామాజిక సమస్యగా మారింది. అక్కడ ఫ్యామిలీ రొమాన్స్ వంటి కంపెనీలు భార్యలను, భర్తలను, పిల్లలను, చివరకు స్నేహితులను కూడా గంటల లెక్కన అద్దెకు ఇస్తాయి. ఇది మానవ సంబంధాలు ఎంతగా వాణిజ్యీకరణ చెందాయో చెప్పడానికి పరాకాష్ట. డబ్బు చెల్లిస్తే తప్ప అక్కడ పలకరించే మనిషి దొరకని పరిస్థితి ఏర్పడింది.

**దక్షిణ కొరియా: ఆర్థిక భారంతో ప్రేమకు దూరం :** దక్షిణ కొరియాలో ఎన్–పో జెనరేషన్ అనే పదం వాడుకలోకి వచ్చింది. నిత్యావసరాల ధరలు, ఇంటి అద్దెలు పెరగడంతో యువత డేటింగ్, వివాహం మరియు పిల్లలను కనడం వంటి వాటిని ఆర్థికంగా భరించలేమని భావిస్తున్నారు. అందుకే వారు సంబంధాల కంటే స్థిరత్వం వైపు మొగ్గు చూపుతున్నారు. ఇక్కడ ప్రేమ కూడా బడ్జెట్‌తో ముడిపడి ఉంది.

**రష్యా మరియు పాశ్చాత్య దేశాలు: కో–లివింగ్:** గతంలో కలిసి ఉండటం అంటే ఒక కుటుంబంగా ఏర్పడటం. కానీ ఇప్పుడు రష్యా, అమెరికా వంటి దేశాల్లో కో–లివింగ్ అనేది కేవలం ఖర్చులను పంచుకోవడానికి చేసే ఏర్పాటుగా మారుతోంది. పెళ్ళి అనే బరువు బాధ్యతలు లేకుండా, కేవలం ఆర్థిక ప్రయోజనాల కోసం జంటలు కలిసి ఉంటున్నారు. ఇది భావోద్వేగాల కంటే ఆర్థిక సౌలభ్యానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోంది.

**భారతీయ సామాజిక మార్పులు :** భారతదేశం వంటి దేశాల్లో ఒకప్పుడు ఉమ్మడి కుటుంబ వ్యవస్థే ప్రధానబలం. అక్కడ ప్రేమానురాగాలు, ఒకరికొకరు తోడుం డటం అనేవి సహజ లక్షణాలుగా ఉండేవి. కానీ నేడు పరిస్థితి వేగంగా మారుతోంది. నగరాల్లో పెరుగుతున్న జీవన వ్యయం మరియు వ్యక్తిగత స్వేచ్ఛ పట్ల పెరుగుతున్న మక్కువ వల్ల, బంధాల మధ్య ఆర్థిక ప్రయోజనాలే ప్రధాన నిర్ణేతలుగా మారుతున్నాయి. ముఖ్యంగా వివాహం అనేది ఇప్పుడు ఒక సామాజిక బంధం కంటే ఎక్కువగా, ఇద్దరు వ్యక్తుల ఆర్థిక స్తోమతను కలిపే ఒక వ్యాపా ర ఒప్పందంగా మారుతోంది. పెద్దలు కుదిర్చే పెళ్ళిళ్ళలో కూడా ఇప్పుడు గుణగణాల కంటే జీతం, ఆస్తిపాస్తులకే తొలి ప్రాధాన్యత ఇస్తున్నారు.

మరోవైపు, వృద్ధాప్యంలో తల్లిదండ్రులను చూసుకోవడం అనేది ఒక నైతిక బాధ్యత నుండి ఆర్థిక భారం అనే భావన వైపు మళ్లుతోంది. దీనివల్ల నగరాల్లో వృద్ధాశ్రమాల సంఖ్య విపరీతంగా పెరుగుతోంది. పిల్లలు తమ తల్లిదండ్రుల సంరక్షణను కూడా డబ్బుతో కొనే సేవగా భావిస్తున్నారు. అలాగే, పట్టణ ప్రాంతాల్లో పెరుగుతున్న లివ్–ఇన్ సంబంధాలు కూడా చాలా వరకు ఆర్థిక సౌలభ్యం కోసమే ఏర్పడుతున్నాయి. ఇద్దరు వ్యక్తులు కలిసి ఉండటం వల్ల ఇంటి అద్దె, ఇతర ఖర్చులు తగ్గుతాయనే ఆలోచన ప్రేమానురాగాల కంటే ఎక్కువగా కనిపిస్తోంది.

> ***మనుషుల మధ్య ఉండే బంధాలు, అనురాగాలు మరియు నమ్మకం అనే పునాదుల మీద సమాజం నిర్మితమైంది. ఒకప్పుడు మనుషులు ఒకరికొకరు తోడుగా ఉండటం, కష్టసుఖాలను పంచుకోవడం అనేది ఒక సామాజిక బాధ్య తగా మరియు నైతిక ధర్మంగా భావించేవారు.కానీ, ఆధునిక ప్రపంచంలో గ్లోబలైజేషన్ మరియు విపరీతమైన పెట్టుబడిదారీ ధోరణుల వల్ల ఈ సమీ కరణాలు పూర్తిగా మారిపోయాయి.***

**సాంకేతికత – డేటింగ్ సంస్కృతిలో ఆర్థిక కోణాలు :** నేడు స్మార్ట్‌ఫోన్ల యుగంలో ప్రేమను వెతుక్కునే ప్రక్రియ కూడా పూర్తిగా వాణిజ్యపరంగా మారిపోయింది. రష్యా, అమెరికా వంటి దేశాల్లో మొదలైన ఈ ఆన్‌లైన్ డేటింగ్ సంస్కృతి ఇప్పుడు ప్రపంచమంతా విస్తరించింది. ఇక్కడ మనుషులు ఒకరినొకరు ఒక వ్యక్తిగా కాకుండా, ఒక వస్తువుగా లేదా ఒక ప్రొఫైల్‌గా చూస్తున్నారు. ఒక వ్యక్తి యొక్క సామాజిక హోదా, వారు వేసుకునే బట్టలు, వారు వెళ్లే విహార యాత్రల ఫోటోలను బట్టి వారి పట్ల ఆకర్షణ ఏర్పడుతోంది. అంటే ఇక్కడ కూడా ఆర్థిక ప్రదర్శన అనేది సంబంధానికి పునాదిగా మారుతోంది. ఇది నిజమైన ఆత్మీయతను దూరం చేసి, కేవలం పైపై మెరుగులు చూసి నిర్ణయాలు తీసుకునేలా చేస్తోంది.

**మానవ సంబంధాల పునరుద్ధరణ :** మనుషుల మధ్య పెరుగుతున్న ఈ ఆర్థిక అంతరాన్ని, లావాదేవీల ధోరణిని అరికట్టడానికి కొన్ని ముఖ్యమైన మార్పులు అవసరం: విలువల విద్య: పిల్లలకు చిన్నతనం నుండే డబ్బు కంటే మనుషులు మరియు వారి భావోద్వేగాలు ముఖ్యమనే విషయాన్ని నేర్పించాలి. కేవలం మార్కులు, ర్యాంకులు, అధిక జీతాలే జీవిత పరమావధి కాదనే స్పృహ కలిగించాలి.

**సామాజిక మద్దతు**: జపాన్ వంటి దేశాల్లో ఒంటరితనాన్ని దూరం చేయడానికి కమ్యూనిటీ సెంటర్లు ఏర్పాటు చేసినట్లుగా, మన దగ్గర కూడా ఇరుగుపొరుగు వారితో సంబంధాలను మెరుగుపరుచుకోవాలి.ఆర్థిక స్థిరత్వం –మానసిక శాంతి:ఎంత సంపాదిస్తున్నామనే దానికంటే, ఆసంపాదన మనకు ఎంత ప్రశాం తతను ఇస్తుంది, మన వాళ్ళతో గడపడానికి ఎంత సమయాన్ని మిగిలిస్తుంది అనే దానిపై దృష్టి పెట్టాలి.కృతజ్ఞత పెంపొందించుకోవడం: బంధాలను లాభనష్టాల బేరీజుతో కాకుండా, ఒకరికొకరు తోడుగా ఉండటంలోని గొప్పతనాన్ని గుర్తించాలి.

**మానసిక ఒంటరితనం –కృత్రిమ బంధాల విస్తరణ :** మానవ సంబంధాలు ఆర్థిక ప్రయోజనాల చుట్టూ తిరగడం వల్ల కలిగే అతిపెద్ద నష్టం మానసిక ఒంటరితనం.మనిషి చుట్టూ వందల మంది ఉన్నా, వారందరూ ఏదో ఒక ఆర్థిక అవసరం కోసమో లేదా సామాజిక హోదా కోసమో ఉన్నవారే అయితే, వ్యక్తిగత సంక్షోభం ఏర్పడినప్పుడు ఆదుకునే వారు కరువవుతారు. జపాన్ వంటి దేశాల్లో మనం చూస్తున్నట్లుగా, మనుషులు తమ భావాలను పంచుకోవడానికి కూడా డబ్బులు చెల్లించి వృత్తిపరమైన శ్రోతలను నియమించుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. అంటే, ఒకప్పుడు సహజంగా దొరికే సానుభూతి మరియు ఓదార్పు నేడు ఒక విక్రయ వస్తువుగా మారిపోయింది.

రష్యా మరియు ఇతర ఐరోపా దేశాల్లో పెరుగుతున్న ఒంటరి నివాసాల సంస్కృతి మనిషిని కేవలం ఒక స్వతంత్ర ఆర్థిక యూనిట్‌గా మారుస్తోంది. దీనివల్ల సమాజంలో సమిష్టి బాధ్యత తగ్గిపోతోంది. ఒక వ్యక్తికి కష్టం వస్తే అది కేవలం ఆ వ్యక్తి సమస్యగానే మిగిలిపోతోంది తప్ప, సమాజం లేదా కుటుంబం కలిసి పరిష్కరించే ధోరణి తగ్గిపోతోంది. ఇది మనుషులలో విపరీతమైన ఆందోళన మరియు కుంగుబాటుకు దారితీస్తోంది. డబ్బు సంపాదించడం కోసం బంధాలను పక్కన పెట్టిన వారు, చివరకు ఆ డబ్బు ఉన్నా పంచుకోవడానికి మనుషులు లేక మానసిక రోగులుగా మారుతున్నారు.

**పరిష్కార దిశగా అడుగులు – భావోద్వేగ పెట్టుబడి :** మనం ఇప్పుడు ఒక సంధి కాలంలో ఉన్నాం. ఆర్థిక అవసరాలను కాదనలేం, కానీ అవే సర్వస్వం కాకూడదు. సంబంధాలను నిలబెట్టుకోవడానికి ఆర్థిక పెట్టుబడి కంటే భావోద్వేగ పెట్టుబడి చాలా ముఖ్యం. దీని కోసం మనం కొన్ని ప్రాథమిక సూత్రాలను పాటించాలి: సమయం కేటాయించడం: నేటి కాలంలో సమయమే అత్యంత విలువైన సంపద. మనకు ప్రియమైన వారి కోసం ఎలాంటి ఆర్థిక ప్రయోజనం ఆశించకుండా సమయాన్ని కేటాయించడం వల్ల బంధాలు బలపడతాయి.కమ్యూనిటీ జీవనం: కేవలం మన కుటుంబం, మన సంపాదన అనే గీత దాటి, సమాజంతో మమేకం కావాలి. పొరుగువారితో, స్నేహితులతో నిస్వార్థమైన సంబంధాలను పెంపొందించుకోవాలి.

తృప్తి మరియు సరళత: అనవసరమైన భౌతిక సుఖాల కోసం పాకులాడటం తగ్గించుకుంటే, సహజంగానే ఆర్థిక ఒత్తిడి తగ్గుతుంది. తద్వారా బంధాలపై దృష్టి పెట్టే అవకాశం లభిస్తుంది.

**భవిష్యత్తు పరిణామాలు:** మానవ సంబంధాలు ఈ విధంగా ఆర్థిక సంబంధాలుగా మారడం వల్ల సమాజంలో ఒంటరితనం మరియు మానసిక ఒత్తిడి పెరిగే ప్రమాదం ఉంది. మనిషికి కష్టం వచ్చినప్పుడు ఆదుకునే ఆత్మీయుల కంటే, డబ్బు ఉంటేనే పలకరించే మనుషులు ఎక్కువవుతున్నారు. దీనివల్ల సమా జంలో ఒక రకమైన అభద్రతా భావం ఏర్పడుతుంది. జపాన్ లేదా దక్షిణ కొరియా వంటి దేశాల్లో మనం చూస్తున్న ఒంటరితనం, మానసిక కుంగుబాటు వంటి సమస్యలు రేపు మన దేశంలో కూడా తీవ్రమయ్యే అవకాశం ఉంది. సంబంధాలను కేవలం ఆర్థిక కోణంలో చూడటం మానేసి, మానవత్వానికి మరియు నైతిక విలువలకు ప్రాధాన్యత ఇచ్చినప్పుడే నిజమైన సామాజిక ప్రగతి సాధ్యమవుతుంది. డబ్బు జీవితానికి అవసరమే కానీ, అదే జీవితం కాకూ దదు.బంధా ల్లో పారదర్శకత, పరస్పరగౌరవం మరియు స్వార్థం లేని ప్రేమ ఉన్నప్పుడు మాత్రమే అవి చిరకాలం నిలుస్తాయి. లేదంటే, భవిష్యత్తు తరాలు కేవలం యంత్రాల్లాగా బ్రతుకుతూ, భావోద్వేగాలకు దూరమయ్యే ప్రమాదం ఉంది. ప్రపంచీకరణ మరియు భౌతికవాద ప్రభావంతో మానవ సంబంధాలు ఆర్థిక లావాదేవీలుగా రూపాంతరం చెందుతున్న తీరు ఆందోళనకరం. జపాన్, దక్షిణ కొరియా వంటి దేశాల్లో కనిపిస్తున్న ఒంటరితనం, భారతదేశం వంటి సంప్ర దాయ దేశాల్లోకి కూడా నెమ్మదిగా ప్రవేశిస్తోంది. అయితే, డబ్బు సౌకర్యాన్ని, భద్రతను ఇవ్వగలదే తప్ప, మనసులోని వెలితిని పూడ్చలేదు. మనిషికి కష్టం వచ్చినప్పుడు ఆదుకునే ఆత్మీయ హస్తం, కన్నీరు తుడిచే ఒక తోడు ఏ బ్యాంక్ ఖాతాలోనూ లభించవు. బంధాలను లాభనష్టాల లెక్కలతో చూడటం మాని, పరస్పర గౌరవం, నిస్వార్థమైన అనురాగంతో నిలుపుకున్న ప్పుడే సమాజం మళ్ళీ ప్రాణం పోసుకుంటుంది. ఆర్థికంగా ఎదగడం ఎంత ముఖ్యమో, భావోద్వేగపరంగా అంతకంటే ఎక్కువ బలంగా ఉండటమే నిజమైన సార్థకత. ఆస్తులు అంతస్తుల కంటే, అప్యాయతను పంచే మనుషులే మన జీవితానికి అసలైన ఆస్తి అని గుర్తించడమే నేటి అవసరం.మానవ చరిత్రలో గొప్ప నాగరికతలు కేవలం సంపద వల్ల నిర్మితం కాలేదు, అవి మనుషుల మధ్య ఉన్న ఐక్యత మరియు పరస్పర సహకారం వల్ల మాత్రమే సాధ్యమయ్యాయి. జపాన్, దక్షిణ కొరియా లేదా భారతదేశం – దేశం ఏదైనా, మనిషి అంతిమంగా కోరుకునేది ప్రేమను మరియు గుర్తింపును మాత్రమే. బంధాలను ఆర్థిక కోణంలో చూడటం ఆపి, వాటిని మనిషి ఉనికికి ప్రాణవా యువులా భావించినప్పుడే సమాజం మళ్ళీ ఆరోగ్యంగా మారుతుంది. యంత్రా ల మధ్య కాదు, మనుషుల మధ్య బ్రతకడం నేర్చుకోవడమే నేటి తరం ముం దున్న అతిపెద్ద సవాలు.

# నూతన సంవత్సర సవాళ్లు - ఆకాంక్షలు !!

**వి.వి.కే.సురేష్ -**
**9440345850.**

2025 సంవత్సరం ముగిసింది. నూతన సంవత్సరం ఆరంభమైంది. అంతర్జాతీయంగాను, జాతీయంగాను గత ఏడాది ఎన్నో అనుభవాలను, ప్రశ్నలను ప్రజలకు మిగిల్చింది. పలు పాఠాలను కూడా నేర్పింది.

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధించిన అనాలోచితమైన భారీ సుంకాల విధింపుతో భారత్ తో సహా వివిధ దేశాల వాణిజ్య ప్రయోజనాలు దెబ్బతిన్నాయి. ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యు.టి.ఓ) ఉనికి కూడ ప్రశ్నార్థకంగా మారింది. పాలస్తీనాలోని కీలక ప్రాంతాలపై అమెరికా అండదండలతో ఇజ్రాయిల్ సైన్యం సాగించిన మారణహోమం నేటికీ అంతం కాలేదు. రెండు ప్రపంచ యుద్ధాల తర్వాత ఇంతటి స్థాయి అమానుషమైన మారణకాండ చరిత్రలో జరుగలేదు. చిన్న పిల్లలతో సహా వేలాది మంది సామాన్య ప్రజలు ఇజ్రాయిల్ సాగించిన వికృత యుద్ధ క్రీడకు బలయ్యారు. ఐక్యరాజ్యసమితి చేసిన అన్ని తీర్మానాలను, నిర్ణయాలను ఇజ్రాయిల్ తుంగలో తొక్కింది. రష్యా, ఉక్రెయిన్ ల మధ్య జరుగుతున్న పరస్పర దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. ప్రపంచంలోని పలు దేశాలను రాజకీయంగా, ఆర్థికంగా బెదిరిస్తూ, అనేక దేశాలకు ఆయుధాలను ఒక ప్రక్క అమ్ముతూ, మరో వైపు శాంతి వచనాలను ట్రంప్ వల్లె వేయడం హాస్యాస్పదంగా మారింది. పైగా 2025 నోబెల్ శాంతి బహుమతిని ఆయన ఆశించడం మరో వైపరీత్యం.

మన దేశ పరిస్థితులను నిశితంగా పరిశీలిద్దాం. మన ప్రజాస్వామ్య వ్యవస్థ, విశిష్టమైన రాజ్యాంగ సూత్రాలు ప్రమాదంలో పడ్డాయని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. లౌకికవాదం, సమాఖ్య వ్యవస్థ, సామాజిక న్యాయం, ఆర్థిక సుస్థిరత, రాజకీయ విలువలు వంటి పలు అంశాల్లో మన సమాజం పెను సవాళ్లను ఎదుర్కుంటోంది. న్యాయ వ్యవస్థ, ఎన్నికల కమీషన్ వంటి రాజ్యాంగ వ్యవస్థల విశ్వసనీయతపై ప్రజల్లో అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి.

జిడిపి వృద్ధిరేటులో ప్రపంచంలో నాల్గవ స్థానానికి చేరుకున్నామని మన ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేస్తోంది. దీన్ని సానుకూల అంశంగానే పరిగణిద్దాం. అయితే అదే సమయంలో దేశ ప్రజల కొనుగోలు శక్తి, వారి సగటు ఆదాయం వంటి అంశాల్లో ప్రపంచంలో మనం ఎంతో దూరంలో ఉన్నాం. దేశంలో 10 శాతం మంది సంపన్నుల వద్ద మొత్తం సంపదలో 65 శాతం ప్రోగుపడిందని ఇటీవలి నివేదికలు స్పష్టం చేశాయి. దేశ సంపద ఒక ప్రక్కన పెరుగుతుండగా, మరో ప్రక్కన కోట్ల మంది సామాన్యుల ఆదాయాల్లో మాత్రం వృద్ధి లేక ఆర్థిక అంతరాలు అత్యధికంగా ఉన్న దేశంగా భారత్ నిలిచింది. దేశ ప్రజల మౌలిక సమస్యలకు సరైన పరిష్కారాలు నేటికీ లభించలేదు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా ముమ్మర ప్రచారం జరుగుతోంది. అందుకు తగిన నిర్దిష్ట ప్రణాళిక ఏదీ తయారు కాలేదు.

దేశంలో ఉపాధి కొరత తీవ్ర స్థాయికి చేరుకుంది. యువతకు ఉద్యోగాలు లేవు. మహాత్మాగాంధీ పేరుతో తీసుకు వచ్చిన గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఇప్పుడు ఒక ప్రభుత్వ పథకంగా మార్చేశారు. ఈ చర్య గ్రామీణ పేదరికంపై దాడి చేయడమే. పైగా ఈ పథకం అమలుకయ్యే మొత్తం ఖర్చులో ఇప్పుడున్న 10శాతం నుండి 40 శాతం వరకు రాష్ట్రాలు భరించాలి. సాఫ్టవేర్ రంగంలో కూడా ఉద్యోగాలు పోతున్నాయి. మన దేశ కరెన్సీ రూపాయి విలువ చరిత్రలో ఎన్నడూ లేని స్థాయికి పతనమైంది. నిత్యావసర సరుకుల ధరలు అధికంగా ఉన్నాయి. ఒక ప్రక్క తీవ్ర స్థాయిలో ఆర్థిక అసమానతలు నెలకొనగా, మరోపక్క అదానీ, అంబానీ వంటి బడా కార్పొరేట్ల ఆస్తులు భారీగా పెరిగి పోయాయి. విద్యా, వైద్యం రంగాల్లో దిగజారిన ప్రమాణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. కార్మికుల హక్కులకు ప్రాణం పోసిన 29 కార్మిక చట్టాలను ఏకపక్షంగా రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ అమలు కోసం నోటిఫికేషన్ తెచ్చారు. మహిళా కార్మికులు రాత్రి వేళల్లో పని చేసేలా చట్టాలను మార్చారు.అనేక ప్రాంతాల్లో మహిళలకు రక్షణ లేకుండా పోయింది. ఉన్నావో నిందితుడు కుల్దీప్ సెంగార్ కు విధించిన యావజ్జీవ శిక్షను సస్పెండ్ చేసి ఢిల్లీ హైకోర్టు అతనికి బెయిల్ మంజూరు చేయడం దేశాన్ని నివ్వెరపాటుకు గురి చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఆ బెయిల్ రద్దు అయ్యింది. సమాజంలో మహిళల అభ్యున్నతికి, వారి రక్షణకు ఇలా ఎన్నో సమస్యలు, సవాళ్లు ఎదురవుతూనే ఉన్నాయి.

దేశ ఆర్థిక స్వావలంబనలో భాగంగా ఏర్పడ్డ పలు ప్రభుత్వ రంగ సంస్థలను ఇప్పటికే నిర్వీర్యం చేశారు. బహుళజాతి కంపెనీలు, దేశీయ కార్పొరేట్ల ప్రయోజనాల కోసం వారి ముందు మన ప్రభుత్వ ప్రభుత్వాలు అడ్డగోలుగా మోకరిల్లడం చూస్తున్నాం. ప్రైవేట్ విమానయాన సంస్థ ఇండిగో అసమర్థత, నిస్సహాయత వేలాదిమంది ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశాయి. ప్రభుత్వ పెద్దలు ఒక ప్రక్క స్వదేశీ పల్లవి పాడుతుండగా, మరో ప్రక్క బీమా రంగంలో 100 శాతం విదేశీ పెట్టుబడులను అనుమతిస్తూ బీమా చట్టాలలో తలపెట్టిన మార్పులను పార్లమెంటు ఆమోదించడం చూస్తే, ప్రజల్ని తీవ్ర గందరగోళంలోకి నెట్టి తాము అనుకున్న విధానాలను ఖచ్చితంగా అమలు చేయాలనే ప్రభుత్వ వ్యూహం ఉన్నట్లు స్పష్టంగా అర్థమవుతోంది.




దేశంలో అనేక ప్రాంతాల్లో నెలకొన్న పర్యావరణ విధ్వంసం ఆందోళన కలిగిస్తోంది. ఫలితంగా జీవ సమతుల్యత, ప్రజారోగ్యం, మానవ మనుగడకు ప్రమాదాలు ఎదురవుతున్నాయి.

ఈ నేపథ్యంలో ప్రజల మౌలిక సమస్యలపై విశ్లేషణాత్మక చర్చలు జరగాలి. వాటికి పరిష్కారాలు వెతకాలి. ఇటువంటివి జరగాల్సిన కాలంలో మత ప్రాతిపదికన సమాజాన్ని విడగొట్టాలనే ఆలోచనలు, విషపూరిత ప్రచారం మరింత ఉధృతమవుతున్నాయి. దేశ చరిత్రపై ఎటువంటి అవగాహన లేకుండా, వందేమాతరం గీతంపై పార్లమెంటులో జరిగిన అనవసర చర్చలు, అవాస్తవ ప్రసంగాలు దీనికి ఒక తార్కాణం.

దేశ విశాల, విస్తృత ప్రయోజనాల కోసం హానికరమైన ఈ ప్రయత్నాలకు నూతన సంవత్సరంలో అడ్డుకట్టపడాల్సిన అవసరం ఉంది. దేశ సమైక్యత వెల్లివిరిసేలా అందరూ కృషి చేయాలి. కోట్లాది మంది ప్రజల న్యాయమైన ఆకాంక్షలకు ఆచరణ రూపం ఇవ్వాలి. ఉపాధి రహిత అభివృద్ధి, ఆర్థిక వ్యత్యాసాల వంటి మౌలిక సమస్యలకు ఇప్పటికైనా సరైన సమాధానాలు, అంటే ఆచరణీయమైన పరిష్కారాలు, ప్రత్యామ్నాయ విధానాలను రూపొందించాలి. వాటి అమలు కోసం ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలి. కీలకమైన ఈ కృషిలో ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, అభ్యుదయవాదులు, సామాజిక వేత్తలు ముఖ్య భూమిక పోషించాలి.

## లౌకికరాజ్యంలో ఈ జండాలు ఎగరెయ్యటం ఎమిటి?

మన నాయకుల తీరుచూస్తుంటే మనది సెక్యులర్ దేశమా లేక హిందూదేశమా అన్న అనుమానంవస్తుంది .నిన్న మనదేశ రక్షణశాఖామంత్రి అయోధ్యరామాలయంలో ద్వాదశి కార్యక్రమములో భాగంగా , అన్నపూర్ణాలయంపై కాషాయజండా ఎగురవేశాడు . రాజ్యంగము అంటేఏమిటొ రక్షణమంత్రికి తెలియదా !ఒకనెలక్రితం దేశప్రధాని అదేరామాలయంపై కాషాయజెండా ఎగరేసాడు. ఈమధ్య గోవాలో 75 అడుగుల రామునివిగ్రహాన్ని ఆవిష్కరించాడు ప్రధాని మోడీ.మొన్న మనముఖ్యమంత్రి చంద్రబాబుగారు అయోధ్యరామాలయాన్ని దర్శించి జన్మ ధన్యమైనట్లు మాట్లాడాడు.నిన్న ఉపముఖ్యమంత్రి ఎదో రాష్ట్రంపోయి (తెలంగాణా ) హనుమాన్ విగ్రహానికి ప్రణమిల్లాడు .ఉపముఖ్యమంత్రి మాట్లడితే సనాతనాన్ని రక్షిం చటానికే నేనుపుట్టాను అన్నట్లుమాట్లాడతాడు.ఒకసారేమో నేనునాస్తి కుడిని అంటాడు. ఇంకొకసారి నెను హనుమానభక్తుడిని అంటాడు. అర్థంకావటంలేదు. ఇలాంటివాళ్లను అర్ధంచేసుకోవడంకష్టం. మనకురాజ్యాంగముంది.. .దానిప్రకారం పాలనచేయాలి అన్న జ్ఞానం ఉందా లేదా అనుమా నంవస్తుంది .2001 లో అపుడు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు గారు మూఢనమ్మకాలను జన్మభూమిలో చేరుస్తానన్నాడు. .మరి ఇపుడు ఆమాటలు ఎమైనాయి ?అందరు మనది సెక్యులర్ దేశం అన్న విషయాన్ని మరచిపోయారు. దేవుడు ..మతము వ్యక్తిగతంగాఉంచుకొవాలి. పాలనలో మతపరమైన ఆచారాలు పాటించకూడదు. మరి ప్రధానిమొదలుకొని అంతా రామనామజపం చేస్తున్నారు .అనుకునేమో కేంద్రంలో ఏదోపదకానికి మహాత్మాగాంధీ పేరు తొలగించి జీరాంజీ అనేపేరు తగిలించారు. మతం ముదిరిరే ఎమవుతుందో పక్కనేగల పాకిస్తాన్ , బంగళా దేశాలనుచూసి అయినా గుణపాఠము నేర్చుకోవాలి.సెక్యులర్ ఆలోచనలను పాటించాలి. అర్టికల్ 51 ఏ () ప్రకారం ప్రశ్నించేతత్వం పెంచాలి.మనరాష్ట్రముఖ్యమంత్రిగారు చాగంటిని , నీళ్ళరాజు మంతెన లాంటి చాదస్తులను సలహాదారులుగా పెట్టుకుంటే ఇలానేఉంటది.

నార్నె వెంకట
: 92906 17819

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## న్యాయం,అన్యాయం అంతా అన్వయం లోనే

ఢిల్లీ హైకోర్టు తన తీర్పు లో ఒక చట్టం లోని సెక్షన్‌ని అన్వయించే విధానం వల్ల సహజ న్యాయాన్ని సందిగ్ధత లోకి నెట్టింది.అయితే సుప్రీం కోర్టు దాన్ని సరిదిద్ది న్యాయ వ్యవస్థ పట్ల నమ్మకాన్ని నిలబెట్టింది.2017లో ఉత్తర ప్రదేశ్,ఉన్నావ్ లో ఒక మైనర్ బాలికపై అప్పటి శాసన సభ్యుడు, సెంగార్ అత్యాచారం చేశాడు.అంతేగాక ఆ బాలిక తండ్రి ని హత్య చేయించాడు.కుటుంబ సభ్యులపై దాడి,బెదిరింపులు కొనసాగాయి.అయినా ఆ బాలిక తట్టుకుని,ధైర్యంగా నిలబడి న్యాయ పోరాటం చేస్తూ వస్తోంది.సుప్రీం కోర్టు ఆ రాష్ట్రంలో అయితే ముద్దాయి ప్రభావితం చేస్తాడన్న ఉద్దేశ్యంతో కేసు ని ఢిల్లీ పరిధిలోకి మార్చింది.బాలిక పై అత్యాచారం,ఆమె తండ్రి హత్య..ఈ రెండు కేసుల్లో నేర నిరూపణ జరిగి ట్రయిల్ కోర్టు తీర్పు మేరకు జైలు శిక్షలో ఉన్నాడు.ముద్దాయి హై కోర్టు కి అప్పీల్ చేయగా ఆ కోర్టు యావజ్జీవ శిక్షను తగ్గిస్తూ,బెయిల్ మంజూరు చేసింది.అలా చెయ్యడానికి చెప్పిన ప్రాతిపదిక ఏమంటే క్రింది కోర్టు విధించిన సెక్షన్ ప్రకారం ఆయన పబ్లిక్ సర్వెంట్ అయి ఉండాలని.కానీ చట్టంలో ఎమ్మెల్యే ఆ కేటగిరీ కిందికి వస్తున్నట్లు స్పష్టంగా లేదని.అక్కడ హీనమైన నేరం జరిగింది.అతడు నేరస్తుడని నిరూపితమైంది.కానీ సెక్షన్ లో నిర్వచనంపై సందిగ్ధత అంటూ సాంకేతిక విషయంపై ఆధారపడి తీర్పు వచ్చింది.ఈ తీర్పుపై సర్వత్రా ఆందోళన వ్యక్తమైంది.బాధిత కు న్యాయం, రక్షణ అంశాలు ప్రశ్నార్థకమయ్యాయి.

ఈ కేసుపై సిబిఐ సుప్రీంకోర్టు కి అప్పీల్ చేసింది.సుప్రీం కోర్టు, ఢిల్లీ హై కోర్టు తీర్పు పై స్టే ఇచ్చింది.అంటే బెయిల్ ఇవ్వరాదని, యావజ్జీవ కారాగార శిక్ష అమల్లో ఉంటుందని. ఆ తరహా నేరం చేస్తే సంబంధిత సెక్షన్ ప్రకారం చిన్నపాటి ఉద్యోగి కి ఎలాంటి శిక్ష పడుతుందో, అలాగే ఒక శాసన సభ ను శాసించే బలవంతుడైన నేత కు పడాల్సిందే కదా అని చెప్పింది.ఒక హీనమైన నేరం లో నేరస్తుడికి శిక్ష కఠినంగా ఉండాలి.సత్వరం ప్రక్రియ పూర్తి కావాలి. సాంకేతిక అంశాలు,అస్పష్టతలు చొరబడి శిక్షలు పలుచన కారాదు.అప్పుడే బాధితులకు ఊరట.నేరస్తులకు భయం ఉంటాయి.ఆ దిశగా న్యాయ పాలిక బలోపేతం కావలసి ఉంది.

డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ. 9440836931.

# బిజినెస్

## తలసేమియా నివారణలో కీలకమైన విజయం



హైదరాబాద్: ఆరోగ్య సంరక్షణ రంగంలో ఒక ముఖ్యమైన విజయంతో నూతన సంవత్సరాన్ని ప్రారంభిస్తూ, జన్యు రక్త రుగ్మతలను నిర్మూలించడానికి తాము చేస్తున్న నిరంతర ప్రయత్నాలలో ఒక ప్రధాన మైలురాయిని సాధించినట్లు తలసేమియా & సికిల్ సెల్ సొసైటీ వెల్లడించింది.మే 2025 మరియు జనవరి 1, 2026 మధ్య, కమలా హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్‌లో 54 ప్రినాటల్ డయాగ్నసిస్ పరీక్షలను టిఎస్‌సిఎస్ విజయవంతంగా నిర్వహించింది. తలసేమియా మరియు సికిల్ సెల్ అనీమియాకు సంబంధించి పిండం యొక్క స్థితిని అంచనా వేయడానికి ఈ పరీక్షలు చాలా కీలకమైనవి, తద్వారా ఈ తీవ్రమైన వ్యాధులతో బాధపడే పిల్లల జననాన్ని నివారించడానికి సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవచ్చు.ఈ విజయం నివారణ ఆరోగ్య సంరక్షణ , జన్యు పరీక్షల పట్ల సొసైటీ యొక్క నిరంతర నిబద్ధతను నొక్కి చెబుతుంది. ప్రతి విజయవంతమైన నిర్ధారణ ఈ రుగ్మతల వ్యాప్తిని జనాభాలో తగ్గించడానికి ఒక అడుగు ముందుకు వేసినట్లే.ఈ మైలురాయి 'తలసేమియా రహిత భారతదేశం' దిశగా తమ లక్ష్యంలో మరో ముఖ్యమైన ముందడుగు అని టిఎస్‌సిఎస్ ప్రతినిధులు పేర్కొన్నారు. అధునాతన రోగనిర్ధారణ సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా, అవగాహన మరియు నివారణలో టిఎస్‌సిఎస్ ముందుండి, తదుపరి తరానికి ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందిస్తోంది.

## హారర్-మిస్టరీ 'నాట్ ఆల్ మూవీస్ ఆర్ ది సేమ్

**డ్యూయల్' జనవరి 9న లయన్స్ గేట్ ప్లేలో**




"నాట్ ఆల్ మూవీస్ ఆర్ ది సేమ్: డ్యూయల్" అనే తెలుగు హారర్-మిస్టరీ సినిమా జనవరి 9 నుండి లయన్స్ గేట్ ప్లేలో ప్రత్యేకంగా స్ట్రీమింగ్ కానుంది. ఈ చిత్రం తెలుగు, తమిళం, హిందీ, మలయాళం మరియు కన్నడ భాషల్లో అందుబాటులో ఉంటుంది. ఒక గ్రామంలో మత్స్యకారుడికి దొరికిన ఒక నగదు సంచి కారణంగా అతని జీవితం తిరగబడుతుంది. ఆ నగదు ఓ అరుదైన అద ృష్టంగా కనిపించినా, అది క్షణాల్లో భయానక శక్తిగా మారిపోతుంది, గ్రామం అల్లకల్లోలంలో మునిగిపోతుంది.

ఈ చిత్రంలో కథ మరియు ఉత్కంఠభరితమైన పరిణామాలు గ్రామీణ ప్రాంతంలోని మానవ సంబంధాలు, భయాలు మరియు వివిధ శక్తుల మధ్య ఉన్న సంబంధాన్ని అదుతేంగా ఆవిష్కరిస్తాయి. "డ్యూయల్" చిత్రానికి దర్శకుడు సురేష్ సాగిరాజు. ఆయన చెప్పినట్లుగా, ఈ చిత్రం కేవలం హారర్ కాదుబీ అది భావోద్వేగాలను, సమాంతర ప్రపంచాల అనుసంధానాన్ని, వ్యక్తిగత సంఘర్షణలను చూపిస్తుంది. ఈ చిత్రంలో మానవత్వం, బాధ్యత, జీవించాలనే తపన అతి క్లుప్తంగా రేఖించబడింది.ప్రధాన పాత్రలో నటించిన వల్లభ తేజ ఈ సినిమాకు సంబంధించిన అనుభూతి గురించి మాట్లాడుతూ, ఈ సినిమా యొక్క ఒరిజినాలిటీ తనను ఆకట్టుకుందని తెలిపారు. ఇది సైకలాజికల్ డ్రామా, సైన్స్ ఫిక్షన్ మరియు హారర్ అంశాలను ఒక ద ృశ్యంగా ఫ్యూజన్ చేసి, మరొక సమాంతర ప్రపంచంలో ఒక మనిషి యొక్క అస్తిత్వాన్ని చూపిస్తుంది. ఈ పాత్రలో అతను ఒక వ్యక్తిగా జీవితాన్ని తిరిగి ఎంపిక చేసుకుంటూ, అతని అంతర్గత భయాలను మరియు సంశయాలను అన్వేషిస్తుంది.సినిమాలోని విజువల్స్, వాతావరణం మరియు చుట్టూ జరిగే అనూహ్య పరిణామాలు ప్రేక్షకుల ఉత్కంఠను పెంచుతాయి. ప్రత్యేకంగా ఈ చిత్రం యొక్క హెంటింగ్ విజువల్స్, షాకింగ్ ట్విస్టులు హారర్ జానర్ అభిమానులకు మరింత ఆకర్షణీయంగా ఉంటాయి. "డ్యూయల్" టేక్నికల్, ఎమోషనల్ మరియు సైకలాజికల్ అంశాలను హారర్ జానర్‌తో మిళితంగా ప్రపంచంలో చూపిస్తుంది, ఇది అన్ని రకాల ప్రేక్షకులకూ తప్పకుండా ఆసక్తిని కలిగిస్తుంది.

## వచ్చే ఐపీఓల గురించి సమాచారం




ఈ రోజు నుండి వచ్చే ఐపీఓల వివరాలు ఇప్పుడు చాలా ఆసక్తికరంగా మారుతున్నాయి. ఇపిఒ అనేది ఒక కంపెనీ తమ షేరు మార్కెట్లోకి ప్రవేశ పెట్టడానికి తీసుకునే నిర్ణయం. ఈ మార్గం ద్వారా కంపెనీలు వాటి వ్యాపార వృద్ధి కోసం పబ్లిక్ నుండి నిధులు సమీకరిస్తాయి. ఈ ప్రస్తుత ఐపీఓలు మార్కెట్లో మంచి సంచలనం సృష్టించనున్నాయి, ముఖ్యంగా విభిన్న రంగాల్లో దరఖాస్తు చేసుకున్న కంపెనీల పట్ల ఆసక్తి పెరిగింది. ఈ ఐపీఓల ద్వారా చిన్న పెట్టుబడిదారులు కూడా పెద్ద సంస్థలలో వాటా తీసుకోవడం సాధ్యం అవుతుంది. సమీప కాలంలో, వచ్చే ఐపీఓలలో కొన్ని స్టాక్ మార్కెట్లో పెద్ద అంచనాలు అందుకుంటున్నాయి. వాటి మధ్య, టెక్నాలజీ, ఫార్మస్యూటికల్స్ మరియు పర్యాటక రంగాలు ముఖ్యమైన స్థానాలను కైవసం చేసుకున్నాయి. వీటిలో దాదాపు అన్ని సంస్థలు వినూత్న ఉత్పత్తులు మరియు సేవలతో మార్కెట్లోకి అడుగుపెడుతున్నాయి. కంపెనీలకు సంబంధించిన ఆర్థిక స్థితి, వాటి వ్యాపార మోడళ్ల పరంగా ప్రజలలో ఆసక్తి పెరిగింది. వచ్చే ఐపీఓలు భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో పెట్టుబడులు పెట్టే మంచి అవకాశం కావచ్చు.

ఈ ఐపీఓలు ఇతర పెట్టుబడుల మార్గాలు చూసి పెట్టుబడిదారులకు మంచి లాభం తెచ్చే అవకాశం కల్పిస్తాయని అనుకోవచ్చు. పెద్ద కంపెనీల షేర్లు కొనుగోలు చేసే అవకాశం ఇవ్వడం, వాటి పైన పెట్టుబడులు పెడుతూ మంచి రిటర్న్ పొందే అవకాశం కల్పిస్తుంది. అయితే, పెట్టుబడిదారులు కూడా కొన్ని ప్రాథమిక వాదనలను గమనించాల్సిన అవసరం ఉంది. పెట్టుబడులకు ముందుగా ఈ ఐపీఓల మూల్యాంకనం, కంపెనీల నాణ్యతను పరిశీలించడం చాలా అవసరం.

ఇప్పటికే ఇటీవల ప్రవేశించిన ఐపీఓలు మార్కెట్లో జోష్ పెంచుతున్నాయి. అవి పెట్టుబడిదారులను ఆకర్షించడంలో విజయం సాధించాయి. ఈ తరహా ఐపీఓలు భవిష్యత్తులో మరింత పెద్ద విజయాలను సాధించగలుగుతాయని నమ్మకం వ్యక్తమవుతుంది. అయితే, అప్పట్లో వచ్చిన ఐపీఓలు వెనుకబడిపోయిన సందర్భాలు కూడా ఉన్నాయి, అలాంటివి ఉండటం ఆందోళన కలిగించవచ్చు. ఈ ఇపిఒల ద్వారా ఆర్థిక వికసనానికి మంచి బలాన్ని ఇవ్వగలుగుతాయి, కానీ మార్కెట్ పరిశీలన కూడా అవసరం.

ఈ రోజు నుండి వచ్చే ఐపీఓలలో కొన్ని కంపెనీలు ఉత్పత్తి, సేవా రంగాల్లో బాగా అభివృద్ధి సాధించిన సంస్థలు కావచ్చు. వీటి ద్వారా కొన్ని కొత్త ఇన్నోవేటివ్ ఆలోచనలు మార్కెట్లో ప్రవేశిస్తాయి. ఇప్పుడు మార్కెట్‌పై మరింత ప్రభావం చూపే పెద్ద కంపెనీల ఇపిఒలు పోటీల్లో ఉన్నాయని చెప్పవచ్చు. ఇందులో టెక్నాలజీ రంగం, ఇ-కామర్స్ రంగం మరియు హెల్త్ కేర్ రంగంలోని ఐపీఓలు ముఖ్యంగా ఉన్నాయి.అంతేకాక, ఈ ఐపీఓలు మార్కెట్ పరిస్థితులను ఆధారపడి తమ ప్రదర్శనను మార్చుకోవచ్చు. పెట్టుబడులు చేసే ముందు కంపెనీల ఆర్థిక పరిస్థితులు, మార్కెట్ ట్రెండ్‌ను విశ్లేషించడం చాలా ముఖ్యం. కొంతమంది పరిశీలకులు ఈ కొత్త ఐపీఓలను వ్యతిరేకిస్తున్నా, చాలామంది మాత్రం ఈ మార్గాన్ని అనుసరించడంలో ఆసక్తి చూపుతున్నారు.గత వారపు ఐపీఓల సరసన గత వారం వచ్చిన ఐపీఓలు ఆశించిన అంచనాలను అందుకోలేకపోయాయి. కొన్ని కంపెనీల షేరు ధరలు నిరుత్సాహకరంగా మారాయి. అయితే, ఈ ఐపీఓలలో కొన్ని నష్టాలను తగ్గించుకోవడం లేదా మంచి మార్కెట్ అంచనాలు పొందడం సాధ్యమైంది.

## గత కొన్ని రోజుల స్టాక్ మార్కెట్ విశ్లేషణ



గత కొన్ని రోజులుగా భారత స్టాక్ మార్కెట్ స్వల్ప లాభాలను నమోదు చేస్తూ, కొన్ని డౌన్స్విట్స్ కూడా చూస్తోంది. ప్రధానంగా, ఆర్థిక ఫలితాల ప్రభావం, ప్రపంచ ఆర్థిక పరిస్థితులు మరియు గ్లోబల్ మార్కెట్ ధోరణి భారత మార్కెట్లో ముఖ్యమైన అంశాలుగా నిలిచాయి. కొన్ని సంస్థలు తమ త్రైమాసిక ఫలితాలను ప్రకటించిన తర్వాత, వాటి వాటాలు పెరిగాయి, కానీ పలు ఇతర రంగాలలో అవి గరిష్ట స్థాయిలను సాధించలేకపోయాయి. ముఖ్యంగా, ఐటి, ఫార్మా, బ్యాంకింగ్ రంగాలు ఈ కాలంలో ప్రత్యేకంగా గమనించదగిన వ ృద్ధిని కనపర్చాయి.

అయితే, పలు ఇన్వెస్టర్లు దేశీయ రాజకీయ పరిణామాలు మరియు ప్రపంచ అంతర్గత పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అమెరికా, యూరప్, చైనాతో సంబంధిత ఆర్థిక నెగిటివ్ పరిణామాలు భారత మార్కెట్‌పై కూడా ప్రభావం చూపించాయి. దీనితో, కొన్ని రంగాలలో అమ్మకాల ఒత్తిడి పెరిగింది. అలాగే, చమురు ధరల పెరుగుదల కూడా మార్కెట్లో కొంత అప్రమత్తతను తీసుకొచ్చింది.

మరోవైపు, స్టాక్ మార్కెట్‌లో మంచి లాభాలే కాకుండా, జాగ్రత్తగా వాణిజ్య నిర్ణయాలు తీసుకునే అవకాశాలు కూడా ఉన్నాయని విశ్లేషకులు పేర్కొన్నారు. మార్కెట్ గడిచిన కొన్ని రోజులలో స్వల్ప మార్పులతో ముగిసినప్పటికీ, లాంగ్-టర్మ్ ఇన్వెస్టర్లు ఇప్పటికీ విశ్వాసంతో ఉన్నారు. ట్రేడింగ్ ప్రారంభం నుండి ముగింపు వరకు మార్పులు వస్తుండటంతో, చాలా ఇన్వెస్టర్లు ప్రాఫిట్స్ చేయడంలో విజయం సాధించారు.

ఇప్పటి మార్కెట్ పరిస్థితులపై అభిప్రాయాలు మిశ్రమంగా ఉన్నాయి. పలు అంతర్జాతీయ స్టాక్ ఇండెక్స్‌లు కూడా వ ృద్ధి లేదా అవనతిలో ఉన్నప్పుడు, భారత మార్కెట్ దీని ప్రభావాన్ని అంగీకరిస్తున్నట్లుగా కనిపించింది. ఇక, వచ్చే సోమవారం మార్కెట్ ప్రారంభం ఎలా ఉండబోతుందో అన్నది ముఖ్యమైన ప్రశ్నగా ఉంది. కొన్ని నివేదికలు, ముఖ్యంగా రిటైల్, ఆటో, డిఫెన్స్ రంగాలు ఈ వారం క్రమంగా పెరిగాయి, అయితే వచ్చే వారంలో వాటి ఆవిరావేం కొనసాగుతుందా అన్నది అందరినీ ఆసక్తిగా ఉంచింది.

మొత్తం మీద, వచ్చే సోమవారం భారత స్టాక్ మార్కెట్ ఉత్సాహంగా ప్రారంభమయ్యే అవకాశం ఉంది, కానీ జాగ్రత్తగా ఉండటమే మంచిది. ముఖ్యంగా, అమెరికా, యూరోపియన్ మార్కెట్ల ఫలితాలపై మన మార్కెట్ ప్రభావితం అవుతుంది. అటువంటి ప్రతికూల ప్రభావాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు, వివిధ రంగాలపై పటిష్టమైన సమీక్ష అవసరం. మరొకటిగా, కోవిడ్-19, అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులు, మరియు భారతీయ ఆర్థిక పనితీరు గురించి మరిన్ని క్లారిటీ వచ్చే వారంలో మార్కెట్ పరిస్థితులను ప్రభావితం చేయగలవు.

ఇలాంటి చలనాల మధ్య, ట్రేడర్లు మరియు ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను జాగ్రత్తగా ప్లాన్ చేయడం అవసరం. మొత్తం మార్కెట్ పై సరైన అంచనా వేయడం కోసం ఈ వారం జరిగిన మార్పులను కూడా అధ్యయనం చేయాలి. సోమవారం ట్రేడింగ్ ప్రారంభం నుండి ఎటువంటి ప్రతికూల సంకేతాలు వస్తే, ముందు జాగ్రత్తలు తీసుకోవడం ఉత్తమం.

## కోటక్ సెక్యూరిటీస్‌లో సాంకేతిక లోపం: 40 కోట్లు ఖాతాలో

2022లో కోటక్ సెక్యూరిటీస్‌లో సాంకేతిక లోపం కారణంగా ఒక ట్రేడర్ ఖాతాలో రూ.40 కోట్లు జమయ్యాయి. ఈ తప్పిదాన్ని గుర్తించిన కోటక్ సంస్థ, ఆ డబ్బును తిరిగి తీసుకోవాలని కోరింది. అయితే, ఆ డబ్బుతో ట్రేడర్ స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెట్టడంతో 20 నిమిషాల్లో 1.75 కోట్ల లాభం వచ్చి పోయింది. ఇది కోటక్ సెక్యూరిటీస్‌కు ఊహించని పరిణామాన్ని కలిగించింది.

ఈ వ్యవహారం కోర్టు దాకా వెళ్లింది. కోటక్ సంస్థ, ఆ 1.75 కోట్ల లాభాన్ని కూడా తమకు ఇవ్వాలని డిమాండ్ చేసింది. అయితే, ట్రేడర్ దీనికి అంగీకరించకపోవడంతో ఇరువర్గాలు బాంబే హైకోర్టును ఆశ్రయించాయి. కోర్టు విచారణ చేపట్టింది, మరియు ఇది అంతటా వైరల్‌గా మారింది.

న్యాయస్థానం ఈ కేసును పరిశీలించిన తర్వాత, ట్రేడర్ స్థితిని ఆత్మసాత్ చేస్తూ, కోటక్ సెక్యూరిటీస్ నుండి వచ్చిన డబ్బుతో సంపాదించిన లాభం పూర్తిగా ట్రేడర్‌కి చెందుతుందని తీర్పును ఇచ్చింది. కోర్టు పేర్కొన్నది, ట్రేడర్ స్వంత రిస్క్ మీద స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెట్టినందున, లాభం కూడా అతడికే ఉంటుంది.

అలాగే, కోటక్ సెక్యూరిటీస్ పైగా ట్రేడర్ సంపాదించిన 1.75 కోట్ల లాభాన్ని తిరిగి ఇవ్వాలని కోరడం అన్యాయంగా భావించింది. ట్రేడర్ ధృడంగా తన లాభాన్ని ఇవ్వనివ్వడం లేదని కోటక్ కూడా స్పష్టం చేసింది. ఈ కేసులో, కోటక్ సెక్యూరిటీస్ 50 లక్షల ఆఫర్‌ను కూడా ఇచ్చింది, కానీ ట్రేడర్ ఆ ఆఫర్‌ను తిరస్కరించాడు.

బాంబే హైకోర్టు ఈ కేసుపై ఫిబ్రవరి 4న తదుపరి విచారణకు సమయం నిర్ణయించింది. ఈ కేసు లోపల సాంకేతిక లోపం వల్ల జరిగిన లాభం యొక్క చట్టపరమైన అంశాలను సరిగా అర్థం చేసుకోవడం ద్వారా మరింత వివరణ అవసరం అవుతుంది.

ఈ కేసు మరింత ఆసక్తికరంగా మారింది, ఎందుకంటే కోటక్ సెక్యూరిటీస్ ఫిర్యాదు చేసిన సమయంలో, ట్రేడర్ ఆ 40 కోట్లను తిరిగి ఇచ్చినా, ఆ డబ్బుతో ఆర్జించిన లాభాన్ని కూడా తిరిగి ఇవ్వాలని కోటక్ డిమాండ్ చేసింది. ట్రేడర్ ఈ అభ్యర్థనను తిరస్కరించాడు, ఎందుకంటే అతను ఆ డబ్బుతో పెట్టుబడులు పెట్టి లాభం పొందాడు. కోటక్ సెక్యూరిటీస్ తన తప్పిదం వల్ల ఈ డబ్బు అకస్మాత్తుగా ట్రేడర్ ఖాతాలోకి వెళ్లిందని గుర్తించడంతో, సంస్థకు ఎలాంటి నష్టం కలగలేదని కోర్టు స్పష్టం చేసింది.

న్యాయస్థానం ఈ లాభాన్ని ట్రేడర్‌కు సరైనదిగా కేటాయించింది, ఎందుకంటే అతడు సొంతంగా రిస్క్ తీసుకుని పెట్టుబడులు పెట్టాడు. కోటక్ సెక్యూరిటీస్ ఈ లాభాన్ని తమదిగా స్వీకరించడానికి అంగీకరించకపోవడంతో, కోర్టు నిర్ణయం మరింత ప్రతికూలంగా మారింది. కోటక్ సంస్థ ఈ రీతిన జరిపిన కేసులో తమ అధికారం, అధిక వసతుల లాభం గూర్చి ఆలోచించింది, కానీ న్యాయస్థానం ట్రేడర్‌కి లాభం అనుమతించింది. ఫిబ్రవరి 4న కేసు తదుపరి విచారణ జరగనుంది, ఈ సమయంలో కోర్టు తిరిగి ఈ అంశంపై మరింత నిర్ణయాలు తీసుకుంటుంది. కోటక్ సెక్యూరిటీస్‌కు చెందిన సాంకేతిక లోపం వల్ల ఏర్పడిన ఈ పరిణామం, భవిష్యత్తులో బ్యాంకుల మధ్య ఈ తరహా వివాదాలు మరింత బహిరంగంగా మారవచ్చు.

## బ్లూ కాలర్‌ను గోల్డ్ కాలర్‌గా మార్చే ఏఐ

**యువతను తీర్చిదిద్దేందుకే తెలంగాణ యంగ్ ఇండియా వర్సిటీ**



మహీంద్రా గ్రూప్ ఉద్యోగులకు ఆనంద్ మహీంద్రా మ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) బ్లూ కాలర్ పనులను గోల్డ్ కాలర్ పనులుగా మార్చగలదని మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా అన్నారు. కొత్త టెక్నాలజీని ఎప్పటికప్పుడు నేర్చుకునే నిపుణులకు మార్కెట్‌లో తగిన మూల్యం లభించి తీరుతుందని ఆయన తెలిపారు. ఒకవేళ ఇలాంటి నిపుణులకు వైట్ కాలర్ పనులు చేసే వాళ్ల కంటే తక్కువ విలువ లభిస్తుంటే, ఏఐ టెక్నాలజీని నేర్చుకొని జీవితాన్ని మార్చుకోవాలని సూచించారు. బుధవారం రోజు మహీంద్రా గ్రూప్ ఉద్యోగులకు నూతన సంవత్సరం-2026 శుభాకాంక్షలు తెలుపుతూ విడుదల చేసిన సందేశంలో ఈ అంశాలను ఆనంద్ మహీంద్రా ప్రస్తావించారు. ఏఐ వల్ల ఉద్యోగాలు కోల్పోతారనే, ఉద్యోగాలు తగ్గుతాయనే ఆందోళనలు, భయాలతో తాను ఏకీభవించనని ఆయన స్పష్టం చేశారు. ఏఐ అనేది ఉత్ప్రేరకంగా పనిచేసి నిపుణుల ప్రాక్టికల్ నైపుణ్యాలకు మార్కెట్‌లో విలువను పెంచుతుందన్నారు. వృత్తి నిపుణుల ఆదాయాల్లో వృద్ధికి, జీవితాల్లో ఔన్నత్యాలకు ఏఐ విప్లవం బాటలు వేస్తుందని ఆనంద్ మహీంద్రా ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఏఐను ముప్పుగా పరిగణించలేం

పారిశ్రామిక రంగాన్ని ఏఐ టెక్నాలజీ కొత్త పుంతలు తొక్కిస్తోంది. వివిధ వృత్తులు చేసే నిపుణులు, టెక్ నిపుణులకు దీర్ఘకాలంలో ఇది ఎంతో దోహదకరంగా ఉంటుంది. అందుకే ఏఐను ముప్పుగా పరిగణించలేం. ఆఫీసులు, పరిశ్రమల్లో జరిగే చిన్నచిన్న, సర్వసాధారణ పనులను ఏఐ చేపడుతుంది. ఏఐ టెక్నాలజీ నిర్వహణలో నైపుణ్యాలను సాధించే వారికి మార్కెట్‌లో విలువ ఏర్పడుతుంది. దీనివల్ల నిర్మాణ, తయారీ, నిర్వహణ రంగాల్లో బ్లూకాలర్ పనులు చేసే నిపుణులు కొత్త ఎత్తులకు చేరుతారు. ఏఐ చలువతో వారి పని మరింత ఈజీగా, ప్రొఫెషనల్‌గా, స్మార్ట్‌గా మారిపోతుంది. టెక్నీషియన్లు, మెకానిక్‌లు, యంత్రాల మరమ్మతులు చేసేవారు ఏఐ డిజిటల్ టూల్స్‌పై అవగాహన పెంచుకుంటే, వారి కెరీర్‌కు బంగారు బాటలు పడతాయి. బ్లూకాలర్ పని కాస్తా గోల్డ్ కాలర్ పనిగా పరిణతిని సాధిస్తుంది. ఏఐ అందించే అత్యంత కచ్చితత్వపు డాటా ఈ నిపుణుల పనితనాన్ని మరింత సానబడుతుంది' అని మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా పేర్కొన్నారు.

తెలంగాణ యంగ్ ఇండియా వర్సిటీ అందుకోసమేఈ జీవితపు వాస్తవిక యంత్రాంగాన్ని నిర్మించి, కళాత్మకంగా మలిచి, మరమ్మతులు చేసి, నిర్వహించే మనుషులను మనం నిత్యం గుర్తిస్తూనే ఉంటాం. ఈవిషయంపై మీతో మాట్లాడుతున్నందుకు నాకు చాలా గర్వంగా ఉంది. ఇటీవలే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ నిర్వాహక మండలి ఛైర్మన్ పదవిని నేను స్వీకరించాను. భారత యువతను వృత్తి నైపుణ్యం కలిగినప్రపంచ స్థాయి హైటెక్ నిపుణులుగా తీర్చిదిద్దేందుకే ఆ వర్సిటీని ఏర్పాటు చేశారు. ఇదే విజన్‌కు మహీంద్రా గ్రూప్ కూడా కట్టుబడి ఉంది. దేశ ప్రజల్లో టెక్, వృత్తిపరమైన నైపుణ్యాలను పెంచడంపై మేం ఫోకస్ పెట్టాం. ఇందులో భాగంగా మహీంద్రా ట్రాక్టర్స్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్స్, మహీంద్రా ఫ్యూచర్ రెడీ ట్యాలెంట్ అకాడమీ వంటివి ఏర్పాటు చేశాం' అని ఆనంద్ మహీంద్రా వెల్లడించారు.

కొత్త ఏడాదిలో ఏం జరుగుతుందో అంచనా వేయలేం

కొత్త సంవత్సరంలో ప్రపంచంలో ఏం జరుగుతుందో మనం అంచనా వేయలేం. టెక్నాలజీ మరిన్ని కొత్త పుంతలు తొక్కొచ్చు. అంతర్జాతీయ సమీకరణాలు మారొచ్చు. ఈవిధమైన అనిశ్చితి అనేది మన శత్రువు కాదు. అదే మనం నిరూపించుకునేందుకు అనువైన వేదిక. అందుకోసం పదునైనా నైపుణ్యాలు, సామర్థ్యాలు, నిబద్ధతతో రెడీగా ఉండండి. వచ్చే తుఫానుకు దిశను చూపించడంతో మనం ఆగిపోం. వికాసం కోసం కొత్తకొత్త దారులను కనుగొంటాం. భవిష్యత్తును నిర్మించేందుకు రెడీ అయ్యే వాళ్లకే భవిష్యత్తు దొరుకుతుంది. మనమంతా కలిసి భవిష్యత్తును నిర్మిద్దాం అని ఆనంద్ మహీంద్రా తెలిపారు.

2025లో నాలుగు వ్యాపారాల్లో సక్సెస్ అయ్యాం

గడిచిపోతున్న 2025 సంవత్సరాన్నే తీసుకుంటే, ఇందులో మేం పలు విభాగాల్లో మార్కెట్ సారథిగా నిలిచాం. మార్కెట్ మా నుంచి ఇంకా ఏమేం ఆశిస్తోందో గుర్తించాం. ఎస్‌యూవీ వాహనాలు, వ్యవసాయ పరికరాలు, ఎలక్ట్రిక్ త్రీవీలర్స్, మహీంద్రా ఫైనాన్స్ విభాగాల్లో సక్సెస్ అయ్యాం. ఏఐ విభాగంలో టెక్ మహీంద్రా రాటుదేలింది. మహీంద్రా గ్రూప్ బలమైన విశ్వసనీయతకు మారుపేరు. ఇప్పుడిది ఆధునికత, విశ్వాసం, భవిష్యత్ సన్నద్ధతతో ముందుకు దూసుకెళ్లేందుకు సమాయత్తం అయింది. ప్రత్యేకించి ఎలక్ట్రిక్ వాహనాల విభాగంలో మేం గణనీయమైన మార్పును తెచ్చాం. భారత్‌కు అవసరమైన రీతిలో ఎలక్ట్రిక్ వాహనాలను అందించే సామర్థ్యాన్ని మేం అందిపుచ్చుకున్నాం అని ఆనంద్ మహీంద్రా చెప్పారు.

## గిగ్ వర్కర్లు కనీసం 90రోజులు పనిచేయాల్సిందే

**గిగ్ వర్కర్ల నిబంధనలపై కేంద్రం ముసాయిదా**




గిగ్ వర్కర్లు ఒక ఏడాదిలో కనీసం 90 రోజులు పనిచేస్తేనే వారికి సామాజిక భద్రత ప్రయోజనాలు లభిస్తాయని కేంద్రం స్పష్టం చేసింది. మెరుగైన వేతనాలు, సోషల్ సెక్యూరిటీ బెనిఫిట్స్ కల్పించాలని గిగ్ వర్కర్లు డిమాండ్ చేస్తూ గత నెల రెండు సార్లు సమ్మెకు దిగిన నేపథ్యంలో కేంద్రం తాజాగా ఓ ముసాయిదాను విడుదల చేసింది. అందులో ఒక ఆర్థిక సంవత్సరంలో గిగ్ వర్కర్లు ఒక అగ్రిగేటర్ వద్ద కనీసం 90 రోజులు పనిచేయాలని, వేర్వేరు అగ్రిగేటర్ల వద్దనైతే కనీసం 120 రోజులు పనిచేయాల్సి ఉంటుందని ప్రతిపాదించింది.

కార్మిక, ఉపాధి మంత్రిత్వశాఖ స్టేక్‌హోల్డర్స్ అభిప్రాయాలను కోరుతూ గురువారం 4 లేబర్ కోడ్స్ను ముసాయిదా నిబంధనలను ముందస్తుగా ప్రచురించింది. అవి: వేతనాల కోడ్-2019, పారిశ్రామిక సంబంధాల కోడ్-2020, సామాజిక భద్రత కోడ్-2020, వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్-2020 ఉన్నాయి. 2026 ఏప్రిల్ 1 నాటికి దేశవ్యాప్తంగా ఒకేసారి వీటిని పూర్తిగా అమలులోకి తీసుకురావాలని కేంద్రం యోచిస్తోంది.

ఒకేసారి ఎక్కువ మంది దగ్గర పనిచేస్తే?

ఒక గిగ్ వర్కర్ చాలా మంది అగ్రిగేటర్ల వద్ద పనిచేస్తే పరిస్థితి ఏమిటి? అనే ప్రశ్నకు తాజాగా విడుదల చేసిన ముసాయిదాలో వివరణ ఇచ్చారు.ఒక గిగ్ వర్కర్, ఒక అగ్రిగేటర్ వద్ద ఒక రోజంతా పనిచేస్తే, సంపాదించిన ఆదాయంతో సంబంధం లేకుండా, అతను ఒక రోజు పనిచేసినట్లుగా పరిగణిస్తారు.ఒకవేళ ఒక గిగ్ వర్కర్, వేర్వేరు అగ్రిగేటర్ల వద్ద పనిచేస్తే, అతని పనిదినాలను అందరు అగ్రిగేటర్లతో కలిపి లెక్కిస్తారు.ఒక గిగ్ వర్కర్ ఒక నిర్దిష్ట క్యాలెండర్ రోజున ముగ్గురు అగ్రిగేటర్లతో పనిచేస్తే, అప్పుడు అతను మూడు రోజులు పనిచేసినట్లు లెక్కిస్తారు.

రాష్ట్రాల అభిప్రాయాన్ని కోరిన కేంద్రం

వాస్తవానికి మన దేశంలో కార్మిక రంగం ఉమ్మడి జాబితాలో ఉంది. అందుకే లేబర్ కోడ్‌లపై కేంద్రం, రాష్ట్రాల అభిప్రాయాన్ని కోరింది. ముఖ్యంగా పారిశ్రామిక సంబంధాల కోడ్, 2020పై అభిప్రాయాలు తెలిపేందుకు 30 రోజుల సమయం, మిగిలిన 3 కోడ్‌లపై అభిప్రాయాలు తెలిపేందుకు 45 రోజుల సమయం ఇచ్చింది.

దీనిపై సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ స్పందిస్తూ, 4 కార్మిక కోడ్‌లకు సంబంధించిన ముసాయిదా నిబంధనల విడుదల, భారతదేశ కార్మిక సంస్కరణలను అమలు చేయడంలో ఒక కీలక ముందడుగు అని అన్నారు. నిబంధనలు అమలు చేయడానికి స్పష్టమైన, ఆచరణాత్మకమైన మార్గాలను అందించడం వల్ల స్థిరమైన దేశాభివృద్ధికి మద్దతు లభిస్తుందని, అదే సమయంలో కార్మికుల రక్షణను బలోపేతం చేస్తుందని ఆయన అన్నారు.

ప్రస్తుతం దేశంలో 94 కోట్ల మంది కార్మికులకు సామాజిక భద్రత కల్పిస్తున్నాం. 2026 మార్చి నాటికి 100 కోట్ల మంది కార్మికులకు సోషల్ సెక్యూరిటీ ప్రయోజనాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోంది అని కేంద్ర కార్మిక, ఉపాధి శాఖా మంత్రి మన్‌సుఖ్ మాండవీయ అన్నారు. కాగా 2015 నాటికి దేశంలో సామాజిక భద్రత కేవలం 19 శాతం మంది కార్మికులకు అందించగా, 2025 నాటికి ఇది 64 శాతానికి పైగా పెరిగిందని ఆయన అన్నారు.

అయితే కార్మిక రంగం ఉమ్మడి జాబితాలో ఉన్నందున, దేశవ్యాప్తంగా వీటిని పూర్తిగా అమలు చేయడానికి, కేంద్రంతోపాటు, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఈ 4 లేబర్ కోడ్ నిబంధనలను నోటిఫై చేయాల్సి ఉంటుంది.లేబర్ కోడ్స్ ప్రతిపాదన ప్రకారం, ఇకపై కార్మికులను తప్పనిసరిగా నియామక పత్రం అందించాలి. 40 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ వయస్సున్న కార్మికులకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు చేయించాలి. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. వివిధ షిఫ్టుల్లో పనిచేయడానికి మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలి.

## పోషకాహారంతో జీవనశైలి వ్యాధులకు చెక్

**సీఎంఈ కార్యక్రమంలో వైద్యులు, ఆరోగ్య నిపుణులు వెల్లడి**

తెలంగాణబ్యూరో ప్రతినిధి : వైద్య చికిత్సలో పోషకాహారాన్ని సమర్థవంతంగా సమన్వయం చేయడమే లక్ష్యంగా ఫిజీషియన్స్ అసోసియేషన్ ఫర్ న్యూట్రిషన్ (పీఏఎన్) ఇండియా తన 49వ కంటిన్యూయింగ్ మెడికల్ ఎడ్యుకేషన్ (సీఎంఈ) కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో ది పార్క్ లో నిర్వహించింది. ఈ సమావేశానికి 300 మందికి పైగా వైద్యులు, ఆరోగ్య నిపుణులు హాజరయ్యారు. పోషకాహార ఆధారిత రోగి సంరక్షణలో నైపుణ్యాలను మెరుగుపర్చుకోవడంపై ఆసక్తి చూపారు. ఈ కార్యక్రమం ప్రధానంగా క్లినికల్ ప్రాక్టీస్‌లో సాక్ష్యాధారిత పోషణ అనే అంశంపై కేంద్రీకృతమైంది. ముఖ్యంగా విభిన్న వయో వర్గాల్లో కనిపించే నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ - ఎన్సీడీ నియంత్రణలో పోషకాహార పాత్రపై విస్తృతంగా చర్చలు జరిగాయి. ఈ కార్యక్రమాన్ని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ), తెలంగాణ రాష్ట్రం, తెలంగాణ డాక్టర్స్ ఫెడరేషన్ భాగస్వామ్యంతో నిర్వహించబడింది. పోషణను రోగి సంరక్షణ ప్రోటోకాల్స్‌లో శాస్త్రీయంగా, సాక్ష్యాల ఆధారంగా ఎలా అమలు చేయాలో నిపుణులు మార్గదర్శకాలను పంచుకున్నారు. ఫిజీషియన్స్ అసోసియేషన్ ఫర్ న్యూట్రిషన్ ఇండియా ఆరోగ్య రంగాన్ని పోషణ విద్య ద్వారా రూపాంతరం చేయాలనే లక్ష్యంతో వైద్యులకు అవసరమైన వనరులు, శిక్షణలు, కమ్యూనిటీ కార్యక్రమాలను అందిస్తూ ముందుకు సాగుతోంది. ఈ కార్యక్రమం ద్వారా పోషణ ఆధారిత వైద్యం ప్రాముఖ్యతపై వైద్య సమాజంలో మరింత అవగాహన పెరిగిందని నిర్వాహకులు తెలిపారు.

## ఆర్‌బీఐ ఫ్లోటింగ్ రేట్ సేవింగ్స్ బాండ్స్: 8.05% వడ్డీ




ఆర్‌బీఐ ప్రవేశపెట్టిన ఫ్లోటింగ్ రేట్ సేవింగ్స్ బాండ్స్, 2020 ఇప్పుడు మరింత ప్రాధాన్యత పొందుతున్నాయి. ఈ బాండ్లపై ప్రస్తుతం 8.05% వడ్డీ చెల్లిస్తున్నారు, ఇది చిన్న మొత్తాలు పొదుపు చేయాలనుకునే పెట్టుబడిదారులకు మంచి ఆప్షన్‌గా మారింది. ఈ బాండ్లకు అత్యధిక స్థాయి భరోసా ఇవ్వడంతోపాటు, బంగారం లేదా ఇతర పెట్టుబడులకు బదులుగా ఆదాయం పొందేందుకు మంచి అవకాశం కల్పిస్తుంది.

ఈ బాండ్ల ప్రధాన లక్షణం వాటి వడ్డీ రేటు స్థిరంగా ఉండకపోవడం. ఆరు నెలలకోసారి వడ్డీ మారుతుంది, మరియు ఇది నేషనల్ సేవింగ్స్ స్కీమ్ వడ్డీ రేటు ఆధారంగా మారుతుంది. అంటే, ఎన్ఎస్‌సి వడ్డీ రేటు పెరిగితే ఈ బాండ్ల రేటు కూడా పెరుగుతుంది, అలాగే తగ్గితే ఈ బాండ్లపై వడ్డీ కూడా తగ్గుతుంది. కానీ, ఈ బాండ్లపై రేటు ఎన్ఎస్‌సి కంటే 0.35% ఎక్కువ ఉంటుంది. బాండ్లపై వడ్డీ ప్రతీ ఏడాదికి రెండు సార్లు (జనవరి 1, జులై 1) జమ అవుతుంది. అంటే, మీరు పెట్టుబడిగా 1 లక్ష పెట్టుకుంటే ప్రతి ఆరు నెలలకు దాదాపు 4,000 లాంటి వడ్డీ మీ ఖాతాలో జమ అవుతుంది. ఈ వడ్డీ ఆదాయంపై పన్ను చెల్లించాల్సి ఉంటుంది, మరియు కూడా ఉంటుంది. అయితే, పన్ను మినహాయింపు కోసం ఫారం 15జి లేదా 15 హెచ్ సమర్పించవచ్చు. ఈ బాండ్ల కాలవ్యవధి ఏడేళ్లు ఉండటం, కానీ సీనియర్ సిటిజన్లకు లాక్-ఇన్ పీరియడ్ తరువాత ముందుగానే డబ్బును ఉపసంహరించుకునే అవకాశం ఉంటుంది. సీనియర్ సిటిజన్లు ఇతరులకు పోల్చితే తక్కువ లాక్-ఇన్ పీరియడ్‌తో ముందుగానే డబ్బు తీసుకోవచ్చు. కానీ, ఈ బాండ్లకు ముందస్తు ఉపసంహరణకు సాధారణంగా అనుమతి లేదు.

ఈ బాండ్లను కొనేందుకు కనిష్ఠ పెట్టుబడి 1,000 ఉండాలి, కానీ గరిష్ఠ పరిమితి లేదు. మీరు ఈ బాండ్లను ఆర్‌బీఐ ఆథరైజేషన్ పొందిన ఏదైనా బ్యాంక్‌లో కొనుగోలు చేయవచ్చు. అలాగే, ఈ బాండ్లపై కాంపౌండింగ్ ప్రయోజనం లేదు, అంటే వడ్డీపై వడ్డీ దేని నుండి లాభం పొందలేము. ఈ ఫ్లోటింగ్ రేట్ సేవింగ్స్ బాండ్స్, సీనియర్ సిటిజన్లు, తక్కువ పన్ను శ్లాబ్‌లో ఉండే వ్యక్తులు, అలాగే రిస్క్ లేని పెట్టుబడులు కోరుకునే వారు ఉపయోగించడానికి మంచి ఆప్షన్ కావచ్చు. అయితే, రాబడిపై హెచ్చుతగ్గులు ఉండవచ్చు కాబట్టి, దీన్ని మీ పెట్టుబడుల బాగా ఆలోచించి, అవసరాన్ని బట్టి ఎంచుకోవాలి.

## బంగారం ధరలపై తాజా అంచనాలు



ఈ వారం బంగారం ధరలు మార్కెట్‌లో పెద్దగా మార్పులు పొందుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా వడ్డీ రేట్లపై ఉన్న అస్పష్టత, ఆర్థిక సంక్షోభం, మరియు డాలర్ ధరకోపం వంటి కారణాలు బంగారం ధరలపై ప్రభావం చూపిస్తున్నాయి. ఈ వారం, బంగారం ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది, అయితే ఆర్థిక మార్కెట్‌లో ఉన్న చర్చలు, పెట్టుబడుల మీద సున్నితమైన ప్రభావం చూపించవచ్చు. బంగారం ధరలు ప్రధానంగా వర్తించే దేశాలలో వృద్ధి చెందవచ్చు, కానీ కొన్ని సందర్భాలలో తగ్గగలవు.

ఈ వారం బంగారం ధరల పెరుగుదల, కేంద్ర బ్యాంకుల ఆర్థిక విధానాలు, మరియు ఇతర కీలకాంశాలు ఆధారంగా ఉండవచ్చు. ఈ వారం, నిధుల గమనాలు మరియు వినియోగం కూడా బంగారం ధరలు మరింత పెరిగే దిశలో ప్రభావితం చేయవచ్చు. అధిక డిమాండ్ ఉన్న ప్రాంతాలలో ధరలు పెరిగే అవకాశం ఉంది. వడ్డీ రేట్లలో స్వల్ప మార్పుల ప్రభావం, బంగారం ధరలపై గణనీయమైన మార్పులను తీసుకురావచ్చు.

గోల్డ్ ఎటీఎఫ్‌లు కూడా ఈ వారం ముఖ్యమైన పాత్రను పోషిస్తున్నాయి. బంగారం మార్కెట్‌కు సంబంధించి, గోల్డ్ ఎటీఎఫ్‌లు పెట్టుబడుల ఆప్షన్‌గా, అధిక వడ్డీతో కూడి పెరుగుతున్నాయి. గోల్డ్ ఎటీఎఫ్‌లు బంగారంలో ప్రత్యక్ష పెట్టుబడులు పెట్టడాన్ని అసలు లాభాలను పొందేందుకు దారి తీస్తాయి. ఇలాంటి పెట్టుబడులపై ఈ వారం మంచి లాభాలు కనిపించవచ్చు, ఎందుకంటే బంగారం ధరల పెరుగుదల వాటి విలువను పెంచుతుంది.

అయితే, కొన్ని రిస్క్‌లు కూడా ఉన్నాయి. బంగారం ధరలు పెరుగుతున్నా, పెట్టుబడిదారులు జాగ్రత్తగా ఉండాలి. ఈ వారం కేవలం కొన్ని మార్కెట్లలోనే బంగారం ధరల పెరుగుదల కనిపించవచ్చు. కానీ ఎటీఎఫ్‌లు కొనుగోలు చేసేవారు సరైన సమయంలో మార్కెట్ అంచనాలను పరిశీలించడం చాలా ముఖ్యం. అంతేకాకుండా, బంగారం ధరల హెచ్చుతగ్గుల ప్రభావం కూడా ఎటీఎఫ్‌లపై ఉంటుంది.

ఈ రోజు, జనవరి 3, 2026న బంగారం ధరలు దేశవ్యాప్తంగా భారీగా తగ్గాయి. అయితే, ఈ తగ్గుదల నగరాల ఆధారంగా భిన్నంగా ఉంటుంది. చెన్నైలో 24 క్యారెట్ల బంగారం ధర 100 గ్రాములలో 6,600 తగ్గి 13,65,800 కి చేరుకుంది, 10 గ్రాముల బంగారం 660 తగ్గి 1,36,580 కంటే తగ్గింది. అంతేకాకుండా, బెంగుళూరు మరియు హైదరాబాద్‌లో బంగారం ధరలు 3,800 తగ్గినప్పటికీ, ఈ నగరాల్లో 24 క్యారెట్ల బంగారం ధర 100 గ్రాములకు 13,58,200 మరియు 10 గ్రాముల ధర 1,35,820 గా నమోదయ్యాయి.

22 క్యారెట్ల బంగారం కూడా భారీగా తగ్గింది. చెన్నైలో 100 గ్రాముల బంగారం 6,000 తగ్గి 12,52,000 కు చేరుకుంది, మరియు 10 గ్రాముల బంగారం 600 తగ్గి 1,25,200 కు చేరింది. బెంగుళూరు మరియు హైదరాబాద్‌లో కూడా 22 క్యారెట్ల బంగారం ధర 3,500 తగ్గి 12,45,000 కు చేరుకుంది. 18 క్యారెట్ల బంగారం కూడా తగ్గింది. చెన్నైలో 100 గ్రాముల బంగారం 4,500 తగ్గి 10,44,500, 10 గ్రాముల బంగారం 450 తగ్గి 1,04,450 గా నమోదయ్యాయి. బెంగుళూరు మరియు హైదరాబాద్‌లో 18 క్యారెట్ల బంగారం ధర 2,800 తగ్గి 10,18,700 కు చేరుకుంది.ఈ వారం బంగారం ధరలు తగ్గడానికి ప్రధాన కారణం లాభాలను తిరిగి తీసుకోవడం మరియు అంచనాలను నిరాశగా చూపించడంతో పాటు, అమెరికా ఫెడరల్ రిజర్వ్ రేట్ల కోతపై ఉన్న అంచనాలు కూడా ఉన్నాయి.

## ఎంసీఎక్స్ షేరు 80% తగ్గింది




మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజీ (ఎంసీఎక్స్) షేరు, 2026 జనవరి 2 నుంచి 1:5 నిష్పత్తిలో విభజించబడింది. ఈ నిర్ణయంతో, గురువారం ముగిసిన ఎంసీఎక్స్ షేరు ధర 10,989 ఉన్నప్పటికీ, శుక్రవారం ట్రేడింగ్ ప్రారంభంలో 2,230 వద్ద ప్రారంభమైంది. షేరు విభజన కారణంగా ధరల్లో ఈ భారీ మార్పు చోటు చేసుకుంది. ఎంసీఎక్స్ షేరును 10 ముఖ విలువ కలిగిన షేర్లను 2 ముఖ విలువ కలిగిన 5 షేర్లుగా విభజించారు. 1 జనవరి నాటికి 10,989 వద్ద ముగిసిన షేరు, 5 నిమిషాల్లో 2,230 వద్ద ట్రేడింగ్ ప్రారంభమైంది. ఈ కారణంగా, షేరు ధరలో భారీగా తగ్గుదల చోటు చేసుకుంది. కానీ, షేరు ధర ఒక దశలో 4% పెరిగి 2,278 వద్ద చేరింది. ఇది 52 వారాల గరిష్ఠ స్థాయి అని చెప్పవచ్చు. చివరికి, ఎంసీఎక్స్ షేరు 2,219 వద్ద ముగిసింది. అంటే, మొత్తం షేరు లో లాభం కొంత పెరిగినట్లు లెక్కించవచ్చు.

ఇది షేరు మార్కెట్‌లో మరింత గమనించాల్సిన అంశంగా మారింది. కానీ, షేరును 1:5 నిష్పత్తిలో విభజించిన తర్వాత మార్కెట్‌లో ఎంసీఎక్స్ షేరు స్థిరపడినట్లే కనిపించింది.

అంతేకాకుండా, ఈ ధరల మార్పులు పెట్టుబడిదారులకు కొత్త అవకాశాలను తెరవడానికి, అలాగే కొంతమంది పెట్టుబడిదారులకు మళ్లీ జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నాయి. షేరు విభజన ప్రక్రియలో పెట్టుబడులు పెట్టే ముందు, మార్కెట్ పరిస్థితులను మెరుగ్గా అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం.మొత్తంగా, ఎంసీఎక్స్ షేరు ధర భారీగా తగ్గినా, చివరికి అది ఒక స్థిరమైన స్థాయిలో నిలబడింది.




# చరిత్ర సృష్టించిన సిద్ధరామయ్య

● సుధీర్ఘకాలం సీఎంగా రికార్డ్ ● కర్ణాటక సీఎంగా 2,791 రోజులు దాటిన సిద్ధు పదవీకాలం
● మాజీ సీఎం దేవరాజ్ ఉర్స్ 2,789 రోజుల రికార్డు బ్రేక్



బెంగళూరు :కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సరికొత్త రికార్డును సొంతం చేసుకున్నారు. సుదీర్ఘకాలం పాటు రాష్ట్ర సీఎంగా సేవలు అందించిన నేతగా చరిత్ర సృష్టించారు. అది కూడా ఈ ఏడాది నూతన సంవత్సర వేడుకల రోజున (జనవరి 1న) ఈ రికార్ను క్రియేట్ చేశారు. ఇంతకుముందు ఈ రికార్డు మాజీ సీఎం దేవరాజ్ ఉర్స్ పేరిట ఉండేది. 2026 జనవరి 2 నాటికి సీఎం హోదాలో 2,791 రోజుల పదవీ కాలాన్ని సిద్ధరామయ్య పూర్తి చేసుకున్నారని పేర్కొంటూ కర్ణాటక ప్రభుత్వం అధికారిక గెజిట్ నోటిఫికేషన్ను విడుదల చేసింది. మాజీ సీఎం దేవరాజ్ ఉర్స్ 2,789 రోజులు అంటే ఏడు సంవత్సరాల 6 నెలల పాటు సీఎంగా సేవలు అందించారు. అప్పట్లో సామాజిక న్యాయ పోరాటానికి ప్రతీకగా ఆయన పేరుగాంచారు.

**దేవరాజ్ ఉర్స్ పేరిట మరో బంపర్ రికార్డ్**

సిద్ధరామయ్య తొలిసారిగా 2013 మే 13న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ లెక్కన సుదీర్ఘకాలం రాష్ట్ర సీఎంగా వ్యవహరించిన రికార్డు 2026 జనవరి 4న ఆయన సొంతం అవుతుందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. అయితే ప్రమాణ స్వీకారం తేదీకి బదులు, నియామకం తేదీనే ప్రభుత్వ పదవీ కాలం కోసం లెక్కిస్తారని, ఈ లెక్కన 2026 జనవరి 1నే రికార్డు సిద్ధరామయ్య సొంతమైందని కరా?టక అసెంబ్లీ సెక్రెటేరియట్ వర్గాలు తెలిపాయి. కానీ 1972 మార్చి 23 నుంచి 1980 జనవరి 7 వరకు నిరాటంకంగా సీఎంగా వ్యవహరించిన రికార్డు మాత్రం ఇంకా దేవరాజ్ ఉర్స్ పేరిటే ఉండటం విశేషం. సిద్ధరామయ్య 2013 నుంచి 2018 వరకు సీఎంగా కొనసాగారు. 2018 కరా?టక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది. మళ్లీ 2023 మేలో సిద్ధరామయ్య సీఎం అయ్యారు.

**సిద్ధరామయ్య %జం% దేవరాజ్ ఉర్స్**

సిద్ధరామయ్య, దేవరాజ్ ఉర్స్ ఇద్దరూ కాంగ్రెస్ నేతలే. వీరిద్దరూ బీసీ వర్గం వారు. కరా?టక రాజకీయాల్లో వీరశైవ లింగాయత్, వొక్కలిగ లాంటి ఓసీ వర్గాలకు చెందిన నేతల ఆధిపత్యం ఎక్కువ. ఇప్పటివరకు కర్ణాటకకు సీఎంలు అయినవారిలో 16 మంది ఈ రెండు వర్గాల వారే. అయినప్పటికీ బీసీ వర్గానికి చెందిన సిద్ధరామయ్య, దేవరాజ్ సుదీర్ఘ కాలం పాటు సీఎంలుగా కొనసాగడం పెద్ద విషయమే. కాంగ్రెస్ పార్టీ హైకమాండ్కు విధేయంగా ఉండటం, సుదీర్ఘకాలం పార్టీలో కొనసాగడం అనేవి వీరిద్దరి రాజకీయ కెరీర్లోని కామన్ విషయాలు. బీసీ వర్గాలు, దళితులు, మైనారిటీలను కలుపుకొని లింగాయత్, వొక్కలిగ వర్గాల ఆధిపత్యాన్ని అధిగమించడంలో ఈ ఇద్దరు సఫలం అయ్యారు. బీసీ వర్గాలు, దళితులు, మైనారిటీలతో కూడిన 'అహిండ' సమీకరణంతో కరా?టకలో తన సీఎం సీటును పదిల పర్చుకుంటూ సిద్ధరామయ్య ముందుకు సాగుతున్నారు. ఎందుకంటే రాష్ట్ర జనాభాలో 50 శాతం మంది బీసీలు, దళితులు, మైనారిటీలే. ఈ కారణం వల్లే ఆయన్ను సీఎంగా చేసేందుకు కాంగ్రెస్ అధిష్టానం మొగ్గు చూపిందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

**గ్రాడ్యుయేట్ నుంచి సీఎం దాకా ప్రస్థానం**

సిద్ధరామయ్య ఒక లా గ్రాడ్యుయేట్. నంజుండ స్వామి అనే లాయర్ ప్రోత్సాహంతో తొలిసారిగా 1983 అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ లోక్ దళ్ తరపున పోటీ చేశారు. అనూహ్యంగా గెలిచి మైసూర్ తాలూకా నుంచి ఎమ్మెల్యే అయ్యారు. తదుపరిగా రాష్ట్రంలోని జనతా పార్టీ ప్రభుత్వంలో చేరిపోయారు. 1985లో ఆయనకు రాష్ట్ర మంత్రి పదవిని ఇచ్చారు. 1989 అసెంబ్లీ ఎన్నికల్లో సిద్ధరామయ్య ఓడిపోయారు. 1994 అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచాక, జనతాదళ్ ప్రభుత్వంలో ఆర్థిక మంత్రి అయ్యారు. ఇదే ప్రభుత్వంలో 1996లో తొలిసారి డిప్యూటీ సీఎం అయ్యారు. అయితే 1999లో ఈ పదవి నుంచి ఆయన్ను తప్పించారు. అప్పటివరకు జనతాదళ్లో సిద్ధరామయ్య కొనసాగారు. జనతాదళ్లో చీలిక ఏర్పడిన తర్వాత, దేవెగౌడకు చెందిన జనతాదళ్ సెక్యులర్ (జేడీఎస్)లో చేరారు. కానీ 1999 అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన ఓడిపోయారు. 2004 ఎన్నికల్లో మళ్లీ గెలిచి, జేడీఎస్, కాంగ్రెస్ సంకీర? కూటమి సర్కారులో సిద్ధరామయ్య డిప్యూటీ సీఎం అయ్యారు. అయిత్తే 2005లో దేవెగౌడతో సిద్ధరామయ్యకు విభేదాలు వచ్చాయి. దీంతో జేడీఎస్ నుంచి ఆయన్ను బహిష్కరించారు. తదుపరిగా ఆయన సోనియాగాంధీ సమక్షంలో కాంగ్రెస్లో చేరారు.

# ఛత్తీస్ గఢ్‌లో వేర్వేరు ఎన్ కౌంటర్లు

●14మంది మావోయిస్టులు హతం ●సుక్మా జిల్లాలో కాల్పులు- కాల్పుల్లో కుంటా ఏరియా కమిటీ కార్యదర్శి మంగడు మృతి
ఘటనాస్థలి నుంచి ఏకే-47, ఇన్సాస్ రైఫిల్స్, ఆయుధాలు స్వాధీనం చేసుకున్న పోలీసులు



రాయ్పూర్ : ఛత్తీస్గఢ్లో శనివారం భద్రతా బలగాలు జరిపిన వేర్వేరు ఎన్కౌంటర్లలో 14 మంది నక్సలైట్లు మరణించారు. సుక్మా జిల్లాలో 12 మందికి పైగా మావోయిస్టులు హతమవగా, బీజాపుర్ జిల్లాలో ఇద్దరిని పోలీసులు మట్టుబెట్టారు. ఈ ఎదురుకాల్పుల్లో కుంటా ఏరియా కమిటీ కార్యదర్శి మంగడు మృతి చెందినట్లు తెలుస్తోంది.

సుక్మా జిల్లాలో ఎన్కౌంటర్ : సుక్మా జిల్లాలో మావోయిస్టు కేడర్ల ఉనికి గురించి అందిన సమాచారం ఆధారంగా ఛత్తీస్గఢ్లోని డీఆర్జీ బృందం ఆపరేషన్ నిర్వహించాయి. జిల్లా దక్షిణ ప్రాంతంలోని అటవీ ప్రాంతంలో ఉదయం 5 గంటల ప్రాంతంలో ఈ కాల్పుల ఘటన జరిగిందని ఓ సీనియర్ పోలీసు అధికారి పేర్కొన్నారు. ఘటనా స్థలి నుంచి పలువురి నక్సలైట్ల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన చెప్పారు. కాల్పులు ఇంకా కొనసాగుతున్నాయని తెలిపారు.

బీజాపుర్లో ఎన్కౌంటర్ : మరోవైపు, బస్తర్ డివిజన్లోని నక్సల్ ప్రభావిత బీజాపుర్ జిల్లాలో భద్రతా దళాలు, మావోయిస్టుల ఏరివేత ఇంకా కొనసాగుతోంది. ఇప్పటివరకు ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారని, వారి మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ నేపథ్యంలో బస్తర్ ఐజీ సుందర్రాజ్ ఎన్కౌంటర్కు సంబంధించిన వివరాలను వెల్లడించారు. నిఘా వర్గాల సమాచారం ఆధారంగా ఆపరేషన్ నిర్వహించామన్నారు. ఆపరేషన్ పూర్తైన తర్వాత ఎన్కౌంటర్కు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు.

**దాదాపు 256 మంది మావోలు మృతి!**

గతేడాది జనవరి నుంచి డిసెంబర్ మధ్య బస్తర్ డివిజన్లోని వివిధ జిల్లాల జరిగిన ఎన్కౌంటర్లలో దాదాపు 256 మంది మావోలు మృతి చెందినట్లు తెలుస్తోంది. దాదాపు 665 ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాటిలో ఏకే 47, ఎల్ఎంజీ, ఐఎన్ఎస్ఏఎస్, ఎస్ఎల్ఆర్ వంటి ఆటోమెటిక్ ఆయుధాలు ఉన్నాయి. వీటితో పాటు అదనంగా 303 భర్మార్లు, బీజీఎల్ లాంచర్లు, సింగిల్ షాట్ రైఫిల్స్, కార్బైన్లతో సహా వివిధ రకాల ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. అయితే వీటిలో కొన్నింటిని ఎన్కౌంటర్ జరిగిన ప్రదేశం నుంచి స్వాధీనం చేసుకోగా, మరికొన్నింటిని అడవి ప్రాంతం నుంచి పునరావాసం పొందిన మావోయిస్టుల నుంచి తీసుకున్నారు. అంతకుముందు, బస్తర్ ప్రాంతంలో మావోయిజం చివరి దశలో ఉందని సుక్మా జిల్లా ఐజీ అన్నారు. మావోయిస్టు కేడర్ హింసను విడనాడి జనజీవన స్రవంతిలో కలిసిపోవడం తప్ప వారికి వేరే మార్గం లేదని తెలిపారు. నిరీ?త సమయంలోపు బస్తర్లో నక్సలిజాన్ని నిర్మూలిస్తామని ఆయన పేర్కొన్నారు.

**మవోయిస్టులను తుదిముట్టిస్తాం!**

ఇదిలా ఉండగా 2026 మార్చి 31 నాటికి దేశాన్ని మావోయిస్టు రహితంగా మారుస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇదివరకే ప్రకటించారు. ఆపరేషన్ కగార్, మావోల ఏరివేతే లక్ష్యంగా ముందుకు వెళుతుందని తెలిపారు. మావోయిస్టులతో ప్రభుత్వం ఇక ఎటువంటి చర్చలు జరపదని, ఆయుధాలు వదిలేసి లొంగిపోయేందుకు ముందుకు వస్తే స్వాగతిస్తామని పేర్కొన్నారు. ఆ విధంగా లొంగిపోయిన వారందరికీ ప్రభుత్వం నుంచి అందాల్సిన ప్రయోజనాలు తప్పకుండా అందిస్తామని, జనజీవన స్రవంతిలో కలిసిన వారికి పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

**గ్రామాల అభివృద్ధిని మావోయిస్టులు అడ్డుకోలేరు!**

బస్తర్ అంతటా ఉన్న మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ఛత్తీస్గఢ్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయని అమిత్ షా పేర్కొన్నారు. ఈ ప్రాంతాల్లో ఆయుధాలతో శాంతికి విఘాతం కలిగించే వారికి భద్రతా దళాలు తగిన సమాధానం చెప్తాయని మావోయిస్టులను హెచ్చరించారు. అయితే 2026 మార్చి 31 తర్వాత గ్రామాల అభివృద్ధిని మావోయిస్టులు అడ్డుకోలేరని అక్కడి ప్రజలకు మంత్రి అమిత్ షా హామీ ఇచ్చారు. గత పదేళ్లలో మోదీ ప్రభుత్వం ఛత్తీస్గఢ్ అభివృద్ధి కోసం రూ.4లక్షల కోట్లకు పైగా నిధులు కేటాయించిందని, భవిష్యత్తులో మరిన్ని నిధులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు.

# మా అదుపు లోనే వెనెజువెలా అధ్యక్షుడు

●మదురోను కస్టడీలోకి తీసుకున్నామన్న ట్రంప్ ●వెనెజువెలాపై అమెరికా వైమానిక దాడి
●ఇది సైనిక దురాక్రమణేనని రష్యా వ్యాఖ్య



వాషింగ్టన్ : వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను, ఆయన సతీమణి సిలియా ఫ్లోర్స్ను తమ కస్టడీలోకి తీసుకున్నామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. వారిద్దరినీ ప్రస్తుతం వెనెజువెలా వెలుపలకు తరలించినట్లు తన సోషల్ మీడియా ప్లాటాామ్ ట్రూత్ సోషల్లో వెల్లడించారు. అంతేకాదు ఉదయం 11 గంటలకు (అమెరికా కాలమానం ప్రకారం) మీడియా సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.

**వాళ్లు బతికే ఉన్నారా?**

మరోవైపు తమ అధ్యక్షుడుని, ప్రథమ మహిళను అమెరికా కస్టడీలోకి తీసుకోవడంపై వెనుజువెలా ఉపాధ్యక్షుడు డెల్సీ రోడ్రిగ్స్ స్పందించారు. ప్రస్తుతం వారిద్దరూ ఎక్కడ ఉన్నారో తమకు తెలియదన్నారు. అయితే వారిద్దరూ సజీవంగా ఉన్నారో, లేదో తెలియజేయాలని, అందుకు తగిన ఆధారాలు చూపాలని అగ్రరాజ్యం అమెరికాను డిమాండ్ చేశారు.

భారీ వైమానిక దాడులు : అమెరికా వెనుజువెలా భారీ వైమానిక దాడులు చేసింది. శనివారం తెల్లవారు జామున 2 గంటలకు ఆ దేశ రాజధాని కరాకస్ పరిసర ప్రాంతాల్లోని ఏడు చోట్ల భారీ పేలుళ్లు జరిపింది. తరువాత వెనుజువెలా దేశాధ్యక్షుడిని, అతని భార్యను కస్టడీలోకి తీసుకుంది. అమెరికాకు చెందిన డెల్టా ఫోర్స్ ఈ ఆపరేషన్ చేపట్టింది. అయితే ఈ దాడులకు ముందు తమ పౌరులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అమెరికా ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్ఏఏ) వెనెజువెలా గగనతలంలో అమెరికా పౌర విమానాల రాకపోకలపై నిషేధం విధించింది. అమెరికా దళాల దాడుల వల్ల కరాకస్ నగరంలోని కొన్ని ప్రాంతాల్లో పూర్తిగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ప్రజల భయాందోళనలతో వీధుల్లోకి వస్తున్నారు. మరికొన్ని చోట్ల మదురో మద్దతుదారులు నిరసనలకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే, 1989 తర్వాత ఒక లాటిన్ అమెరికా దేశ వ్యవహారాల్లో యూఎస్ నేరుగా జోక్యం చేసుకోవడం ఇదే మొదటిసారి.

సామ్రాజ్యవాద దాడులు : శనివారం కరాకస్లోని లా కార్లోటా ఎయిరోల్డ్, ఫ్యూర్టే లియునా మిలిటరీ బేస్, లా గ్వైరా నౌకాశ్రయం మొదలైన కీలక సైనిక స్థావరాలపై అమెరికా దళాలు దాడులు చేశాయి. అయితే ఈ దాడులను వెనెజువెలా రక్షణ మంత్రి వ్లాదిమిర్ పాడ్రినో లోపెజ్ ఖండించారు. ఇది 'సామ్రాజ్యవాద దాడి'గా అభివరి?ంచారు. దేశ రక్షణ కోసం విదేశీ బలగాలను ఎదురించాలని పౌరులకు పిలుపునిచ్చారు.

దాడులను ఖండించిన రష్యా : వెనెజువెలాపై అమెరికా చేసిన దాడులను రష్యా, ఇరాన్, కొలంబియా ఖండించాయి. స్పానిష్ ప్రభుత్వం ఘర్షణలను ఆపేందుకు మధ్యవర్తిత్వం వహించేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించింది."వెనెజువెలాపై అమెరికా వైమానిక దాడులు సైనిక దురాక్రమణ కిందకే వస్తాయి. విధ్వంస చర్యలకు తావులేకుండా, విదేశీ సైనిక జోక్యం లేని విధంగా వెనెజువెలా తన సొంత భవితను నిర?యించుకునే హక్కు ఉండాలి. పరిస్థితి మరింత దిగజారకుండా సంప్రదింపుల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలి. వెనెజువెలా ప్రజలకు, ప్రభుత్వానికి మా మద్దతు ఉంటుంది. ఈ విషయమై ఐక్యరాజ్య సమితి భద్రతామండలి అత్యవసర సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాం."

ఇంతకీ అమెరికా ఎందుకు దాడి చేసింది?

నికోలస్ మదురో అమెరికాలో 'నార్కో టెర్రరిజం' (మత్తు పదార్థాల అక్రమ రవాణా) చేస్తున్నారని ట్రంప్ ఆరోపణలు చేస్తోంది. అమెరికా సెక్రటరీ ఆఫ్ స్టేట్ మార్కో రూబియో అయితే, మదురోను అమెరికాకు తరలించి, అక్కడ క్రిమినల్ విచారణ చేయిస్తామని ప్రకటించారు.

**అమెరికా దురాక్రమణలు!**

డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడైన తరువాత అంతర్జాతీయ వ్యవహారాల్లో చాలా దూకుడుగా వ్యవహరిస్తున్నారు. ప్రపంచ దేశాలను టారిఫ్ల పేరుతో బెదిరించారు. వీటికి లొంగని భారత్, చైనా లాంటి దేశాలపై టారిఫ్లు భారీగా పెంచుతూ ఇబ్బంది పెడుతున్నారు. మరోవైపు తమకు అవసరమైన ప్రాంతాలను క్రమంగా ఆక్రమించుకునే లేదా నియంత్రణలోకి తీసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యంగా అంతర్జాతీయ భద్రతా అవసరాలు అని పేర్కొంటూ గ్రీన్ల్యాండ్ను విలీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇక యూఎస్-కెనడా మధ్య ఓ కృత్రిమ రేఖను గీసి, ఆయా ప్రాంతాలను ఆక్రమించాలని చూస్తున్నారు. పనామా కాలువను కూడా స్వాధీనం చేసుకోవాలని చూశారు. కొంతకాలం క్రితం పనామాపై దాడిచేసి మిలటరీ నేత మాన్యుయెల్ నోరిగాను పదవీచ్యుతుడిని చేశారు. తాజాగా వెనుజువెలాపై భీకరదాడులకు పాల్పడ్డారు. దీనితో పక్కదేశమైన కొలంబియా అప్రమత్తమైంది. తమ సరిహద్దుల్లో బలగాలను మోహరించింది.

## దర్యాప్తు ప్రారంభం నుంచే గడువులు విధించడం సరికాదు

న్యాయానికి విఘాతం కలిగే పరిస్థితులు తలెత్తినప్పుడు మాత్రమే
కోర్టుల జోక్యం సమంజసం : సుప్రీంకోర్టు వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : నేరాల దర్యాప్తును పూర్తి చేయడానికి న్యాయస్థానాలు కాల పరిమితులను విధించడం అనేది అన్ని సందరాల్లో జరగదని, అది అసాధారణ పరిస్థితుల్లో ఇచ్చే మినహాయింపు మాత్రమేనని సుప్రీంకోర్టు పేర్కొంది. అయితే గడువు అనేది ప్రతి కేసులో అనుసరించాల్సిన నియమం కాదని అత్యున్నత ధర్మాసనం స్పష్టం చేసింది. అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఒక ఉత్తర్వుపై విచారణ సందరరేగా జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ఎన్.కె. సింగ్లతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. నకిలీ పత్రాలతో ఆయుధ లైసెన్సు పొందినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఒక కేసులో యూపీ పోలీసులు 90 రోజుల్లో దర్యాప్తు పూర్తి చేయాలని, అంతవరకు నిందితులపై ఎటువంటి కఠిన చర్యలు తీసుకోవద్దని అలహాబాద్ హైకోర్టు ఆదేశించింది. ఈ ఆదేశాలను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. దర్యాప్తు సంస్థలకు గడువు విధించడం అనేది కోర్టులు విచారణ ముందుగానే చేసే పని కాదని, దర్యాప్తులో విపరీతమైన ఆలస్యం జరిగి బాధితులకు లేదా నిందితులకు అన్యాయం జరుగుతున్నప్పుడు మాత్రమే స్పందించి ఇలాంటి ఆదేశాలు ఇస్తాయని కోర్టు పేర్కొంది. కోర్టుల జ్యోక్యంపై కూడా ధర్మాసనం స్పష్టమైన మార్గదర్శకాలను ఇచ్చింది. దర్యాప్తులో జరిగే ఆలస్యం వల్ల ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతుందని భావించినప్పుడు మాత్రమే కోర్టులు జోక్యం చేసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పాత తీర్పులను ఉటంకిస్తూ, దర్యాప్తు గడువుపై ఆంక్షలు విధించడం ఎప్పుడూ అరుదుగానే ఉండాలని కోర్టు అభిప్రాయపడింది. అంతేకాకుండా, దర్యాప్తు ప్రారంభంలోనే కాలపరిమితులు విధించడం కార్యనిర్వాహక వ్యవస్థ అధికారాల్లో జోక్యం చేసుకోవడమే అవుతుందని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా, దర్యాప్తు సంస్థలకు విచారణ ప్రారంభంలోనే గడువు విధించడంపై సుప్రీంకోర్టు కీలక సూచనలు చేసింది. దర్యాప్తు అనేది సంక్లిష్టమైన ప్రక్రియ అని, దానికి ముందే గడువు విధించడం వల్ల విచారణ నిష్పక్షపాతంగా జరగకపోవచ్చని కూడా ధర్మాసనం పేర్కొంది. దర్యాప్తులో అనవసర ఆలస్యం, నిలకడలేని పరిస్థితి, న్యాయానికి విఘాతం కలిగే పరిస్థితులు తలెత్తినప్పుడు మాత్రమే కోర్టుల జోక్యం సమంజసమని తెలిపింది. అందుకే కాలపరిమితులు విధించడం నియమం కాదని వ్యాఖ్యానించింది.

# చైనాకు వంత పాడిన పాక్

●ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్-పాక్ మధ్య ఘర్షణలను తగ్గించడంలో కీలక పాత్ర పోషించామన్న చైనా ●శాంతి కోసం చైనా దౌత్యం చేసిందని వెల్లడి



పెషావర్ : ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్, పాక్ల మధ్య చెలరేగిన ఉద్రిక్తతలను తగ్గించడంలో తాము కీలక పాత్ర పోషించామన్న చైనా వాదనను తాజాగా పాకిస్థాన్ సమర్థించింది. చైనా శాంతి కోసం దౌత్యం చేసిందని కితాబు ఇచ్చింది.

"భారత్- పాక్ మధ్య ఘర్షణలు జరుగుతున్న సమయంలో చైనా నిరంతరం పాకిస్థాన్తో సంప్రదింపులు జరిపింది. ముఖ్యంగా మే 6 నుంచి 10వ తేదీ వరకు మాతో టచ్లో ఉంది. బహుశా ఈ ఘర్షణలకు ముందు, ఆ తరువాత కూడా భారత్తో చైనా సంప్రదింపులు చేసింది. కనుక చాలా సానుకూల వాతావరణంలో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గించడంలో చైనా కీలక పాత్ర పోషించింది. ఈ విధంగా ఈ ప్రాంతంలో శాంతి, భద్రతను కాపాడడానికి చైనా దౌత్యం దోహదపడిందని నేను భావిస్తున్నాను. ఈ విషయంలో చైనా చెప్పిన మాటలు పూర్తిగా సరైనవని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను" అని పాకిస్థాన్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి తాహిర్ అంద్రాబి శనివారం చెప్పారు.

మంగళవారం బీజింగ్లో జరిగిన ఒక సింపోజియంలో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ కీలక వాఖ్యలు చేశారు. 2025లో చైనా మధ్యవర్తిత్వం వహించిన అంతర్జాతీయ రాజకీయ ఉద్రికత్తల జాబితాలో భారత్, పాక్ ఘర్షణ కూడా ఉన్నట్లు పేర్కొన్నారు. అయితే ఇది నిజమేనా అని అడిగిన ప్రశ్నకు, తాహిర్ నిజమేనని తాజాగా వంతపాడారు.

**మూడో పక్షం ప్రమేయం లేదు!**

గతేడాది మే నెలలో పాకిస్థాన్తో జరిగిన ఘర్షణను ఇరుదేశాల సైన్యాల మిలిటరీ ఆపరేషన్స్ డైరెక్టర్స్ జనరల్స్ (డీజీఎంవో) మధ్య జరిగిన ప్రత్యక్ష చర్చల ద్వారానే పరిష్కరించుకున్నామని భారత్ ఇది వరకే స్పష్టం చేసింది. ఇందులో మూడో పక్షం జోక్యానికి తావులేదని తేల్చిచెప్పింది. పాక్ ఉగ్రవాదులు మే 7 కశ్మీర్లోని పహల్గాంలోకి చొరబడి హిందూ పురుషులే లక్ష్యంగా మారణహోమానికి పాల్పడ్డారు. దీనితో 26 మంది అమాయకులు ముష్కరుల చేతిలో బలి అయ్యారు. దీనికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూరర్ను చేపట్టింది. పాక్, పీవోకేల్లోని ఉగ్రస్థావరాను నాశనం చేసింది. ఈ దాడిలో సుమారు 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. దీనితో పాక్ నేరుగా భారత్పై దాడులకు దిగింది. అయితే భారత్ దెబ్బకు తోకముడిచి కాళ్ల బేరానికి వచ్చింది. దీనితో మే 10న ఇరుదేశాలు కాల్పుల విరమణకు అంగీకరించాయి. అయితే ఘర్షణ సమయంలో పాకిస్థాన్కు చైనా నేరుగా ఆయుధాలను, సాంకేతిక సాయాన్ని అందించింది. అయినప్పటికీ భారత్ తన సొంత బలంతో పాకిస్థాన్ను మట్టికరిపించింది.

**మరి ట్రంప్ చేసిందేమిటి?**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే (20 కంటే ఎక్కువ సార్లు) తాను భారత్-పాక్ల మధ్య ఘర్షణలను ఆపేశానని చెప్పుకుంటున్నారు. అయితే భారత్ దీనిని ఎప్పటికప్పుడు ఖండిస్తూనే ఉంది. స్పష్టంగా ఇండియా- పాక్ మధ్య కాల్పుల విరమణ క్రెడిట్ను ట్రంప్కు ఇవ్వడానికి భారత్ నిరాకరించింది. కాల్పుల విరమణ విషయంలో మూడో వ్యక్తి మధ్యవర్తిత్వం లేదని స్పష్టం చేసింది. భారత్ వివరణ ఇచ్చినప్పటికీ, ఆయన మాత్రం ఈ విషయంలో తనకు తాను క్రెడిట్ ఇచ్చుకుంటునే ఉన్నారు. అయితే ఇంతకు ముందు పాకిస్థాన్ ట్రంప్ మాటలకు వంతపాడింది. తాజాగా చైనా కూడా ఘర్షణలను ఆపేందుకు సహకరించిందని చెప్పడం గమనార్హం. మరోవైపు చైనా, పాకిస్థాన్, బంగ్లాదేశ్లు దగ్గర అవుతుండడం పట్ల చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ ఇంతకు ముందు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మూడు దేశాల కలయిక భారత్ సుస్థిరత, భద్రతకు తీవ్ర సవాళ్లను సృష్టించగలదని అన్నారు. హిందూ మహాసముద్ర ప్రాంతంలోని పలు దేశాల్లో ఏర్పడిన ఆర్థిక సంక్షోభాన్ని అదునుగా చేసుకొని, వాటిపై విదేశీ శక్తులు పట్టును పెంచుకునే ఎదురయ్యే అవకాశం ఉందని జులైలో చెప్పారు.

వచ్చే ఏడాది భారత్‌లో

# బుల్లెట్ ట్రైన్ పరుగులు



న్యూఢిల్లీ : 2027, ఆగస్టు 15న భారతదేశం తన మొట్టమొదటి బుల్లెట్ రైలును అందుకునే అవకాశం ఉందని రైల్వే మంత్రి అశ్విని వైష?వ్ గురువారం తెలిపారు. వచ్చే ఏడాదిలో భారత్ లో బుల్లెట్ రైళ్లు పరుగులు పెడతాయన్నారు. "2027లో స్వాతంత్ర్య దినోత్సవం నాడు బుల్లెట్ రైలు టికెట్ కొనండి, దేశానికి మొదటి బుల్లెట్ రైలు రాబోతుంది" అని ప్రెస్ మీట్ లో ఆయన అన్నారు.

వందే భారత్ సక్సెస్ తో

వందే భారత్ ఎక్స్ప్రెస్ రైళ్లు దేశవ్యాప్తంగా సరికొత్త విశ్వాసాన్ని నింపాయన్నారు. వందే భారత్ రైళ్లను నడపాలని దేశ నలుమూలల నుండి అభ్యర్థనలు వస్తున్నాయని తెలిపారు. దాదాపు ప్రతి ఎంపీ తమ నియోజకవర్గంలో వందే భారత్ రైలును కోరుకుంటున్నారు. అదే సౌకర్యం, భద్రతా ప్రమాణాలతో వందే భారత్ స్లీపర్ రైళ్లను రాత్రిపూట ప్రయాణానికి అనుకూలంగా రూపొందించామని చెప్పారు.

ముంబై-అహ్మదాబాద్ బుల్లెట్ కారిడార్

ముంబై-అహ్మదాబాద్ మధ్య 508 కి.మీ.ల విస్తీరంలో బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు రూపొందిస్తున్నామని రైల్వే మంత్రి అశ్విని వైషవ్ తెలిపారు. బుల్లెట్ ట్రైన్ రాకతో ఇంటర్ సిటీ ప్రయాణంలో విప్లవాత్మక మార్పులు వస్తాయన్నారు. ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుందని హామీ ఇచ్చారు. భారత్ లో ప్రపంచ స్థాయి హై-స్పీడ్ రైళ్లు పరుగులు పెట్టనున్నాయన్నారు. బుల్లెట్ రైలు మార్గం దశల వారీగా ముంబై-అహ్మదాబాద్ హై-స్పీడ్ రైలు కారిడార్ దశలవారీగా ప్రారంభమవుతుందని రైల్వే మంత్రి అశ్విని వైషవ్ తెలిపారు.

సూరత్ నుండి బిలిమోరా - మొదటి దశ
వాపి నుండి సూరత్ - రెండో దశ
వాపి నుండి అహ్మదాబాద్ - మూడో దశ
థానే నుండి అహ్మదాబాద్ - నాలుగో దశ
ముంబై నుండి అహ్మదాబాద్ - ఐదో మార్గం

బుల్లెట్ ట్రైన్ మరిన్ని విషయాలు

బుల్లెట్ ట్రైన్ ను దశలవారీగా అహ్మదాబాద్, వడోదర, భరూచ్, సూరత్, వాపి, థానే, ముంబై వంటి కీలక నగరాలకు క్రమంగా విస్తరిస్తామన్నారు. ముంబై-అహ్మదాబాద్ బుల్లెట్ రైలు ప్రాజెక్ట్.. గుజరాత్, దాద్రా-నాగర్ హవేలిలలో 352 కి.మీ, మహారాష్ట్రలో 156 కి.మీ.లను కవర్ చేయనుందన్నారు.

నేషనల్ హై-స్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ ప్రకారం ఈ కారిడార్లో 85% కంటే ఎక్కువ ఎలివేటెడ్ వయాడక్టపై నిర్మించనున్నారు. 326 కి.మీ ఎలివేటెడ్ నిర్మాణాలు ఉండనున్నాయి. అలాగే ఈ రూట్ లో మొత్తం 25లో 17 చోట్ల నదిపై వంతెనలను నిర్మించారు. 47 కి.మీ సూరత్-బిలిమోరా కారిడార్ అత్యంత అధునాతనమైన స్ట్రెచ్లలో ఒకటి. సివిల్, ట్రాక్-బెడ్ తయారీ ఇప్పటికే పూర్తైంది.

తెలుగు రాష్ట్రాల్లో : తెలుగు రాష్ట్రాల్లో బుల్లెట్ రైలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. హైదరాబాద్-బెంగళూరు మధ్య బుల్లెట్ ట్రైన్ నడపాలనే ప్రతిపాదన ఉంది. ఇది సికింద్రాబాద్ లో స్టార్ట్ అయి విజయవాడ, గుంటూరు మీదుగా బెంగళూరు చేరుకునేలా ప్రణాళికలు చేస్తున్నారు. వచ్చే ఏడాదిలో అమరావతి, హైదరాబాద్ బుల్లెట్ ట్రైన్ కారిడార్ ప్రారంభం కావొచ్చని రైల్వే వర్గాలు చెబుతున్నాయి. బుల్లెట్ ట్రైన్ అందుబాటులోకి వస్తే తెలుగు రాష్ట్రాలు పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందుతాయి.

## మహా' పురఎన్నికల్లో 'మహాయుతి'కి అప్పుడే 68 సీట్లు

● పోలింగ్‌కు ఇంకా 12 రోజుల టైమ్
● అభ్యర్థులను అధికార పార్టీ బెదిరిస్తోందంటూ విపక్షాల ఆరోపణలు



ముంబై : మహారాష్ట్ర స్థానిక ఎన్నికల్లో పలు స్థానాల్లో పోటీ లేకుండానే అధికార ప్రభుత్వం విజయం సాధించింది. బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి అభ్యర్థులు 68 స్థానాల్లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అయితే నామినేషన్ల ఉపసంహరణలో ప్రత్యర్థి పార్టీకి చెందిన పలువురు అభ్యర్థులు పార్టీ నుంచి వైదొలిగారు. ఈ క్రమంలో పోటీ లేకుండానే అధికార ప్రభుత్వానికి అనేక చోట్ల విజయం వరించింది. ఈ ఎన్నికల్లో బీజేపీ పార్టీకి 44, ఏక్నాథ్ శిందే నేతృత్వంలోని శివసేన పార్టీకి 22, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ కేవలం రెండు స్థానాలను దక్కించుకున్నాయి. ఈ విజయం పట్ల అధికార ప్రభుత్వ కూటమి ఆనందం వ్యక్తం చేసింది.

అభ్యర్థులను అధికార పార్టీ బెదిరిస్తోంది: విపక్షాల ఆరోపణలు ఇదిలా ఉండగా అధికార పార్టీ డబ్బు ఆశ చూపి, ప్రత్యర్థులను బెదిరించి పోటీ నుంచి వైదొలిగేలా చేసిందని విపక్ష పార్టీలు ఆరోపించాయి. శివసేన (యూబీటీ) నాయకుడు సంజయ్ రౌత్ ఎక్స్లో స్పందించారు. అభ్యర్థులు అర్ధరాత్రి ఆలస్యంగా వచ్చినా నామినేషన్ల ఉపసంహరణను అంగీకరించాలని రిటర్నింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారని అన్నారు. ఈ నామినేషన్ల ఉపసంహరణలు శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల గడువులోగా అందినట్లుగా పరిగణించాలని ఆదేశించారని ఆయన ఆరోపించారు. బంగ్లాదేశ్, నేపాల్ లాగా ఏదో ఒకరోజు ప్రజా తిరుగుబాటు జరుగుతుందని పేర్కొన్నారు. శివసేన పార్టీ అధినేత ఉద్ధవ్ ఠాక్రే కూడా స్పందించారు. ఈడీ వంటి కేంద్ర సంస్థలను అడ్డుగా పెట్టుకొని ప్రతిపక్ష అభ్యర్థులను బెదిరిస్తున్నారని, డబ్బు ఆశ చూపి ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కారని ఆరోపించారు.

రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అంతమైంది!

మరోవైపు ఎంఎన్ఎస్ నాయకుడు అవినాష్ జాదవ్ స్పందించారు. "ఓటింగ్ జరగకముందే గెలవాలనుకుంటే ఎన్నికలు ఎందుకు నిర్వహిస్తారు? అధికార పార్టీలు రెండూ వాటిని తమలో తాము పంచుకోవాలి. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అంతమైంది. వారు ప్రతిపక్షాల బలహీన అభ్యర్థులను ఎంచుకుని తమ పనిని పూర్తి చేసుకున్నారు" అని విమర్శించారు. ఇలాంటి ఏకగ్రీవ విజయాలను నిర్ధరించుకోవడానికి అధికార పార్టీలు ప్రతిపక్ష అభ్యర్థులపై ఒత్తిడి తెస్తున్నాయని శివసేన (యూబీటీ) నాయకుడు అరవింద్ సావంత్ ఆరోపించారు.

ఇదిలా ఉండగా, 131 మంది సభ్యులున్న ఠాణె మున్సిపల్ కార్పొరేషన్కు తమ ఐదుగురు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని శివసేన శుక్రవారం పేర్కొంది. ఠాణె జిల్లాలో భివండి-నిజాంపుర్ మున్సిపల్ కార్పొరేషన్ (బీఎన్ఎంసీ) ఎన్నికల కోసం నామినేషన్ పత్రాల పరిశీలన తర్వాత ఆరుగురు బీజేపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఆ పార్టీ శుక్రవారం పేర్కొంది. ఠాణె జిల్లాలోని కళ్యాణ్ డోంబివలి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల కోసం నామినేషన్ పత్రాల పరిశీలన తర్వాత ముగ్గురు శివసేన అభ్యర్థులు, ఒక బీజేపీ అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఓ అధికారి గురువారం తెలిపారు. పుణెలోని 35వ వార్డుకు చెందిన బీజేపీ అభ్యర్థులు మంజుషా నాగ్పురే, శ్రీకాంత్ జగ్తాప్ ప్రత్యర్థులు నామినేషన్ పత్రాలను ఉపసంహరించుకోవడంతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఇద్దరూ 2017, 2022 మధ్య కూడా ఆ వార్డు నుంచే ఎన్నికయ్యారు.




అన్నవరం వ్రతాల సెక్షన్‌లో లక్షల మాయాజాలం

## వెలుగుచూసిన బినామీ భాగోతం

● సత్యదేవుని సాక్షిగా.. నిలువు దోపిడీ! ● పురోహితుల పొట్టకొట్టి.. బినామీల అకౌంట్లకు లక్షల మళ్లింపు! ● రత్నగిరిపై వ్రతాల సెక్షన్ సిబ్బంది వంచన.. ● దొంగ ఖాతాల వెనుక ఉన్న ఆ పెద్ద తలకాయ ఎవరు? ● రూ కోటీ యాభై లక్షల వరకు దారి మళ్లించిన వ్రతాల సెక్షన్ అధికారులు..! నిజం నిగ్గు తెలేనా ? ● నిద్రపోతున్న నిఘా-ఆడిట్ వ్యవస్థలు



ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో : అన్నవరం వ్రతాల సెక్షన్‌లో డిజిటల్ దోపిడీకి తెరలేచింది. 240 మంది పురోహితుల వేతనాల మాటున, అధికారుల అండదండలతో సాగిన బినామీ నెట్‌వర్క్ గుట్టు రట్టయింది. నకిలీ ఆధార్ వివరాలతో సృష్టించిన అకౌంట్లకు పురోహితుల రెమ్యునరేషన్ 40 శాతాన్ని దొంగదారిలో మళ్లిస్తూ.. కొందరు కీలక అధికారులు స్వామివారి సొమ్మును మేసేశారు. ఈ భారీ కుంభకోణంపై సమగ్ర విచారణ జరగాలని, బాధ్యులను కఠినంగా శిక్షించాలనే డిమాండ్ వెల్లువెత్తుతోంది.భక్తుల పాలిట కల్పవల్లి, నిత్య సత్యవ్రతాల నిలయం అన్నవరం రత్నగిరిపై అపచారం జరిగింది. పురోహితుల చెమట చుక్కల నుంచి వచ్చే ఆదాయాన్ని, స్వామివారి సొమ్మును కొందరు స్వార్థపరులు బినామీ అకౌంట్ల ద్వారా మింగేశారు. సుమారుగా రూ కోటి యాభై లక్షలకు పైగా నిధులు దారి మళ్లినట్లు ప్రాథమిక ఆధారాలు లభ్యమవుతుండటంతో రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేగుతోంది. కేవలం ఒకరిద్దరు గుమస్తాల వల్ల ఇది సాధ్యం కాదని, దీని వెనుక కీలక అధికారుల ప్రమేయం ఉందనే అనుమానాలుబలపడుతున్నాయి.

**కుంభకోణం సాగిందిలా.. :** రత్నగిరిపై సత్యనారాయణ స్వామివారి వ్రతాల టికెట్లు అమ్మకాలతో సమకూరిన ఆదాయంలో వ్రత పురోహితులకు వచ్చే 40 శాతం రెమ్యునరేషన్ బిల్లుల్లో ఈ అక్రమాల మాయాజాలానికి తెరలేపారు.

**నకిలీల ఎంట్రీ :** వ్రతాలు చేయని వ్యక్తులను, మాజీ సిబ్బందిని, చివరకు సంబంధం లేని వ్యక్తుల పేర్లను ఆధార్ తో సహా జాబితాలో చేర్చారు. అంతే వ్రతాల సెక్షన్ అధికారులు, గత ఈవో సుబ్బారావు పాత్రలపై కీలక అనుమానాలు తెర లేపుతున్నాయి.

**తేడిటే కళ్లుగప్పి:** ప్రతి నెలా అసలైన పురోహితుల జీతాలతో పాటే ఈ బినామీలకు కూడా నగదు జమయ్యేలా సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేశారు.

**కీలక అకౌంట్లు:** సవితాల వీర వెంకటరమణ వంటి పేర్లతో ఉన్న ఖాతాల్లోకి భారీగా నిధులు మళ్లినట్లు విచారణలో తేలింది.

**ఉక్కిరిబిక్కిరి చేస్తున్న ప్రశ్నలు :** ఈ వ్యవహారంలో గత ఈవో సుబ్బారావు, ఏఈఓ శ్రీనివాస్ మరియు ఆడిట్ విభాగం పాత్రపై పదునైన ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి :

**పర్యవేక్షణ ఎక్కడ?:** ప్రతి నెల వేతన బిల్లులను తనిఖీ చేసి సంతకం చేసే ఏఈఓ, సూపరింటెండెంట్ కళ్లకు ఈ నకిలీ పేర్లు ఎందుకు కనిపించలేదు?

**తేడిటే విఫలం :** దేవస్థానంలో ఉండే ఇంటర్నల్ ఆడిట్ ఏం చేస్తోంది? మూడేళ్లుగా లక్షలాది రూపాయలు పక్కదారి పడుతుంటే కనీసం ఒక్క ఆడిట్ అబ్జెక్షన్ కూడా ఎందుకు రాలేదు?

**డిజిటల్ వంచన :** జీతాల పంపిణీ సాఫ్ట్‌వేర్‌ను మ్యాన్యువల్‌గా మార్చే అధికారం ఎవరికి ఇచ్చారు? పాస్‌వర్డ్ దుర్వినియోగం అవుతుంటే ఐటీ విభాగం ఎందుకు మౌనంగా ఉంది?రత్నగిరిపై సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించే పురోహితులకు వచ్చే 40 శాతం రెమ్యునరేషన్ బిల్లుల్లో బినామీ అకౌంట్లో జొప్పించి ఈ అక్రమాలకు తెరలేపారు.

**చాప కింద నీరులా :** ప్రతీ నెల అసలైన పురోహితుల జీతాలతో పాటే సుమారు 30 వరకు ఉన్న దొంగ ఖాతాలకు కూడా లక్షల్లో నగదు జమ చేస్తూ, ఆ తర్వాత ఆ సొమ్మును అధికారులు, సిబ్బంది పంచుకున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

**చట్టం పంజా విసరాలి – ఈ సెక్షన్ల కింద విచారణ జరగాలి!**

ఈ దారుణమైన దోపిడీపై కేవలం అంతర్గత విచారణ జరిపి వదిలేస్తే సరిపోదు.

**చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలి:** – క్రిమినల్ కేసులు: 409 ప్రభుత్వ సొమ్ము నమ్మకద్రోహం పై సెక్షన్ 409, వ్రత పురోహితులను మోసం పై సెక్షన్ 420, నకిలీ పత్రాల సృష్టిడం పై సెక్షన్ 468 మరియు అవినీతి కుట్ర పై సెక్షన్ 120కింద తక్షణమే ఈవో త్రినాధరావు పోలీసులకు ఫిర్యాదు చేయాలి.

**అకౌంట్ జప్తు :** ఏ ఏ బినామీ అకౌంట్లకు డబ్బులు వెళ్లాయి? ఎంత వెళ్ళింది? వారి వివరాలు అన్నది బ్యాంక్ స్టేట్మెంట్లు తీసుకుని .. ఆడిట్ చేసి ఆ సొమ్మును వెంటనే రికవరీ చేయాలి.

**సిబ్బంది తొలగింపు :** వ్రతాల సెక్షన్‌లో పాతుకుపోయిన ఏఈవో శ్రీనివాస్,సూపరింటెండెంట్ స్టెనో సుబ్రహ్మణ్యం, గుమస్తా రమేష్లను వెంటనే విధుల నుంచి తొలగించి, విజిలెన్స్ విచారణకు ఆదేశించాలి.

**సూర్య డిమాండ్:** లోతైన ఆడిట్ జరగాల్సిందే!

పురోహితులు కన్నీరు పెడుతుంటే, అక్రమార్కులు భోగభాగ్యాలు అనుభవించడం సత్యదేవుడి క్షేత్రానికే అవమానం.

**డిజిటల్ వెరిఫికేషన్:** గత ఐదేళ్లుగా జరిగిన ప్రతి లావాదేవీని ఆడిట్ చేయాలి.

**కఠిన శిక్ష:** బినామీల వెనుక ఉన్న అసలు సూత్రధారులను కటకటాల్లోకి నెట్టాలి.

**వ్రత పురోహితులు గగ్గోలు పెడుతున్నారు..** వారి శ్రమను దోచుకున్న దొంగలను సత్యదేవుడు క్షమించడు. చట్టం తన పని తాను చేయాలని వారు వేడుకుంటున్నారు.

## మత్తు రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

● కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు

● ముగిసిన అభ్యుదయం సైకిల్ యాత్ర



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్‌ను మత్తు రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృఢ సంకల్పంతో ఉన్నారని, గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం డ్రగ్స్ కేంద్రంగా మారి యువత భవిష్యత్తు చిన్నాభిన్నమైందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. విశాఖ రేంజి పోలీసు యంత్రాంగం ఆధ్వర్యంలో 53 రోజులుగా 1300 కి.మీ. మేర సాగిన 'అభ్యుదయం' సైకిల్ యాత్ర శనివారం ఇచ్ఛాపురంలో ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక పైలాన్‌ను హోం మంత్రి వంగలపూడి అనిత తో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గంజాయి మూలాలను వెలికితీసి వాటిని పూర్తిగా నిర్మూలిస్తోందని, అలాగే యువతను నైపుణ్యం కలిగిన శక్తిగా మార్చేందుకు కృషి చేస్తోందని ఉద్ఘాటించారు. శ్రీకాకుళం యువత కేవలం శ్రమశక్తిపైనే కాకుండా, ఆధునిక సాంకేతికత, నైపుణ్యాల కలయికతో ప్రపంచస్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.ఇచ్ఛాపురం ఆడబిడ్డగా ఇక్కడ ముగింపు వేడుకలు జరగడం సంతోషంగా ఉందని హోం మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. గంజాయి మత్తులో విద్యార్థులు కన్నవారిపైనే దాడులు చేయడం కలచివేస్తోందని, యువత బంగారు భవితను నాశనం చేసుకోవద్దని కోరారు. మంత్రి లోకేష్ తన పాదయాత్రలో గంజాయి బాధితుల కష్టాలు చూసి ఆనాడే ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలని నిర్ణయించారన్నారు. ఐజీ గోపీనాథ్ జెట్టి మానస పుత్రికగా వచ్చిన ఈ యాత్ర ద్వారా గంజాయిని రాష్ట్రంలో జీరో స్థాయికి తీసుకువచ్చాం. ఈ సందర్భంగా రూ. 9.13 కోట్ల ఆస్తుల జప్తు, 53 వేల కేజీల గంజాయి ధ్వంసం వంటి గణాంకాలను ప్రస్తావించారు.ప్రభుత్వ విప్ బెందాలం అశోక్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ అరాచక పాలనలో యువత మత్తులో మునిగిపోయిందని, నేడు ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ ద్వారా ప్రజలు భయం వీడి 1972 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు. విశాఖ రేంజ్ ఐజీ గోపీనాథ్ జెట్టి మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల నిరోధం ఒక్క పోలీస్ శాఖతోనే సాధ్యం కాదని, ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమానికి సహకరించిన డీజీపీ, ఎస్పీలకు కృతజ్ఞతలు తెలిపారు. కేవలం డ్రగ్స్ మాత్రమే కాకుండా సైబర్ నేరాలు, రహదారి ప్రమాదాలపై కూడా చైతన్యం తెస్తున్నట్లు పేర్కొన్నారు.మీకు ఎటువంటి సమస్యలు పోలీసులు నుండి ఎటువంటి సమస్యలు రావని హామీ ఇచ్చారు.మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు చేపట్టిన ఈ యాత్రకు ప్రజల నుండి విశేష స్పందన లభించిందని, జిల్లా పోలీసు యంత్రాంగం నిరంతరం నిఘా కొనసాగిస్తుందని తెలిపారు.

# పెట్టుబడులకు గమ్యస్థానం ఏపీ

● సీఎం చంద్రబాబు , మంత్రి లోకేష్ నాయకత్వంతోనే ఇది సాధ్యం

● సంక్షేమం, అభివృద్ధి బ్యాలెన్స్ చేస్తూ పాలన సాగిస్తున్నాం : రాష్ట్ర మంత్రి టీజీ భరత్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : దేశంలో పెట్టుబడులకు గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్ మారిపోయిందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూల్లోని ఆయన కార్యాలయంలో మంత్రి మాట్లాడుతూ బ్యాంక్ ఆఫ్ బరోడా సీ.ఎం.ఐ.ఈ డేటా ఆధారంగా విడుదల చేసిన నివేదికలో దేశవ్యాప్తంగా గత తొమ్మిది నెలల్లో వచ్చిన పెట్టుబడుల్లో 25.3 శాతం వాటాతో ఏపీ అగ్రస్థానంలో ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ బలమైన నాయకత్వం వల్లే ఇది సాధ్యమైందని మంత్రి టీజీ భరత్ అన్నారు. మాటిచ్చిన విధంగా రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుండీ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చేందుకు తాము కృషి చేస్తున్నామన్నారు.సీబీఎన్ బ్రాండ్ చూసి ఏపీకి పెట్టుబడిదారులు తరలివస్తున్నారని పేర్కొన్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టాలంటేనే భయపడే పరిస్థితిని గత పాలకులు తీసుకొస్తే.. తమ ప్రభుత్వం వచ్చాక పారిశ్రామికవేత్తల్లో పూర్తి నమ్మకాన్ని కలిగించామన్నారు. విశాఖలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో రూ.13 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చామన్నారు. విశాఖలో జరిగిన ఒప్పందాలన్నీ గ్రౌండింగ్ అయ్యేలా తాము కృషి చేస్తున్నట్లు చెప్పారు. జూమ్ కాల్‌లో మాట్లాడి రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడితో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌ను రాష్ట్రానికి తీసుకొచ్చిన ఘనత మంత్రి నారా లోకేష్‌కు దక్కిందన్నారు. గూగుల్ రాకతో ఇప్పుడు అందరి దృష్టి ఏపీవైపు మళ్లిందన్నారు. బెస్ట్ పాలసీలు తీసుకురావడంతో పాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఎలాంటి అనుమతులు కావాలన్నా పెట్టుబడిదారులకు ఇబ్బంది కలగకుండా తొందరగా ఇస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. సంక్షేమం, అభివృద్ధిని బ్యాలెన్స్ చేసుకుంటూ పాలన సాగిస్తున్నామని మంత్రి టీజీ భరత్ చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామన్నారు.

# ఉద్యోగుల సంక్షేమమే మా ఆశ,శ్వాస..

● లక్షలాది ఉద్యోగుల బలగమే మా ఆలోచనలు, కార్యాచరణకు శక్తి ● ఉద్యోగుల సమస్యల పరిష్కారం వైపే మా అడుగులు ● ఎనిమిది నెలల కాలంలో రూ. 13 వేల కోట్లు తెచ్చుకున్నాం ● ఇదే స్ఫూర్తితో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల శ్రేయస్సుకు కృషిచేస్తాం ● ఏపీ ఎన్‌జీజీవో ఎన్‌టీఆర్ జిల్లా కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక ● జిల్లా నలుమూలల నుంచి భారీగా తరలివచ్చిన ఉద్యోగులు ● ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యాసాగర్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఉద్యోగుల సంక్షేమమే మా ఆశ, శ్వాస అని, లక్షలాది ఉద్యోగుల బలగమే తమ ఆలోచనలకు, కార్యాచరణకు శక్తిగా నిలుస్తోందని ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఎ. విద్యాసాగర్ అన్నారు. ఏపీ ఎన్‌జీజీవో అసోసియేషన్ ఎన్‌టీఆర్ జిల్లా శాఖ నూతన కార్యవర్గ ఎన్నికలు శనివారం నగరంలోని గాంధీనగర్ ఏపీ ఎన్‌జీవో హోంలో జరిగాయి. ఈ సందర్భంగా ఓల్డ్ బస్టాండ్ నుంచి ఎన్‌జీవో హోంవరకు జరిగిన ర్యాలీకి జిల్లా నలుమూలల నుంచి భారీగా ఉద్యోగులు తరలివచ్చారు. ర్యాలీలో పాల్గొన్న ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ మాట్లాడుతూ 75 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో ఏపీ ఎన్‌జీజీవో ఎన్నో చారిత్రక ఘట్టాలకు సాక్ష్యంగా నిలిచిందన్నారు. నేడు ఉద్యోగులు పొందుతున్న సౌకర్యాల్లో సింహభాగానికి సంఘ అవిరళ కృషి మాత్రమే కారణమన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు సంబంధించిన సమస్యల పరిష్కారంలో ఎన్‌జీజీవో ఎప్పుడూ ముందడుగే వేస్తుందని.. వెనకకు చూసే ప్రసక్తే లేదని.. గత ఎనిమిది నెలల కాలంలోనే ప్రభుత్వంతో చర్చల ద్వారా రూ. 13 వేల కోట్ల మేర ప్రయోజనాలు సాధించగలిగామని తెలిపారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులోనూ ఉద్యోగ, ఉపాధ్యాయ,పెన్షనర్ల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. చైల్డ్ కేర్ లీవ్ సాధనతో పాటు డీఏ విడుదల, వైద్య సేవలపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు, ఆర్‌టీసీ ఉద్యోగులకు పదోన్నతులకు సంబంధించిన సమస్యల పరిష్కారం వంటివి సాధించామన్నారు. ఇదే స్ఫూర్తితో మరో అడుగు ముందుకేసి ప్రధాన డిమాండ్లు సాధనకు కృషిచేస్తామన్నారు. 12వ పీఆర్‌సీ ఏర్పాటు, డీఏ బకాయిల విడుదల, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ,అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత, సంక్షేమ పథకాల అమలు, గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్, ప్రమోషనల్ ఛానల్, పెన్షనర్లకు అడిషనల్ క్వాంటం పునరుద్ధరణ వంటి సమస్యల పరిష్కారంపై దృష్టిపెట్టామని, త్వరలో ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన వస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు.

**ఎన్‌టీఆర్ జిల్లా కార్యవర్గానికి ప్రత్యేక స్థానం:**

ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డీవీ రమణ మాట్లాడుతూ ఉమ్మడి ఏపీ నుంచి కూడా అసోసియేషన్‌లో ఎన్‌టీఆర్ జిల్లా కార్యవర్గం ప్రత్యేక ప్రాధాన్యతను కలిగి ఉందని.. అలాంటి ఘన చరిత్ర కలిగిన జిల్లా శాఖలో సేవలందించిన ఎంతోమంది అగ్రనాయకులుగా ఎదిగారని.. ఇందుకు కారణం వారు ఉద్యోగులకు అందించిన సేవల్లో అంకితభావం చూపడమేనన్నారు. 200కు పైగా తాలూకా ఎన్నికలు పూర్తయి.. ఇప్పుడు జిల్లా శాఖలకు ఎన్నికలు జరుగుతున్నాయని, వచ్చే నెలలో రాష్ట్ర శాఖకు నోటిఫికేషన్ విడుదలవుతుందని.. ప్రజాస్వామ్య వాతావరణంలో కార్యవర్గాలకు ఎన్నికలు జరుగుతున్నాయని విద్యాసాగర్ తెలిపారు. సంఘ ఐక్యతే తమ విజయానికి మూలమని, ఉద్యోగుల హక్కుల సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు. జిల్లా కొత్త కార్యవర్గం.. ఉద్యోగుల ఆశలు, ఆశయాల సాధనకు కృషిచేసి, సంఘానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని, జిల్లా శాఖ ఔన్నత్యాన్ని పెంచాలని చెబుతూ విద్యాసాగర్ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

**జిల్లా శాఖ నూతన కార్యవర్గం:**

ఏపీ ఎన్‌జీజీవో అసోసియేషన్ ఎన్‌టీఆర్ జిల్లా శాఖకు జరిగిన ఎన్నికల్లో17 పోస్టులకు గాను ఒక్కో పోస్టుకు ఒక్కో నామినేషన్ దాఖలు కావడం జరిగిందని... అధ్యక్షునిగా బి.సత్యనారాయణరెడ్డి (కోఆపరేటివ్), సహాధ్యక్షుడిగా వీవీ ప్రసాద్ (ఐ అండ్ పీఆర్), కార్యదర్శిగా పి.రమేష్ (జలవనరులు), కోశాధికారిగా బి.సతీష్ కుమార్ (ఆర్ అండ్ బీ), కార్యనిర్వాహక కార్యదర్శిగా బీవీ రమణ (వైద్య ఆరోగ్యం), ఉపాధ్యక్షులుగా వి.నాగార్జున (ఐటీఐ), ఎం.గోపాలకృష్ణ (పశుసంవర్ధక), జి.రామకృష్ణ (పశుసంవర్ధక), ఆర్.శ్రీనివాసరావు (రెవెన్యూ), షేక్ జానీపాషా (జీఎస్‌డబ్ల్యూఎస్), మహిళా సహాధ్యక్షురాలిగా కె.శివలీల (వైద్య ఆరోగ్యం), సంయుక్త కార్యదర్శులుగా ఎం.రాజుబాబు (రవాణా), సీహెచ్ దిలీప్ కుమార్ (కమర్షియల్ ట్యాక్స్), డి.విశ్వనాథ్ (రిజిస్ట్రేషన్), సీహెచ్ మధుసూదనరావు (పాలిటెక్నికల్), ఎం.శ్రీనివాసరావు (పంచాయతీరాజ్), మహిళా సంయుక్త కార్యదర్శిగా సీహెచ్ శ్రీదేవి (ట్రెజరీ)లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి కె.జగదీశ్వరరావు ప్రకటించి.. నూతన కార్యవర్గంతో ప్రమాణస్వీకారం చేయించారు. సహాయ ఎన్నికల అధికారిగా బి.జానకి, పర్యవేక్షకులుగా వి.సుబ్బారెడ్డి వ్యవహరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఏపీ ఎన్‌జీవో మాజీ నాయకులు, జేఏసీ నాయకులు, నగర కార్యవర్గ సభ్యులు, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొని అభినందనలు తెలిపారు.

# నగదు రహిత వైద్య సేవల్లో భారీ పురోగతి

● డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ వ్యయంలో 60 శాతం పెరుగుదల ● 21 శాతం పెరిగిన లబ్దిదారులు ● నిర్దేశిత సమయంలో రోగుల వద్దకు చేరుకుంటున్న 108 వాహనాలు ● అగ్రిమెంట్ ప్రకారం 95 శాతం రోగులను గంటలో ఆసుపత్రులకు చేరుస్తున్న 108 అంబులెన్సులు ● 104 వాహనాల ద్వారా త్వరలో ఇంటి వద్దనే 41 వైద్య పరీక్షల అమలు, నిర్వహణను సమీక్షించిన మంత్రి సత్యకుమార్ యాదవ్




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కూటమి ప్రభుత్వ నిరంతర పర్యవేక్షణతో ప్రజలకు డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద ఉచిత వైద్య సేవలు అందించడంలో సానుకూలమైన మార్పు స్పష్టంగా కనిపిస్తోందని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. ఈ పథకం కింద కూటమి ప్రభుత్వ పాలనలో భారీగా పెరిగిన వ్యయం మరియు లబ్దిదారుల సంఖ్య ఇందుకు నిదర్శనమని మంత్రి తెలిపారు. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవల అమలును, 108 మరియు 104 సేవలను శనివారంనాడు వర్చువల్ గా సంబంధిత అధికారులతో మంత్రి వివరంగా సమీక్షించారు. 108 సేవలకు సంబంధించిన టెండర్ లో కూటమి ప్రభుత్వం గతానికి భిన్నంగా కఠినమైన నిబంధనలు విధించడంతో ఈ సేవలు ఎంతో మెరుగుపడ్డాయని మంత్రి వివరించారు.

**పెరిగిన లబ్దిదారులు, వ్యయం**

గత వైసిపి ప్రభుత్వం డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకం కింద ప్రొసీజర్ల సంఖ్యను 3,257కు పెంచి పూర్తి స్థాయిలో అమలు పరచిన 2022-23 మరియు 2023-24 కాలంలో ఫలితాలను, గత 19 నెలల కూటమి పాలనలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద సాధించిన ఫలితాలను మంత్రి తులనాత్మకంగా విశ్లేషించారు. 2022-24 కాలంలో ఆరోగ్యశ్రీ కింద మొత్తం 23,08,930 మంది కింద లబ్ధిపొందారు. దీని ప్రకారం సగటున నెలకు 96,205 మందికి ఆరోగ్యశ్రీ సేవలందాయి. కూటమి ప్రభుత్వ పాలనలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద గతేడాది డిసెంబరు వరకు మొత్తం 24,49,117 లబ్దిదారులకు వైద్య సేవలందాయి. ఈమేరకు సగటున నెలకు 1,16,624 మందికి నగదు రహిత వైద్య సేవలు అందడంతో లబ్దిదారుల్లో 21 శాతం వృద్ధి నమోదైందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు. గత ప్రభుత్వ హయాంలో ఆరోగ్యశ్రీ పథకం కింద నెలకు సగటున రూ.193 కోట్లు ఖర్చు నమోదుకాగా, కూటమి పాలనలో నెలవారీ ఖర్చు రూ.310 కోట్లకు చేరడంతో 60 శాతం పెరుగుదల నమోదైంది. ఈ విధంగా నెలవారీగా రూ.177 కోట్ల అదనపు ఖర్చుతో కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వం కంటే ఏడాదికి రూ.2,124 కోట్లు ఎక్కువగా వ్యయం చేస్తూ ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు.గత వైసిపి ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో ఆరోగ్యశ్రీ కింద మొత్తం రూ.11,577 కోట్ల ఖర్చు నమోదు చేయగా, కూటమి ప్రభుత్వం గత 19 నెలల్లోనే డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద రూ.6,530 కోట్ల వ్యయాన్ని నమోదు చేసింది. ఈ వ్యయం గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో చేసిన మొత్తం వ్యయంలో 56 శాతం. ఈ విధంగా డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద పెరుగుతున్న ఖర్చు, లబ్దిదారుల సంఖ్య ఈ పథకం అమలు పట్ల ప్రజల సానుకూల వైఖరికి అద్దంపడుతుందని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వివరించారు. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకం అమలును, ఫలితాలను ముఖ్య కార్య నిర్వాహక అధికారి(సిఇఒ) శ్రీ కొత్తమాసు దినేష్‌కుమార్, ఇతర అధికారులు మంత్రికి వివరించారు.

**కూటమి ప్రభుత్వ వైఖరితో 108 సేవల్లో సత్ఫలితాలు**

గత ప్రభుత్వ హయాంలో అరబిందో ఎమెర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ సంస్థ 108 సేవలను అందించడంలో ఎదురైన అనుభవాల నేపథ్యంలో కూటమి ప్రభుత్వం గతేడాది జూన్‌లో ఈ సేవల్ని భవ్య హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు టెండరు ప్రక్రియ ద్వారా అప్పగించింది. గత అనుభవాల్ని దృష్టిలో పెట్టుకుని కూటమి ప్రభుత్వం కఠినమైన టెండర్ నిబంధనల్ని రూపొందించింది. పర్యవసానంగా 108 సేవల్లో సానుకూల ఫలితాలొస్తున్నాయని అధికారులు మంత్రికి వివరించారు. గతేడాది జూన్ నుంచి 108 వాహనాలు అగ్రిమెంట్‌లో పొందుపర్చిన నిమయ నిబంధనల మేరకు రోగులకు చేరుతున్నాయని, ముఖ్యంగా గోల్డెన్ అవర్ (108 వాహనం కోసం ఫోన్ కాల్ వచ్చినప్పట్నించి గంటలోగా రోగిని ఆసుపత్రికి చేర్చడం) విషయంలో సత్ఫలితాలొస్తున్నాయని అధికారులు తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో ఫోన్ కాల్ వచ్చినప్పట్నించి 18 నిమిషాల్లో 108 వాహనం రోగి వద్దకు చేరాల్సి ఉండగా ఇప్పటి వరకు సగటున కేవలం 37 సెకన్ల ఆలస్యంతో ఆ వాహనాలు రోగుల వద్దకు చేరుతున్నాయని అధికారులు వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఈ వ్యవధి 23 నిమిషాలుగా నిర్దేశించబడగా సగటున కేవలం 13 సెకన్లు మాత్రమే ఆలస్యం అవుతోందని, గిరిజన ప్రాంతాల్లో 33 నిమిషాల్లో 108 అంబులెన్సులు రోగుల వద్దకు చేరాల్సి ఉండగా సగటున 2 నిమిషాల 34 సెకండ్లు ముందే చేరుతున్నాయని అధికారులు తెలపగా మంత్రి హర్షం వ్యక్తం చేశారు.దీనికి భిన్నంగా గత ప్రభుత్వ హయాంలో 108 వాహనాలు పట్టణ ప్రాంతాల్లో సగటున 12 నిమిషాల 45 సెకండ్లు, గ్రామీణ ప్రాంతాల్లో 12 నిమిషాల 39 సెకండ్లు, గిరిజన ప్రాంతాల్లో 9 నిమిషాల 30 సెకండ్లు ఆలస్యంగా చేరాయని అధికారులు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో మొత్తం 731 అంబులెన్సులు(108) నిరంతరం రోగులకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని నిబంధన ఉన్నా సగటున కేవలం 612 వాహనాలు మాత్రమే అందుబాటులో ఉన్నాయని అధికారులు మంత్రికి తెలిపారు. కూటమి ప్రభుత్వం రూపొందించిన నియమం మేరకు ప్రస్తుతం 108 వాహనాల ద్వారా 95.58 శాతం రోగులు సగటున 1 గంట 5 నిమిషాల్లో ఆసుపత్రులకు చేరుకుంటున్నారని అధికారులు తెలిపారు. గతంలో ఈ నిబంధన లేనందున కేవలం 15 శాతం రోగులు సగటున 1 గంట 57 నిమిషాల్లో ఆసుపత్రులకు చేరగలిగేవారని వారు వివరించారు.

**గత ప్రభుత్వానికి కాగ్ అక్షింతలు**

గత ప్రభుత్వ హయాంలో 108 అంబులెన్సుల పనితీరుపై కాగ్ తీవ్రమైన ఆరోపణలు చేసినట్లు అధికారులు మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు వివరించారు. అంబులెన్స్ కోసం ఫోన్ కాల్ వచ్చినప్పట్నించి నిర్దేశించిన సమయంలో అవి రోగులకు చేరలేదని, ఈ అంబులెన్సుల్లో వివిధ పరికరాలు ప్రమాణాల మేరకు పనిచేయలేదని, సిబ్బంది నియామకంలో కొరత ఉందని, ఏసీలు పనిచేయలేదని, క్రిటికల్ కేసుల్ని అడ్వాన్స్‌డ్ లైఫ్ సిస్టంతో కూడిన అంబులెన్స్‌లో కాకుండా కనీస సౌకర్యాలు మాత్రమే ఉన్న వాహనాలను కేటాయించారని గతేడాది జూన్‌లో కాగ్ విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. దీంతో పాటు ప్రతిరోజూ సగటున 200 ఎమెర్జెన్సీ టెలిఫోన్ కాల్స్ కు అరబిందో సంస్థ స్పందించేది కాదని అధికారులు మంత్రికి వివరించారు.గతంలో 108 సేవల్ని నిర్వహించిన అరబిందో సంస్థ వాహనాలకు తగు సమయంలో అవసరాల మేరకు మెయింటెనెన్స్ చర్యలు చేపట్టకపోవడంతో 42 వాహనాలు రిపేరుకు కూడా పనికిరాకుండా పోవడం, 615 అంబులెన్సులకు మేజర్ రిపేర్లు, 103 వాహనాలకు మైనర్ రిపేర్లు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో పాటు 190 కొత్త అంబులెన్సులను ప్రస్తుత ఏజెన్సీ సమకూర్చాల్సి వచ్చింది.

వెరసి ఈ ఏడాది జూన్‌లో మొత్తం 768 వాహనాల్లో 67 శాతం మాత్రమే వర్కింగ్ కండిషన్ లో ఉన్నాయి. తగు చర్యల ద్వారా పనిచేసే అంబులెన్స్ సంఖ్యను క్రమేణా పెంచుతూ ఈ ఏడాది నవంబరు నాటికి వంద శాతం 108 అంబులెన్సుల ద్వారా సేవలందిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

**108 టెండర్:కఠిన నిబంధనలు**

1) 108 సర్వీసుల టెండర్ కేటాయింపునకు సంబంధించి కూటమి ప్రభుత్వం కఠిన నిబంధనల్ని అమలు చేసింది. గత ప్రభుత్వం 50 కంటే తక్కువ 108 అంబులెన్సులు నడిపిన అనుభవం ఉన్నవారికి అవకాశాన్ని కల్పించగా కూటమి ప్రభుత్వం కనీసంగా 100 అంబులెన్సులు నడిపిన అనుభవం ఉండాలన్న నిబంధనను పెట్టి 800 వాహనాలను నడిపిన అనుభవం కలవారిని ప్రోత్సహించే విధంగా నిబంధనలు రూపొందించింది.

2) గత టెండర్ సమయంలో గత మూడేళ్లలో ఏడాదికి అంబులెన్సులు నడపడంద్వారా రూ.25 కోట్లు ఆదాయం ఉన్నవారికి అర్హత కల్పించగా కూటమి ప్రభుత్వం దీన్ని కనీసంగా రూ.100 కోట్ల మేరకు పెంచి అంతకంటే ఎక్కువ ఆదాయం చూపిన వారికి ప్రోత్సాహకాలు కల్పించింది.

3) గత ప్రభుత్వం ఒక్కో అంబులెన్స్‌కు ఒక ఎమెర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ మరియు డ్రైవర్‌ను నియమించాలని నిబంధన పెట్టగా కూటమి ప్రభుత్వం ఒక్కో అంబులెన్స్‌కు ఇద్దరేసి చొప్పున టెక్నీషియన్లు మరియు డ్రైవర్లు ఉండాలనే నియమం పెట్టింది. 4) అరబిందో సంస్థకు టెండర్ కేటాయించినప్పుడు గత ప్రభుత్వం గోల్డెన్ అవర్ నిబంధన పెట్టలేదు. దీనికి భిన్నంగా కూటమి ప్రభుత్వం టెలిఫోన్ కాల్ వచ్చిన గంటలోపే రోగిని 108 వాహనం ద్వారా ఆసుపత్రికి తరలించాలని నిబంధన పెట్టింది

**104 వాహనాల ద్వారా విస్తృత ప్రయోజనాలు**

ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశం మేరకు 104 వాహనాల ద్వారా త్వరలో ప్రతి ఒక్కరికీ 41 రకాల వైద్య పరీక్షలు చేసే ప్రక్రియను చేపడతామని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఈమేరకు జరుగుతున్న సన్నాహకాల గురించి మంత్రి వివరాలు తెలుసుకున్నారు.రాష్ట్ర ప్రజల ఆరోగ్య పరిరక్షణలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ, 108 మరియు 104 వాహన సేవలు ఎంతో కీలకమైనవని, వీటి అమలు, నిర్వహణ పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉంటూ నాణ్యమైన సేవల్ని అందించాలని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు.

# ఆర్ కృష్ణయ్య పోరాట ఫలితం – బీసీల రక్షణ చట్టం

● ప్రధాని నరేంద్రమోడీ, సీఎం బాబుతోనే బీసీ బిల్లు సాధ్యం

● ఏపీ బీసీ సంఘం అధ్యక్షులు డా.మారేష్ ఆధ్వర్యంలో కూటమి నేతలకు పాలాభిషేకం



తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీసీల రక్షణ చట్టం ముసాయిదా రూపకల్పనకు శ్రీకారం చుడుతున్న కూటమ ప్రభుత్వానికి కూటమి ప్రభుత్వాధినేతలైన ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 30 కి పైగా బీసీ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎన్ మారేష్ మాట్లాడుతూ బీసీల రక్షణ చట్టం బీసీల ఆత్మగౌరవానికి రక్షణ కవచం లాంటిదని ఈ నిర్ణయముతో ముఖ్యమంత్రి చంద్రబాబు బీసీల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోతారని తెలియజేశారు. స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటుతున్న బడుగు బలహీన వర్గాలు అడుగడుగునా అవమానాలకు గురవుతూ దోపిడికి గురవుతున్న సంఘ బహిష్కరణకు గురవుతున్నారు. బీసీల రక్షణ చట్టం ద్వారా బీసీలకు భరోసా దక్కుతుందని భావిస్తున్నాం ఆంధ్రప్రదేశ్ లోనే 140 బీసీ కుల సంఘాలు బీసీ రక్షణ చట్టానికి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాం.

బీసీలపై అట్రాసిటీ కేసులను పరిష్కరించడానికి జిల్లా స్థాయిలో ప్రత్యేక న్యాయస్థానాలను ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నాం. వచ్చే అసెంబ్లీ సమావేశాలలోనే బీసీ రక్షణ చట్టం బిల్లు చట్ట రూపం దాల్చాలని కోరుకుంటున్నాం. ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం ఆధ్వర్యంలో బీసీల రక్షణ చట్టం గురించి 140 కులాలకు అవగాహన కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తామని తెలియజేస్తున్నాం బీసీల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా బీసీ వ్యతిరేక శక్తులు ప్రవర్తిస్తే చట్టం ముందు వాళ్ళని దోషులుగా నిలబెడతామని తెలియజేస్తున్నాం బీసీ రక్షణ చట్టం రూపకల్పనలో బీసీ కమిషన్ సభ్యుడుగా నేను భాగస్వామ్యాన్ని అయినందుకు అదృష్టంగా భావిస్తున్నాను బీసీ రక్షణ చట్టం ద్వారా బీసీ లందరూ ఏకతాటిపైకి వచ్చి రక్షణ చట్టానికి బలంగా నిలబడాలని పిలుపునిస్తున్నాం. రాబోయే రోజుల్లో ప్రభుత్వ పథకాలలో గాని బహిరంగ ప్రదేశాలలో గాని సామాజిక బహిష్కరణల పేరుతో గాని, అక్రమ గింటవేతల పేరుతో గాని, బీసీలు అవమానిస్తే తగిన మూల్యం చెల్లించుకుంటారని తెలియజేస్తున్నాను. ముఖ్యంగా బీసీ మహిళలపై లైంగిక వేధింపులకు దాడులకు ప్రయత్నించిన చట్టం దృష్టిలో దోషులుగా నిలబడతారని తెలియజేస్తున్నట్లు డా.మారేష్ పేర్కొన్నారు.





# ద్వీపదేశం చుట్టూ యుద్ధ మేఘాలు

**యుద్ధ నౌకలను మోహరించి చైనా కవ్వింపు చర్య**

**అత్యంత సంక్లిష్ట భౌగోళిక రాజకీయ సమస్యగా మారిన వివాదం**

మేం తైవాన్‌ను విలీనం చేసుకోవడాన్ని ఎవరూ ఆపలేరు.. న్యూ ఇయర్ సందర్భంగా చైనా అధినేత జిన్‌పింగ్ చేసిన ప్రకటన ఇది. ఇది కేవలంమాటలకే పరిమితం కాలేదు. తైవాన్ చుట్టూ సైనిక విన్యాసాలను సైతం చైనా చేపట్టింది.ద్వీప దేశం చుట్టూ భారీగా యుద్ధ విమానాలు, యుద్ధ నౌకలను మోహరించి కవ్వింపు చర్యలకు దిగింది. 2049 నాటికి ఎట్టి పరిస్థితుల్లోనైనా సరే తైవాన్‌ను తనలో కలిపేసుకోవాలనే పట్టుదలతో చైనా ఉంది. ఈ నేపథ్యంలో అస తైవాన్ దేశం ఎలాఏర్పాటైంది? చైనా-తైవాన్ సమస్య ఏమిటి? ఇందులో అమెరికాప్రమేయం ఏమిటి? తైవాన్‌ను చైనాఆక్రమించుకుంటే భారత్‌కు వచ్చే ఇబ్బందులు ఏంటనేది చూద్దాం..!!

ప్రపంచంలోని అత్యంత సంక్లిష్టమైన భౌగోళిక రాజకీయ సమస్యల్లో చైనా, తైవాన్ వివాదం ఒకటి. ఈ వివాదం వెనుక దశాబ్దాల చరిత్రతోపాటు.. రాజకీయ వైరుధ్యం, ప్రపంచ దేశాల ఆర్థిక ప్రయోజనాఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి. తైవాన్ ఏర్పాటు గురించి తెకోవాలంటే.. ముందుగా చైనా స్వాతంత్ర్యం సాధించిన నాటి రోజులకు వెళ్లాలి. అప్పట్లో చైనాలో చైనా కమ్యూనిస్ట్ పార్టీ (సీసీపీ), నేషనలిస్ట్ పార్టీ అని రెండు పార్టీఉండేవి. కమ్యూనిస్టు పార్టీ అందరికి సమానత్వం కోసం, భూస్వాముల దగ్గర్నుంచి భూముతీసుకొని పేదలకు పంచడం కోసం పోరాడగా.. నేషనలిస్ట్ పార్టీకి భూస్వాము, నగరాల్లోని సంపన్నుల మద్దతు ఉండేది.

**చైనాలో అంతర్యుర్థం**

రెండో ప్రపంచ యుద్ధం కాలంలో చైనాపై జపాన్ దురాక్రమణకు దిగింది. దీంతో కమ్యూనిస్టు పార్టీ, నేషనలిస్ట్ పార్టీతమ మధ్యనున్న సైద్ధాంతిక విబేధాలను పక్కనబెట్టి.. జపాన్‌ను అడ్డుకోవడానికి కలిసి పని చేశాయి. అయితే అది తాత్కాలికమే. రెండో ప్రపంచ యుద్ధంలో జపాన్ ఓడిపోగానే.. చైనాను ఎవరు పరిపాలించాలనే విషయమై మొదలైన గొడవ అంతర్యుద్ధానికి దారి తీసింది. అప్పట్లో చియాంగ్ కై షేక్ నాయకత్వంలోని నేషనలిస్ట్ పార్టీ (కుయోమింటాంగ్ - కేఎంటీ) ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయింది. ధరపెరిగి ప్రజఇబ్బందుపడ్డారు. ఈ పరిస్థితుల్లో మావో నాయకత్వంలోని కమ్యూనిస్టు.. క్రమశిక్షణ కలిగిన సైన్యం, రైతుల మద్దతుతో నగరాలను ముట్టడించారు.



**రెండు చైనాఏర్పాటు**

1949 నాటికి కమ్యూనిస్టుచైనా ప్రధాన భూభాగాన్ని దాదాపుగా ఆక్రమించారు. ఈ అంతర్యుద్ధంలో గెలిచిన కమ్యూనిస్టుపీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనాను ఏర్పాటు చేశారు. అదే సమయంలో ఓడిన కేఎంటీ నాయకు, వారి మద్దతుదారుచైనా ప్రధాన భూభాగానికి సమీపంలో ఉన్న తైవాన్ ద్వీపానికి పారిపోయి.. రిపబ్లిక్ ఆఫ్ చైనా పేరిట ప్రభుత్వం ఏర్పాటు చేశారు. దీంతో రెండు చైనాఏర్పడినట్లయ్యింది.చియాంగ్ ప్రభుత్వం తైవాన్‌లో భూ సంస్కరణచేపట్టింది. అమెరికా సాయంతో.. పరిశ్రమఏర్పాటు చేసి.. తైవాన్‌ను ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక శక్తుల్లో ఒకటిగా మార్చే దిశగా గట్టి పునాదువేసింది. కమ్యూనిస్టుల కారణంగా చైనా నుంచి పారిపోయి వచ్చిన చియాంగ్.. తైవాన్లో కమ్యూనిజం వ్యాప్తి చెందకుండా చూశారు. ఇందుకోసం 1987 వరకు అంటే 38 ఏళ్లపాటు తైవాన్‌లో మార్షల్ లా విధించారు. అయితే చైనా వేరు, తాము వేరు అన్నట్టుగా ఉండలేదు. చియాంగ్ కై-షేక్ మరణించే వరకూ.. తనే అసలైన చైనా పాలకుడిని అని.. ఏదో ఒక రోజు ప్రధాన భూభాగాన్ని మళ్ళీ స్వాధీనం చేసుకుంటానని చెబుతూనే ఉండేవారు. చియాంగ్ మరణం తర్వాత తైవాన్ సైనిక పాలనను వదిలేసి.. ప్రజాస్వామ్యం వైపు మళ్లింది. 1971 వరకు ఐక్యరాజ్యసమితిలో తైవాన్ (రిపబ్లిక్ ఆఫ్ చైనా)కే ప్రాతినిధ్యం ఉండేది. కానీ ఆ తర్వాత చైనా (పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా) ప్రాబల్యం పెరగడంతో.. తైవాన్‌కు గుర్తింపు తగ్గిపోయింది. క్రమంగా చాలా దేశాఅధికారికంగా చైనాను గుర్తిస్తూ.. తైవాన్‌తో అనధికారిక వాణిజ్య సంబంధాకొనసాగించడం మొదపెట్టాయి.



**వన్ా చైనా ప్రిన్సిపుల్ తెచ్చిన బీజింగ్**

మరోవైపు చైనా (పీఆర్‌సీ) మాత్రం.. తైవాన్ ఎప్పటికీ తమ దేశంలో భాగమేనని గట్టిగా వాదిస్తోంది. 17వ శతాబ్దంలో క్వింగ్ రాజవంశం చైనాను పరిపాలించింది. అప్పుడు తైవాన్ చైనాలో భాగంగా ఉండేదని డ్రాగన్ పాలకువాదిస్తున్నారు. తైవాన్ తమదే అని ప్రపంచానికి చాటి చెప్పడం కోసం.. బీజింగ్ వన్ చైనా ప్రిన్సిపుల్‌ను తీసుకొచ్చింది. దీని ప్రకారం తైవాన్ ప్రత్యేక దేశం కాదు, చైనాలో భాగం మాత్రమే. దీనికి అంగీకరించని దేశాలతో చైనా దౌత్య సంబంధాలను తెంచుకుంటుంది. తైవాన్‌కు ఆయుధాలను విక్రయించే దేశాలను చైనా శత్రువుగా చూడటం మొదపెట్టింది. బీజింగ్ వన్ చైనా ప్రిన్సిపుల్ నేపథ్యంలో.. అమెరికా వన్ చైనా పాలసీని తెర మీదకు తెచ్చింది. దీని ప్రకారం.. తైవాన్ చైనాలో భాగం అనే వాదనను అమెరికా గమనించింది. దీని అర్థం తైవాన్ చైనాలో భాగమని అమెరికా అధికారికంగా అంగీకరించడం కాదు. తైవాన్‌లో అమెరికాకు అధికారిక రాయబార కార్యాలయం లేదు. కానీ అమెరికన్ ఇన్‌స్టిట్యూట్ ఇన్ తైవాన్ (ఏఐటీ) పేరుతో ఏర్పాటు చేసిన కార్యాలయం దౌత్య పనులను చక్కబెడుతోంది. మరోవైపు భారత్ కూడా 1950ల నుంచే వన్ చైనా పాలసీని పాటిస్తోంది. అయితే సరిహద్దుల్లో అలజడుల నేపథ్యంలో ఇటీవల తన అధికారిక ప్రకటనల్లో వన్ చైనా అనే పదాన్ని వాడటం తగ్గించింది.

**తైవాన్‌తో చైనాకు చిక్కులే..**

తైవాన్ స్వతంత్ర దేశంగా అవతరించడం.. చైనాను చిక్కుల్లో పడేస్తుంది. తైవాన్ బాటలోనే.. టిబెట్ జిన్జియాంగ్ లాంటి ఇంత ప్రాంతాస్వతంత్రం కోసం గళం విప్పే అవకాశం ఉంది. అమెరికా లాంటి దేశాతైవాన్‌ను ఉపయోగించుకొని.. చైనాకు అత్యంత చేరువగా సైనిక విన్యాసాచేపట్టే అవకాశం ఉంది. ఇది భద్రత కోణంలో చైనాకు ఆందోళన కలిగించే అంశం. అదే సమయంలో తైవాన్ గనుక చైనాలో కలిసిపోతే.. ప్రపంచ ముఖచిత్రం పూర్తిగా మారిపోతుందని చెప్పొచ్చు.

**తైవాన్ా. అమెరికాకు ఎందుకు ముఖ్యమంటే..?**

చైనా దూకుడును అడ్డుకోవడానికి అమెరికాకు తైవాన్ ముఖ్యమైంది. అమెరికాకు తైవాన్ అనేది.. చైనాకు అత్యంత చేరువగా ఉండే మునగని ఓ యుద్ధ నౌక లాంటిది. తైవాన్ జలాల్లో అమెరికా యుద్ధ నౌకలను మోహరించి.. చైనాపై ఓ కన్నేసి ఉంచగలదు. తైవాన్ స్వతంత్రంగా ఉన్నంత కాలం.. చైనీస్ నేవీ స్వేచ్ఛగా పసిఫిక్ సముద్రంలోకి ప్రవేశించలేదు. తైవాన్ వ్యూహాత్మకమైన ప్రదేశంలో.. ఃఫస్ట్ ఐలాండ్ చైన్ః మధ్యలో ఉంది. చైనా తన నౌకాదళాన్ని పసిఫిక్ మహాసముద్రంలోకి పంపించకుండా అడ్డుకోవడానికి తైవాన్ అడ్డుగోడలా ఉంటుంది.ఇన్ని కారణాఉన్నాయి కాబట్టే.. 1979లో చైనాతో దౌత్య సంబంధాప్రారంభించిన అమెరికా.. తైవాన్‌తో పూర్తి స్థాయిలో సంబంధావదిలేసుకోవడం ఇష్టం లేక.. తైవాన్ రిలేషన్స్ యాక్ట్‌ను తీసుకొచ్చింది. దీని ప్రకారం.. తైవాన్ తనను తాను రక్షించుకోవడానికి అవసరమైన ఆయుధాలను అమెరికా సరఫరా చేస్తుంది. ఒకవేళ తైవాన్‌ను చైనా బలవంతంగా ఆక్రమించాలని ప్రయత్నిస్తే.. అమెరికా దాన్ని తీవ్రంగా పరిగణిస్తుంది. అయితే గత 20-30 ఏళ్లలో చైనా తన సైనిక శక్తిని విపరీతంగా పెంచుకుంది. పదే పదే యుద్ధ విమానాలను తైవాన్ గగనతలంలోకి పంపిస్తూ.. భయభ్రాంతులకు గురి చేస్తోంది. చైనాలో కమ్యూనిస్టు పాలన మొదలై 100 ఏళ్లు అయ్యే నాటికి.. అంటే 2049 నాటికి తైవాన్‌ను చైనాలో విలీనం చేసుకోవాలని జిన్‌పింగ్ లక్ష్యంగా పెట్టుకున్నారు.



**ప్రపంచాన్ని శాసించేదెవరో తేలేది తైవాన్ా మనుగడ ఆధారంగానే...**

ఒక్క మాటలో చెప్పాలంటే.. తైవాన్ అనేది కేవలం ఓ చిన్న ద్వీపదేశం మాత్రమే కాదు. అమెరికా, చైనాల్లో ప్రపంచాన్ని ఎవరు శాసిస్తారనేది కూడా తైవాన్ మనుగడపై ఆధారపడి ఉంది. ఎందుకంటే తైవాన్ స్వతంత్ర దేశంగా ఉన్నంత వరకు అమెరికా ఆధిపత్యం సాగుతుంది. ఒకవేళ చైనాలో విలీనమైతే.. డ్రాగన్ బలం మరింత పెరుగుతుంది. అది అమెరికా అగ్రరాజ్య హోదాకు గండి కొడుతుంది. అందుకే తైవాన్‌ను కవ్వించేలా చైనా సైనిక విన్యాసాచేపట్టినప్పుడల్లా అమెరికా కూడా గట్టిగా స్పందిస్తోంది. తైవాన్‌ను గనుక చైనా ఆక్రమిస్తే.. ఆసియా-పసిఫిక్‌లో సమతుల్యత దెబ్బతింటుంది. ఇది అమెరికా, భారత్‌లపై మాత్రమే కాకుండా.. జపాన్‌పైనా, చైనాతో సరిహద్దుపంచుకుంటున్న ఇతర దేశాలపైనా తీవ్రంగా ప్రభావం చూపుతుంది.

**అనవసర ఉద్రిక్తతవద్దంటూ అమెరికా హెచ్చరిక**

చైనా సైనిక కార్యకలాపా, వారి హెచ్చరికప్రాంతీయ శాంతికి భంగం కలిగిస్తున్నాయని అమెరికా పేర్కొంది. తైవాన్‌పై బలవంతపు ఒత్తిడిని విడిచి పెట్టి, అర్థవంతమైన చర్చలకు చైనా ముందుకు రావాలి. తైవాన్ జలసంధిలో యథాతథ స్థితిని బలవంతంగా మార్చాలని చూస్తే ఊరుకోం అని అమెరికా విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. తైవాన్ స్వయంప్రతిపత్తికి అండగా ఉంటామని పునరుద్ఘాటించింది.



## భారత్‌పై తైవాన్ ప్రభావం ఎంతంటే..?



భారత్ సెమీకండక్టర్ల కోసం తైవాన్‌పైనే ఎక్కువగా ఆధారపడుతోంది. తైవాన్, చైనా మధ్య యుద్ధం వస్తే.. సెమీకండక్టర్ల కొరత కారణంగా.. ఫోన్లు, కార్లు, ల్యాప్‌టాప్, వాషింగ్ మెషీన్లు మొదలైన వాటి ధరభారీగా పెరిగిపోతాయి. క్షిపణు, యుద్ధ విమానా, రాడార్లలో వాడే అత్యాధునిక చిప్‌లను సైతం భారత్ తైవాన్ నుంచి దిగుమతి చేసుకుంటోంది. ఏ కారణం చేతనైనా తైవాన్ నుంచి సెమీకండక్టర్ల సరఫరా ఆగిపోతే.. ఆర్థిక వ్యవస్థపైనా, రక్షణ రంగంపైనా ప్రతికూల ప్రభావం పడుతుంది. అంతే కాదు తైవాన్‌ను ఆక్రమించుకున్న తర్వాత చైనా.. భారత సరిహద్దుల వద్ద దూకుడుగా వ్యవహరించే ముప్పు కూడా ఉంది. ఇది భారత్‌పై ఒత్తిడిని పెంచుతుంది. తైవాన్, చైనా మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో అప్రమత్తమైన భారత్.. ఇండియా సెమీకండక్టర్ మిషన్‌ను ప్రారంభించింది. మన దేశంలోనే సెమీకండక్టర్లను ఉత్పత్తి చేయడం కోసం ఫాక్స్‌కాన్ లాంటి తైవాన్ కంపెనీలతోపాటు ఇతర సంస్థలతో ఒప్పందాచేసుకుంటోంది.



**రికార్డు స్థాయిలో క్షిపణుల ప్రయోగం**

చైనా చేపట్టిన ఈ రెండు రోజుల లైవ్-ఫైర్ విన్యాసాగతంలో ఎన్నడూ లేనంత తీవ్రంగా సాగాయి. తైవాన్ రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. చైనా ఏకంగా 27 క్షిపణులను ప్రయోగించింది. ఇందులో 10 తైవాన్‌కు అత్యంత సమీపంలో (24 నాటికల్ మైళ్ల పరిధిలో) పడటం కలకలం రేపింది. అలాగే శుక్రవారం ఉదయం నాటికి తైవాన్ చుట్టూ 130 యుద్ధ విమానా, 14 యుద్ధ నౌక, ఒక అధికారిక నౌక, 2 చైనా బోట్లు తిరుగుతున్నట్లు గుర్తించారు. తైవాన్ స్వాతంత్ర్యం కోరుకునే శక్తులకు ఇదొక కఠినమైన హెచ్చరిక అని చైనా అభివర్ణించగా.. తైవాన్ తన సాయుధ దళాలను అప్రమత్తం చేసి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తోంది.

**కశ్మీర్‌లో ఉగ్రవాదానికి చెక్.. రంగంలోకి విలేజ్ డిఫెన్స్ా గార్డ్స్**

ఒక్క అమెరికా మాత్రమే కాకుండా ప్రపంచంలోని ప్రధాన దేశాలన్నీ చైనా దూకుడును ఖండించాయి. యూరోపియన్ యూనియన్ (ఈయూ), బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఫిలిప్పీన్స్ ఈ విన్యాసాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. తైవాన్ జలసంధిలో శాంతి అనేది ప్రపంచ భద్రతకు, ఆర్థిక అభివృద్ధికి అత్యంత కీలకమని, సైనిక చర్యల ద్వారా యథాతథ స్థితిని మార్చడం ప్రపంచ దేశాలకు ఆమోదయోగ్యం కాదని ఈ దేశాస్పష్టం చేశాయి. డిసెంబర్ 31వ తేదీతో ముగిసిన ఈ విన్యాసాఏడాది ప్రారంభంలోనే ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో యుద్ధ మేఘాకమ్ముకునేలా చేశాయి. డ్రాగన్ చర్యతదుపరి ఏ మపు తిరుగుతాయోనని ప్రపంచ దేశాఉత్కంఠగా గమనిస్తున్నాయి.

**బి వి రమణ 9440710015...**

## తైవాన్ చైనాలో విలీనమైతే..?



తైవాన్ చైనాలో విలీనమైతే.. ప్రజాస్వామ్య వ్యవస్థ కాస్తా.. కమ్యూనిస్టు నియంతృత్వం చేతుల్లోకి వెళ్తుంది. ఇది ప్రజాస్వామ్య విలకు విఘాతం. అంతే కాదు పసిఫిక్ మహాసముద్రంలో అమెరికా ఆధిపత్యం తగ్గిపోతుంది. చైనా పక్కనున్న అమెరికా మిత్రదేశాలైన జపాన్, సౌత్ కొరియాలకు వాషింగ్టన్‌పై నమ్మకం తగ్గిపోతుంది. అంతేకాదు.. తైవాన్ ఎఫెక్ట్ లేకపోతే, పసిఫిక్ మహాసముద్రంలో చైనా నౌకాదళం దూకుడుగా ముందుకెళ్లేందుకు వీకగుతుంది. ఇది అమెరికా నౌక స్థావరాలకు ముప్పుగా పరిణమిస్తుంది.తైవాన్‌ను సెమీకండక్టర్ల తయారీ సూపర్ హబ్ అని చెప్పొచ్చు. ప్రస్తుతం ప్రపంచంలోని 90 శాతానికి పైగా అత్యాధునిక కంప్యూటర్ చిప్స్ తైవాన్‌లోనే తయారవుతున్నాయి. స్మార్ట్‌ఫోన్లు మొదసూపర్ కంప్యూటర్ల వరకు అన్నీ తైవాన్‌పైనే ఆధారపడి ఉన్నాయి. తైవాన్ స్వతంత్రంగా ఉన్నంత కాలం.. ఈ సప్లయ్ చైన్‌కు ఇబ్బంది ఉండదు. ఒకవేళ తైవాన్‌ను చైనా ఆక్రమిస్తే.. సెమీకండక్టర్ల తయారీ చైనా గుప్పిట్లోకి వెళ్తుంది.

# న్యూజిలాండ్ సిరీస్‌కు భారత జట్టు




భారత వైస్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ 50 ఓవర్ల ఫార్మాట్లోకి తిరిగి వచ్చాడు. జనవరి 11 నుండి ప్రారంభమయ్యే న్యూజిలాండ్తో జరగబోయే మూడు మ్యాచ్ల వన్డే సిరీస్ కోసం భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) 15 మంది సభ్యులతో కూడిన జట్టును ప్రకటించింది. అయితే, జట్టులో అతని ఎంపిక ఫిట్నెస్పై ఆధారపడి ఉంటుంది. తొలి వన్డే వడోదరలో జరగనుంది, మరియు శుభ్మన్ గిల్ నాయకత్వంలో భారత్ 2026లో తమ వన్డే ప్రస్థానాన్ని ప్రారంభించనుంది. సీనియర్ పురుషుల సెలక్షన్ కమిటీ జనవరి 11న వడోదరలోని బీసీఏ స్టేడియంలో ప్రారంభం కానున్న న్యూజిలాండ్తో జరగబోయే ఐడీఎఫ్సీ ఫస్ట్ బ్యాంక్ మూడు మ్యాచ్ల వన్డే సిరీస్ కోసం భారత జట్టును ఎంపిక చేసింది. హార్దిక్ పాండ్యా ఒక మ్యాచ్లో 10 ఓవర్లు బౌలింగ్ చేయడానికి బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ) నుండి అనుమతి పొందలేదు.

టీ20 ప్రపంచ కప్పు దృష్టిలో ఉంచుకుని సెలెక్టర్లు జస్ప్రీత్ బుమ్రా మరియు హార్దిక్ పాండ్యాకు విశ్రాంతి ఇచ్చారు. బీసీసీఐ విడుదల చేసిన పత్రికా ప్రకటనలో పాండ్యా 10 ఓవర్లు బౌలింగ్ చేయడానికి బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ) నుండి అనుమతి పొందలేదని, అందువల్ల ఫిబ్రవరి 7 నుండి ప్రారంభమయ్యే ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్కు ముందు అతని పనిభారాన్ని నిర్వహించడం ముఖ్యమని పేర్కొంది. దక్షిణాఫ్రికా సిరీస్లో ఆడిన రుతురాజ్ గైక్వాడ్ను జట్టు నుండి తొలగించారు. డిసెంబర్ 2025లో దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డేలకు దూరమైన తర్వాత మహ్మద్ సిరాజ్ వన్డేలకు తిరిగి వచ్చాడు. ప్రసిద్ధ్ కృష్ణ, అర్ష్దీప్ సింగ్ మరియు హర్షిత్ రాణా కలిసి స్వదేశంలో బ్లాక్క్యాప్స్కు బలమైన పేస్ దాడిని అందించనున్నారు. బెంగాల్ తరపున ఆడుతూ ప్రస్తుత దేశవాళీ సీజన్లో అద్భుతంగా రాణిస్తున్నప్పటికీ మహ్మద్ షమీని సెలెక్టర్లు విస్మరించారు. భారత స్పిన్ దాడిలో లెఫ్ట్ ఆర్మ్ రిస్ట్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్, లెఫ్ట్ ఆర్మ్ ఆర్థడాక్స్ స్పిన్నర్ రవీంద్ర జడేజా మరియు ఆఫ్ స్పిన్నర్ వాషింగ్టన్ సుందర్ ఉన్నారు. పాండ్యాకు విశ్రాంతి ఇవ్వడంతో, నితీష్ కుమార్ రెడ్డి జట్టులో సీమ్ బౌలింగ్ ఆల్ రౌండర్ ఎంపికను అందిస్తాడు. శుభ్మన్ గిల్, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్ మరియు శ్రేయాస్ అయ్యర్ పటిష్టమైన బ్యాటింగ్ విభాగాన్ని ఏర్పాటు చేస్తారు. న్యూజిలాండ్ సిరీస్ కోసం భారత జట్టు శుభ్మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), శ్రేయాస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, మహ్మద్ సిరాజ్, హర్షిత్ రాణా, ప్రసిద్ధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, అర్ష్దీప్ సింగ్, యశస్వి జైస్వాల్.



# తిరుపతిలో కొత్తగా స్పోర్ట్స్ అకాడమీ

**: భూమిపూజ చేసిన శాప్ ఛైర్మన్ రవినాయుడు**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తిరుపతిలో అత్యాధునిక స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు కానుంది. శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో రూ.5 కోట్లతో ఈ అకాడమీని ఏర్పాటు చేయనున్నారు. శాప్ నేతృత్వంలో ఈ అకాడమీ ఏర్పాటు కానుంది. ఈ నేపథ్యంలో శాప్ ఛైర్మన్ రవినాయుడు స్పోర్ట్స్ అకాడమీకి శుక్రవారం శంకుస్థాపన చేశారు. జూన్ నాటికి పనులు పూర్తి చేసి.. తిరుపతి స్పోర్ట్స్ అకాడమీని అందుబాటులోకి తెస్తామన్నారు. మరోవైపు తిరుపతిలో స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి కూడా కసరత్తు జరుగుతోంది. రాష్ట్రంలో క్రీడా రంగం అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. గ్రామీణ ప్రాంత యువతలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు అనేక చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే ప్రతి జిల్లాలోనూ స్టేడియం నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. నగరం తిరుపతిలో క్రీడారంగం అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా తిరుపతిలో అత్యాధునిక స్పోర్ట్స్ అకాడమీ నిర్మిస్తోంది. శాప్ ఛైర్మన్ రవి నాయుడు తిరుపతిలో స్పోర్ట్స్ అకాడమీ నిర్మాణానికి భూమిపూజ చేశారు. తిరుపతిలోని శ్రీశ్రీనివాస క్రీడా సముదాయంలో ఈ స్పోర్ట్స్ అకాడమీని నిర్మిస్తున్నారు. రూ.5 కోట్ల వ్యయంతో తిరుపతిలో స్పోర్ట్స్ అకాడమీని నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడిన శాప్ ఛైర్మన్ రవి నాయుడు.. తిరుపతిలో జాతీయ స్థాయి ప్రమాణాలతో స్పోర్ట్స్ అకాడమీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పటియాలా తర్వాత తిరుపతిలోని స్పోర్ట్స్ అకాడమీ సమగ్ర శిక్షణ కేంద్రంగా నిలుస్తుందని అన్నారు. 200 మంది క్రీడాకారులకు వసతి కల్పించేలా వసతి గృహం, జాతీయ ప్రమాణాలతో వెయిట్ లిఫ్టింగ్ హాల్, కాన్ఫరెన్స్ హాల్, బ్యాడ్మింటన్, జూడో, లాన్ టెన్నిస్, చెస్ వంటి ఆటల కోసం ఇండోర్, అవుట్ డోర్ సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు. జూన్ నాటికి ఈ అకాడమీని అందుబాటులోకి తెస్తామని వెల్లడించారు. మరోవైపు క్రీడారంగం అభివృద్ధికి, యువ క్రీడాకారులకు ప్రపంచ స్థాయి శిక్షణ అందించేందుకు ఏపీ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని శాప్ ఛైర్మన్ రవి నాయుడు అన్నారు. తిరుపతిలో ఏర్పాటు చేసే మల్టీ స్పోర్ట్స్ ట్రైనింగ్ అకాడమీ.. ఆధునిక వసతులతో, ప్రొఫెషనల్ కోచింగ్‌తో సమగ్ర శిక్షణ అందిస్తుందని రవి నాయుడు వివరించారు. రాష్ట్రం నుంచి భవిష్యత్ ఛాంపియన్లను తయారు చేసేందుకుఈ ప్రాజెక్టు ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు. తిరుపతిలో ఏర్పాటు చేస్తున్న ఈ అకాడమీ జూన్ నాటికి అందుబాటులోకి తెస్తామన్నారు. మరోవైపు తిరుపతిలో స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి ఏపీ ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తున్న సంగతి తెలిసిందే. దామినేడులో భూమిని కూడా కేటాయించింది.

# 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ ప్రపంచ రికార్డు

బెనోనిలోని విల్లోమూర్ పార్క్లో ఇండియా అండర్-19 మరియు దక్షిణాఫ్రికా అండర్-19 మధ్య జరిగిన తొలి యూత్ వన్డేలో భారత యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీ మరో ప్రపంచ రికార్డును సృష్టించాడు. 14 ఏళ్ల ఈ యువకుడు పాకిస్తాన్ క్రికెటర్ను అధిగమించి, జాతీయ జట్టుకు ఏ స్థాయిలోనైనా నాయకత్వం వహించాడు. రెగ్యులర్ కెప్టెన్ ఆయుష్ మాత్రే మరియు వైస్ కెప్టెన్ విహాన్ మల్హోత్రా ఇద్దరూ గాయాల కారణంగా జట్టుకు దూరంగా ఉండటంతో సూర్యవంశీని జట్టు కెప్టెన్గా నియమించారు. ఈ జంట అండర్-19 ప్రపంచ కప్కు తిరిగి జట్టులోకి వస్తారని భావిస్తున్నారు, కాబట్టి సూర్యవంశీ ప్రస్తుతానికి స్టాండ్-ఇన్ కెప్టెన్గా ఆడుతున్నాడు. సూర్యవంశీ అహ్మద్ షెహజాద్ను అధిగమించాడు భారత యువకుడు ప్రపంచ రికార్డును సృష్టించాడు, యూత్ వన్డేలో జట్టుకు నాయకత్వం వహించిన అతి పిన్న వయస్కుడిగా నిలిచాడు. 16 ఏళ్లు నిండకముందే అంతర్జాతీయ 19 మ్యాచ్లో తన జట్టును ఏ ఫార్మాట్లోనైనా నడిపించిన ప్రపంచవ్యాప్తంగా తొలి ఆటగాడు కూడా అతను. పాకిస్తాన్ స్టార్ అహ్మద్ షెహజాద్ గతంలో ఈ రికార్డును కలిగి ఉన్నాడు, 2007లో బ్రిస్బేన్లో ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్లో పాకిస్తాన్ -19 జట్టుకు నాయకత్వం వహించాడు. ఈ జాబితాలో మెక్ఫీ (ఆస్ట్రేలియా), మదేనా (శ్రీలంక), మిల్స్ (న్యూజిలాండ్), రిచర్డ్స్ (కెనడా), టౌ (పాపువా న్యూ గినియా), విల్జోయెన్ (నమీబియా), మరియు వెస్ట్ (ఐర్లాండ్) కూడా యూత్ జట్లకు నాయకత్వం వహించారు కానీ కెప్టెన్సీ సమయంలో వారి వయస్సు నమోదు కాలేదు.

సూర్యవంశీ విజయాలు 19 స్థాయిలో అంతర్జాతీయ క్రికెట్లోని ఏ ఫార్మాట్లోనైనా జట్టును నడిపించిన అతి పిన్న వయస్కుడు కూడా అతను. యూత్ టెస్ట్ (16 సంవత్సరాలు, 3 రోజులు) మరియు యూత్ 20లు (16 సంవత్సరాలు, 215 రోజులు)లో దేశాన్ని నడిపించిన అతి పిన్న వయస్కుడు పాకిస్తాన్కు చెందిన సాద్ బేగ్. గతంలో భారత జట్టుకు యూత్ వన్డేలో నాయకత్వం వహించిన అతి పిన్న వయస్కుడైన ఆటగాడు అభిషేక్ శర్మ. 2016లో దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్లో 16 సంవత్సరాల 105 రోజుల్లో జూనియర్ జట్టుకు కెప్టెన్గా వ్యవహరించాడు. ఏ ఫార్మాట్లోనైనా 17 ఏళ్లు నిండకముందే భారత జట్టుకు కెప్టెన్గా వ్యవహరించిన ఇతర ఆటగాళ్లు తన్మయ్ శ్రీవాస్తవ, ఆర్యన్ జురెల్ మరియు పార్థివ్ పటేల్ మాత్రమే. యూత్ వన్డేల్లో అత్యధిక సిక్సర్లు బాదిన ఆటగాడిగా వైభవ్ అనేక రికార్డులను బద్దలు కొట్టాడు. అలాగే, అతను లో టెస్ట్ మరియు వన్డే క్రికెట్ రెండింటిలోనూ అతి పిన్న వయస్కుడైన సెంచరీ సాధించాడు.



# ముస్తాఫిజుర్ విడుదల



గత డిసెంబర్లో దుబాయ్లో జరిగిన ఐపీఎల్ 2026 మినీ వేలంలో బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజుర్ రెహమాన్కు అంతా సాఫీగా సాగింది, అతన్ని కోల్కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) జట్టు రూ. 9.20 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే, రాబోయే సీజన్కు ముందు అతనికి ఎదురుదెబ్బ తగిలింది. జనవరి 3, శనివారం నాడు బీసీసీఐ ఆదేశాల మేరకు ఈ ఎడమచేతి వాటం పేసర్ను ఫ్రాంచైజీ విడుదల చేసింది. దేశంలో ఇటీవల ఒక హిందూ వ్యక్తి హత్యకు గురికావడం మరియు అక్కడ మైనారిటీల భద్రతపై భారతదేశం ఆందోళన వ్యక్తం చేసిన నేపథ్యంలో, బంగ్లాదేశ్ క్రికెటర్ పాల్గొనడంపై బీసీసీఐపై ఒత్తిడి పెరగడంతో ఈ పేసర్ను విడుదల చేశారు. ఆటగాడిని విడుదల చేయడంతో, అతనికి ఐపీఎల్ ఫీజు లభిస్తుందా లేదా ఐపీఎల్లో ఆడటం ద్వారా గణనీయమైన మొత్తాన్ని సంపాదించే అవకాశాన్ని కోల్పోతాడా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ మొత్తం విషయంపై వివిధ రకాల వాదనలు వినిపిస్తున్నాయి, కానీ బంగ్లాదేశ్ పేసర్కు ఎలాంటి డబ్బు అందకపోవచ్చని, కేకేఆర్ అతని స్థానంలో మరొకరిని తీసుకునే అవకాశం ఉందని బలమైన సూచనలు ఉన్నాయి.

ముస్తాఫిజుర్కు తన కాంట్రాక్ట్ డబ్బు అందుతుందా?

వర్గాల సమాచారం ప్రకారం, టోర్నమెంట్ ప్రారంభానికి రెండు నెలల ముందు విడుదల చేయబడినందున 30 ఏళ్ల ముస్తాఫిజుర్కు ఎలాంటి డబ్బు అందదు మరియు కేకేఆర్ అతని స్థానంలో మరొకరిని తీసుకుంటుంది. అలాగే, ఈ నిర్ణయం బీసీసీఐ ఆదేశాల మేరకు తీసుకున్నారని, ఈ విషయాన్ని ఫ్రాంచైజీ విడుదల చేసిన మీడియా ప్రకటనలో కూడా స్పష్టంగా పేర్కొంది. ముస్తాఫిజుర్ పరిస్థితి ఫోర్స్ మేజర్ అనే వర్గం కిందకు వస్తుంది. ఇది ఒక ఒప్పంద నిబంధన, ఇది ఆటగాడు మరియు ఫ్రాంచైజీ ఇద్దరి నియంత్రణకు మించిన తీవ్రమైన పరిస్థితి ఏర్పడినప్పుడు తమ బాధ్యతలను నిర్వర్తించకుండా ఉండటానికి పక్షాలకు అనుమతిస్తుంది. బీసీసీఐ అభ్యర్థన మేరకు ముస్తాఫిజుర్ ఐపీఎల్ నుండి వైదొలిగినందున, ఒక పక్షంగా కేకేఆర్ ఒప్పంద బాధ్యతలను నెరవేర్చాల్సిన అవసరం లేదు. ఐపీఎల్ నుండి వైదొలిగిన లేదా గాయం కారణంగా దూరమైన ఆటగాళ్ల కోసం నియమాలు ఐపీఎల్ నిబంధనల ప్రకారం, ఒక ఆటగాడు టోర్నమెంట్ నుండి వైదొలిగితే, అతనిపై రెండు సంవత్సరాల పాటు పోటీ నుండి నిషేధం విధిస్తారు మరియు అతనికి ఎలాంటి ఐపీఎల్ ఫీజు ఇవ్వరు. ఉదాహరణకు, హ్యారీ బ్రూక్ ఐపీఎల్ 2025 నుండి వైదొలిగాడు మరియు ఫలితంగా రెండు సీజన్ల పాటు నిషేధానికి గురయ్యాడు. అలాగే, వేలంలో అమ్ముడుపోయిన తర్వాత ఒక ఆటగాడు గాయపడి ఏ మ్యాచ్లోనూ ఆడలేకపోతే, అతనికి ఎలాంటి ఐపీఎల్ ఫీజు అందదు. అయితే, ముస్తాఫిజుర్ విషయంలో ఇది భిన్నమైనది, ఎందుకంటే అతను ఎంపికకు అందుబాటులో ఉన్నాడు, టోర్నమెంట్ నుండి వైదొలగలేదు లేదా గాయపడలేదు. అయినప్పటికీ, బీసీసీఐ ఆదేశాల మేరకు కేకేఆర్ అతన్ని విడుదల చేసింది, దాంతో ఈ విషయం మరింత సంక్లిష్టంగా మారింది.

# భారత ఫుట్ బాల్ సంక్షోభం





భారత ఫుట్బాల్ సంక్షోభంలో కూరుకుపోయింది. జాతీయ ఫుట్బాల్ లీగ్ (ఐఎస్ఎల్) అసలు జరుగుతుందా లేదా అనే దానిపై ఇంకా స్పష్టత లేదు. ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్ఎల్) భవిష్యత్తు అనిశ్చితంగా ఉన్న నేపథ్యంలో, భారత ఫుట్బాల్ క్రీడాకారులు, అంతర్జాతీయ స్టార్లతో కలిసి, ఫ్రాంచైజీ ఆధారిత టోర్నమెంట్కు నెలకొన్న ఈ దీర్ఘకాలిక పరిస్థితిని పరిష్కరించడానికి క్రీడల ప్రపంచ పాలక సంస్థ అయిన ఫిఫా జోక్యం చేసుకోవాలని కోరారు. గుర్ప్రీత్ సింగ్ సంధు, సందేశ్ జింగన్, సునీల్ ఛెత్రి వంటి భారత ఫుట్బాల్ ప్రముఖులు దేశంలో ఈ క్రీడ ఎదుర్కొంటున్న సంక్షోభం మధ్య జోక్యం చేసుకోవాలని ఫిఫాకు బహిరంగంగా విజ్ఞప్తి చేశారు. ఇది జనవరి నెల, ఇండియన్ సూపర్ లీగ్లో పోటీ ఫుట్బాల్ గేమ్లో భాగంగా మేము మీ తెరలపై కనిపించాల్సి ఉంది, అని ఇతర ఆటగాళ్లు కూడా ఉన్న ఒక వీడియోలో గుర్ప్రీత్ అన్నారు. దానికి బదులుగా, మనందరికీ తెలిసిన విషయాన్ని గట్టిగా చెప్పడానికి, భయం మరియు నిస్సహాయతతో ఇక్కడ ఉన్నాము, అని జింగన్ జోడించారు. ఆటగాళ్లు, సిబ్బంది, యజమానులు మరియు అభిమానులకు స్పష్టత, రక్షణ మరియు అంతకంటే ముఖ్యంగా భవిష్యత్తు అవసరం, అని ఛెత్రి అన్నారు. అయితే, అన్నింటికంటే ముఖ్యంగా, మేము ఒక విజ్ఞప్తి చేయడానికి ఇక్కడ ఉన్నాము. భారత ఫుట్బాల్ పాలక సంస్థ ఇకపై తన బాధ్యతలను నిర్వర్తించలేకపోతోంది. మేము ఇప్పుడు శాశ్వత స్తంభనను ఎదుర్కొంటున్నాము. మనం కాపాడుకోగలిగిన దానిని రక్షించుకోవడానికి ఇది చివరి ప్రయత్నం. కాబట్టి భారత ఫుట్బాల్ను రక్షించడానికి జోక్యం చేసుకుని, అవసరమైన చర్యలు తీసుకోవాలని మేము ఫిఫాను కోరుతున్నాము. ఈ సందేశం జ్యూరిచ్లోని ఉన్నతాధికారులకు చేరుతుందని మేము ఆశిస్తున్నాము. ఈ పిలుపు రాజకీయమైనది కాదు; ఇది ఘర్షణతో కాకుండా అవసరంతో కూడుకున్నది. ఇది పెద్ద మాటగా అనిపించవచ్చు, కానీ నిజం ఏమిటంటే, మేము మానవతా, క్రీడా మరియు ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాము. మరియు, వాస్తవానికి, మాకు వీలైనంత త్వరగా రక్షణ అవసరం. మేము కేవలం ఫుట్బాల్ ఆడాలనుకుంటున్నాము – దయచేసి అలా చేయడానికి మాకు సహాయం చేయండి, అని ఇతర ఆటగాళ్లు ఆ ప్రకటనలో తెలిపారు. ఆల్ ఇండియా ఫుట్బాల్ ఫెడరేషన్ () గురువారం ఇండియన్ సూపర్ లీగ్ ()లోని దాదాపు సభ్యులందరి నుండి లేఖలను అందుకుంది, రాబోయే 2025-26 సీజన్లో పాల్గొనడానికి తాము సిద్ధంగా ఉన్నామని వారు ధృవీకరించారు; ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్ఎల్) భవిష్యత్తు అనిశ్చితంగా ఉన్న నేపథ్యంలో, భారత ఫుట్బాల్

క్రీడాకారులు, అంతర్జాతీయ స్టార్లతో కలిసి, ఫ్రాంచైజీ ఆధారిత టోర్నమెంట్కు నెలకొన్న ఈ దీర్ఘకాలిక పరిస్థితిని పరిష్కరించడానికి క్రీడల ప్రపంచ పాలక సంస్థ అయిన ఫిఫా జోక్యం చేసుకోవాలని కోరారు. గుర్ప్రీత్ సింగ్ సంధు, సందేశ్ జింగన్, సునీల్ ఛెత్రి వంటి భారత ఫుట్బాల్ ప్రముఖులు దేశంలో ఈ క్రీడ ఎదుర్కొంటున్న సంక్షోభం మధ్య జోక్యం చేసుకోవాలని ఫిఫాకు బహిరంగంగా విజ్ఞప్తి చేశారు. ఇది జనవరి నెల, ఇండియన్ సూపర్ లీగ్లో పోటీ ఫుట్బాల్ గేమ్లో అయితే, అందించే సంతృప్తికరమైన ఆర్థిక మరియు పాలనా హామీలపై వారి భాగస్వామ్యం ఆధారపడి ఉంటుంది. సభ్య క్లబ్లు తమ నిరంతర భాగస్వామ్యం అనేది, భాగస్వామ్యానికి సంబంధించి ఎటువంటి లీగ్ పరిపాలన రుసుములు లేవని మరియు తగ్గిన సీజన్ల కారణంగా అయ్యే నిర్వహణ ఖర్చులకు పూర్తి ఆర్థిక బాధ్యత వహిస్తుందని హామీ ఇవ్వడంపై ఆధారపడి ఉంటుందని పేర్కొన్నాయి. అదనంగా, క్లబ్ సభ్యులు , లీగ్ యొక్క ఆర్థిక మరియు పాలనా నిర్మాణం కాలక్రమేణా ఎలా అభివృద్ధి చెందుతుందో వివరించే స్పష్టమైన, సమయానుకూల లక్ష్యాల సమితిని అందించాలని అభ్యర్థించారు. దీనితో పాటు, లీగ్కు మద్దతు ఇవ్వడానికి ప్రభుత్వం నుండి నిధులను పొందాలని క్లబ్ సభ్యులు ని కోరారు. దానికి బదులుగా, మనందరికీ తెలిసిన విషయాన్ని గట్టిగా చెప్పడానికి, భయం మరియు నిస్సహాయతతో ఇక్కడ ఉన్నాము, అని జింగన్ జోడించారు. ఆటగాళ్లు, సిబ్బంది, యజమానులు మరియు అభిమానులకు స్పష్టత, రక్షణ మరియు అంతకంటే ముఖ్యంగా భవిష్యత్తు అవసరం, అని ఛెత్రి అన్నారు. అయితే, అన్నింటికంటే ముఖ్యంగా, మేము ఒక విజ్ఞప్తి చేయడానికి ఇక్కడ ఉన్నాము. భారత ఫుట్బాల్ పాలక సంస్థ ఇకపై తన బాధ్యతలను నిర్వర్తించలేకపోతోంది. మేము ఇప్పుడు శాశ్వత స్తంభనను ఎదుర్కొంటున్నాము. మనం కాపాడుకోగలిగిన దానిని రక్షించుకోవడానికి ఇది చివరి ప్రయత్నం. కాబట్టి భారత ఫుట్బాల్ను రక్షించడానికి జోక్యం చేసుకుని, అవసరమైన చర్యలు తీసుకోవాలని మేము ఫిఫాను కోరుతున్నాము. ఈ సందేశం జ్యూరిచ్లోని ఉన్నతాధికారులకు చేరుతుందని మేము ఆశిస్తున్నాము. మరియు, వాస్తవానికి, మాకు వీలైనంత త్వరగా రక్షణ అవసరం. మేము కేవలం ఫుట్బాల్ ఆడాలనుకుంటున్నాము – దయచేసి అలా చేయడానికి మాకు సహాయం చేయండి, అని ఇతర ఆటగాళ్లు ఆ ప్రకటనలో తెలిపారు. ఆల్ ఇండియా ఫుట్బాల్ ఫెడరేషన్ () గురువారం ఇండియన్ సూపర్ లీగ్ ()లోని దాదాపు సభ్యులందరి నుండి లేఖలను అందుకుంది, రాబోయే 2025-26 సీజన్లో పాల్గొనడానికి తాము సిద్ధంగా ఉన్నామని వారు ధృవీకరించారు; అయితే, అందించే సంతృప్తికరమైన ఆర్థిక మరియు పాలనా హామీలపై వారి భాగస్వామ్యం ఆధారపడి ఉంటుంది. సభ్య క్లబ్లు తమ నిరంతర భాగస్వామ్యం అనేది, భాగస్వామ్యానికి సంబంధించి ఎటువంటి లీగ్ పరిపాలన రుసుములు లేవని మరియు తగ్గిన సీజన్ల కారణంగా అయ్యే నిర్వహణ ఖర్చులకు పూర్తి ఆర్థిక బాధ్యత వహిస్తుందని హామీ ఇవ్వడంపై ఆధారపడి ఉంటుందని పేర్కొన్నాయి. ఈ పిలుపు రాజకీయమైనది కాదు; ఇది ఘర్షణతో కాకుండా అవసరంతో కూడుకున్నది. ఇది పెద్ద మాటగా అనిపించవచ్చు, కానీ నిజం ఏమిటంటే, మేము మానవతా, క్రీడా మరియు ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాము. అంతకుముందు, సిటీ ఫుట్బాల్ గ్రూప్ () ముంబై సిటీ లో తన వాటాను విక్రయించి, ఇండియన్ సూపర్ లీగ్ () జట్టును దాని వ్యవస్థాపక యజమానుల పూర్తి నియంత్రణకు తిరిగి ఇచ్చింది. మాంచెస్టర్ సిటీ యాజమాన్యంలోని సమ్మేళనం నవంబర్ 2019లో ముంబై సిటీ లో 65% వాటాను కొనుగోలు చేయడం క్లబ్ ఆశయం, వృత్తి నైపుణ్యం మరియు ప్రపంచీకరణలో ఒక కీలకమైన క్షణం. తో దాని ఆరు సంవత్సరాల సంబంధంలో క్లబ్ గొప్ప విజయాన్ని సాధించింది.

# ఫుడ్ పాయిజనింగ్‌తో గిల్ ఔట్



భారత వన్డే కెప్టెన్ శుభ్మన్ గిల్ జనవరి 3, శనివారం నాడు జైపూర్లోని జైపురియా విద్యాలయ గ్రౌండ్లో సిక్కింతో జరిగిన పంజాబ్ విజయ్ హజారే ట్రోఫీ మ్యాచ్కు దూరమయ్యాడు. ఇండియా టుడే నివేదిక ప్రకారం, ఈ కుడిచేతి వాటం బ్యాటర్కు ఫుడ్ పాయిజనింగ్ అయినట్లు నిర్ధారణ కావడంతో, అతన్ని ప్లేయింగ్ ఎలెవన్ నుండి తప్పించారు. గిల్ జనవరి 3 మరియు 6 తేదీలలో జైపూర్లో సిక్కిం మరియు గోవాతో జరగాల్సిన పంజాబ్ మ్యాచ్లలో ఆడాల్సి ఉంది. 26 ఏళ్ల గిల్ ఆ రోజు ఉదయం అసౌకర్యంగా ఉందని ఫిర్యాదు చేయగా, వైద్య బృందం అతనికి విశ్రాంతి తీసుకోవాలని సూచించింది. ముందు జాగ్రత్త చర్యగా, జట్టు యాజమాన్యం అతన్ని జట్టులో ఆడించకూడదని నిర్ణయించింది. వైద్య సిబ్బంది అతని ఆరోగ్యాన్ని పర్యవేక్షిస్తారు మరియు పూర్తిగా కోలుకున్న తర్వాత అతను తిరిగి జట్టులోకి వస్తాడని భావిస్తున్నారు.

# 2025 టాలీవుడ్ రౌండప్

## భర్త మహాశయులకు విజ్ఞప్తి నుంచి వామ్మో వాయ్యో సాంగ్

మాస్ మహారాజా రవితేజ, కిషోర్ తిరుమల దర్శకత్వంలో, సుధాకర్ చెరుకూరి ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ భర్త మహాశయులకు విజ్ఞప్తి. ఈ చిత్రంలో రవితేజ సరసన డింపుల్ హయాతి, ఆషికా రంగనాథ్ కథానాయికలుగా నటిస్తున్నారు. మొదటి రెండు పాటలు ఇప్పటికే అద్భుతమైన స్పందనను పొందాయి. ఇప్పుడు, మేకర్స్ మూడవ ట్రాక్ వామ్మో వాయ్యో ను వరంగల్ లో నిర్వహించిన గ్రాండ్ ఈవెంట్ లో లాంచ్ చేశారు. భీమ్స్ సిసిరోలియో మరోసారి మాస్ ఆడియన్స్ కట్టిపడేసే సాంగ్ కంపోజ్ చేశారు. 'వామ్మో వాయ్యో' ఫుల్ జోష్‌తో సాగే ఫోక్ ట్రాక్‌గా నిలుస్తూ, వినగానే ఎనర్జీని ఇస్తుంది. లైవ్లీ ఆర్కెస్ట్రేషన్ పాటకు ప్రాణం పోస్తే, స్వాతి రెడ్డి అందించిన ప్రత్యేకమైన వాయిస్ ఈ పాటను మరో స్థాయికి తీసుకెళ్లింది. ఆమె వాయిస్‌లో ఉన్న ఆ ప్రత్యేక టోన్ పాటకు అదిరిపోయే ఎట్రాక్షన్ ని జోడించింది.



కలర్ ఫుల్ సెట్ డిజైన్ విజువల్స్‌ను మరింత రిచ్‌గా తీర్చిదిద్దుతూ, పాట లోని ఉత్సాహాన్ని తెరపై అద్భుతంగా ప్రజెంట్ చేసింది. దేవ్ పవార్ రాసిన లిరిక్స్‌లో రస్టిక్ ఫ్లేవర్‌తో పాటు పక్కా మాస్ టచ్ ఇచ్చింది. శేఖర్ వి.జె. మాస్టర్ కొరియోగ్రఫీ అయితే హై ఎనర్జీ స్టెప్స్‌తో కిక్ ఇచ్చింది. రవితేజ తన ట్రేడ్‌మార్క్ ఎనర్జిటిక్ డాన్స్‌తో మరోసారి అభిమానులను అలరించారు. ఆశికా రంగనాథ్, డింపుల్ హయతి ఇద్దరూ గ్లామర్‌తో పాటు డ్యాన్స్ మూమెంట్స్ తోఆకట్టుకున్నారు. ముగ్గురి మధ్య కెమిస్ట్రీ స్క్రీన్ డాన్స్ ఫ్లోర్‌ను పూర్తిగా దద్దరిల్లేలా చేస్తుంది. 'వామ్మో వాయ్యో' ఆల్బమ్‌లో ఇప్పటివరకు వచ్చిన బెస్ట్ సాంగ్‌గా అలరించింది. ఈ పాట సినిమాపై ఉన్న బజ్‌ను ఇంకో లెవల్‌కు తీసుకెళ్ళింది. సినిమాకు ప్రసాద్ మురెళ్ల సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రొడక్షన్ డిజైనర్ ప్రకాశ్. ఈ సంక్రాంతికి జనవరి 13న వస్తున్న భర్త మహాశయులకు విజ్ఞప్తి తప్పకుండా చూడాల్సిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. సాంగ్ లాంచ్ ఈవెంట్ లో డైరెక్టర్ కిషోర్ తిరుమల మాట్లాడుతూ.. హాయ్ వరంగల్. భద్రకాళి అమ్మవారు, రుద్రమదేవి పుట్టిన నేల ఇది. ఇక్కడికి వస్తే చాలా ధైర్యంగా అనిపించింది. భర్త మహాశయులకు విజ్ఞప్తి జనవరి 13న రిలీజ్ అవుతుంది.

## గోదారి గట్టుపైన ఎంటర్‌టైనింగ్ గోదావరి -రూటెడ్ టీజర్

మేమ్ ఫేమస్‌తో స్ట్రాంగ్ డెబ్యు చేసిన న్యూ ఏజ్ యాక్టర్ సుమంత్ ప్రభాస్ గోదారి గట్టుపైన సినిమాతో అలరించబోతున్నారు. ఈ చిత్రం రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్ కు ఫస్ట్ వెంచర్. ఎమ్.ఆర్. ప్రొడక్షన్స్ షార్ట్ ఫిల్మ్‌లతో పాపులరైనా సుభాష్ చంద్ర దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. నిధి ప్రదీప్ కథానాయికగా అరంగేట్రం చేస్తుండగా, జగపతి బాబు, రాజీవ్ కనకాల కీలక పాత్రలు పోషిస్తున్నారు. గోదారి గట్టుపైన ప్రపంచాన్ని పరిచయం చేస్తూ ఈ సినిమా టీజర్‌ను మేకర్స్ ఈరోజు లాంచ్ చేశారు. గోదావరి తీర ప్రాంతం నేపథ్యంగా రూపొందిన ఈ చిత్రం, గ్రామీణ జీవితంలోని ఉత్సాహాన్ని 'ఆస్కార్ గ్యాంగ్'గా పాపులరైన ఫ్రెండ్స్ గ్యాంగ్ ద్వారా ఆకట్టుకునేలా చూపించారు. సుమంత్ ప్రభాస్ రాజు పాత్ర సరదా మనస్తత్వం కలిగిన యువకుడిగా కనిపించారు. అతని జీవితంలో మాయ (నిధి ప్రదీప్) రావడంతో మొదలయ్యే ప్రేమకథ జాలీగా, హ్యూమర్, స్నేహంపండుగ వాతావరణాల మధ్య ఆహ్లాదంగా సాగుతుంది. వైబ్రెంట్ విజువల్స్‌తో నిండిన టీజర్‌లో స్నేహితుల గ్యాంగ్ మధ్య కెమిస్ట్రీ, లీడ్ జంట



మధ్య పుట్టే హార్ట్ టచ్చింగ్ రొమాన్స్‌ను అందంగా చూపించారు. హాస్యం, ప్రేమ, భావోద్వేగాలను మేళవిస్తూ దర్శకుడు సుభాష్ చంద్ర కొత్తదనంతో కూడిన హార్ట్‌వార్మింగ్ కథనాన్ని అందించారు.

సుమంత్ ప్రభాస్ సహజంగా రాజు పాత్రలో ఒదిగిపోయాడు. అతని కామిక్ టైమింగ్ ఆకట్టుకుంటుంది. నిధి ప్రదీప్ అందంగా కనిపించింది. జగపతి బాబు, రాజీవ్ కనకాల పాత్రలు సినిమా డెప్త్‌ని పెంచుతాయి. సుదర్శన్, రాజ్ కుమార్ కాసిరెడ్డి, రాఘవ్, రోహిత్‌కృష్ణవర్మ తమ హ్యూమర్‌తో నవ్వులు పూయిస్తారు. సాయి సంతోష్ సినిమాటోగ్రఫీ గోదావరి ప్రాంతాన్ని సహజత్వంతో, కళ్లకు విందుగా చూపిస్తే, నాగ వంశీ కృష్ణ సంగీతం సినిమాకు పర్ఫెక్ట్ లైట్ ? బ్రీజీ గ్రామీణ వాతావరణాన్ని అందిస్తుంది. ప్రొడక్షన్ విలువలు బలంగా ఉన్నాయి. ప్రొడక్షన్ డిజైనర్‌గా ప్రవాళ్య, ఎడిటర్‌గా అనిల్ కుమార్ పి, సౌండ్ డిజైనర్‌గా నాగార్జున తల్లపల్లి అద్భుతమైన వర్క్ ఇచ్చారు. యూత్‌ఫుల్ ఎనర్జీ, రూటెడ్ విజువల్స్, గోదారి గట్టుపైన స్నేహం, ప్రేమని సెలబ్రేట్ చేసుకునే ఫీల్-గుడ్ రూరల్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం ప్రేక్షకులని అలరించనుంద్ని, సుమంత్ ప్రభాస్ మాట్లాడుతూ..అందరికీ హ్యాపీ న్యూ ఇయర్. చాలా రోజుల తర్వాత ఈ స్టేజ్ పైకి రావడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా షూటింగ్ కోసం ఫస్ట్ టైం గోదావరి వెళ్ళాను. ఆ ప్రాంతానికి వెళ్ళినప్పుడు అర్థమైంది గోదావరి అంటే జస్ట్ ఒక ప్రాంతం కాదు అది ఒక కల్చర్ ఎమోషన్. ఆ ఫీలింగ్ వేరు. అక్కడ ప్రజలు మాట్లాడే విధానం చాలా స్వీట్‌గా ఉంటుంది. వాళ్ల మర్యాద కూడా చాలా అద్భుతంగా ఉంటుంది. కేరళ కంటే చాలా అద్భుతమైన లొకేషన్స్ గోదావరి ప్రాంతంలో ఉన్నాయి. అది నేను పర్సనల్గా ఎక్స్పీరియన్స్ చేశాను. ఈ సినిమాకు ముందు దాదాపుగా 80 కథలు విన్నాను. డైరెక్టర్ సుభాష్ ఈ కథని చెప్పినప్పుడు చాలా ఎక్సైట్ అయ్యాను. తను దాదాపుగా వంద షార్ట్ ఫిలిం చేశాడు. అది మామూలు విషయం కాదు. ప్రతి ఫిల్మ్ చాలా క్వాలిటీగా ఉండేది. అవి చూసి ఇన్స్పైర్ అయ్యాను నేను. నా సెకండ్ సినిమాకి ఆయన డైరెక్టర్ కావడం చాలా ఆనందంగా ఉంది. ఒక కిటికీ నుంచి పల్లెటూరిని చూసినట్టుగా ఉంటుంది ఈ సినిమా. నేను తెలంగాణ ప్రాంతంలో పుట్టి పెరిగాను. నాకు గోదావరి యాస పలకడం నిజంగా ఒక సవాల్. డైరెక్టర్ నన్ను చాలా బాగా ట్రైన్ చేశారు. మీరు గాని టికెట్ కొని థియేటర్లో కూర్చుంటే గోల్డెన్ అవర్ లో గోదావరి పడవ ఎక్కినట్టుగా ఉంటుంది.సినిమా మీరు చాలా ఎంజాయ్ చేస్తారు. మా నిర్మాతకి థాంక్యూ. చాలా ఫ్యాషన్ తో చాలా క్వాలిటీతో తీశారు. మా టీమ్ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు.

## 'ద్రౌపది 2'లో విలన్‌గా చిరాగ్ జానీపై పెరుగుతోన్న ఎక్స్‌పెక్టేషన్స్

అనౌన్స్‌మెంట్ రోజు నుంచే ప్రేక్షకుల్లోనే కాకుండా సినీ వర్గాల్లోనూ మోహన్.జి దర్శకత్వంలో రూపొందుతోన్న హిస్టారికల్ యాక్షన్ డ్రామా 'ద్రౌపది 2'పై అంచనాలు పెరుగుతున్నాయి. 14వ శతాబ్దంలో దక్షిణ భారతదేశపు నేపథ్యంలో సాగే కథతో ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో బహుభాషా చిత్రంగా రూపొందించారు. సినిమా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుని యు/ఎ సర్టిఫికేట్‌ను పొందింది. రిచర్డ్ రిషి లుక్, చక్కటి పాటలు, విజువల్స్ సినిమాపై ఉన్న ఎక్స్‌పెక్టేషన్స్‌ను మరింతగా పెం చాయి. ఇందులో చిరాగ్ జానీ విలన్‌గా నటిస్తుండటం అంచనాలను నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్లాయి. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు మోహన్.జి మాట్లాడుతూ "మహమ్మద్‌బీన్ తుగ్లక్ పాత్రలో చిరాగ్ నటించారు. ఈ పాత్రను విలన్‌గానే కాకుండా.. తను తీసుకునే నిర్ణయాల వల్ల సమస్యల్లో పడే పాలకుడిగా చూపించే క్రమంలో దాన్ని చిరాగ్ అద్భుతంగా పోషించారు. చరిత్రలో తుగ్లక్‌ను తెలి వైన మూర్ఖుడు అని అంటుంటారు. ఇలాంటి పాత్రను చేయాలంటే లుక్ పరంగా గంభీరంగా కనిపిస్తూనే మేథస్సు, తెలివిని బ్యాలెన్స్ చేస్తూ నటించే యాక్టర్ కావాలి. ఇలాంటి వేరియేషన్‌ను చూపించటం చాలా కష్టంతో కూడుకున్నది. చిరాగ్ ఆ పాత్రలో పూర్తిగా లీనమై నటించి పాత్రలో అన్నీ రకాల ఎమోషన్స్‌ను అద్భుతంగా పలికిం చారు" అన్నారు. ద్రౌపది 2లో 'ద్రౌపతి 2' సినిమాలో రిచర్డ్ రిషి హీరోగా, రక్షణ ఇందుసుదన్ హీరోయిన్‌గా నటించారు. నట్టి నటరాజ్ ఒక కీలక పాత్రలో కనిపించనున్నారు.



## 2025లో గల్లంతైన టాలీవుడ్ స్టార్ డైరెక్టర్లు

**2025 సంవత్సరం టాలీవుడ్ బాక్సాఫీస్ చరిత్రలో ఒక విచిత్రమైన మైలురాయిగా నిలిచిపోనుంది. వెయ్యి కోట్లు, రెండు వేల కోట్ల వసూళ్లు ఒకవైపు పలకరిస్తున్నా.. టాలీవుడ్ మేధావి వర్గం మరియు సినీ విశ్లేషకులను ఒక ప్రశ్న మాత్రం వేధిస్తూనే ఉంది. అదే.. మన దర్శకులకు ఈ ఏడాది ఏం మిగిల్చింది? కొందరు భారీ విజయాలను అందుకున్నా తమ పాత రికార్డులను దాటలేకపోయారు, మరికొందరు భారీ అంచనాల మధ్య వచ్చి బాక్సాఫీస్ వద్ద చతికిలబడ్డారు. 2025లో ఏమీ సాధించలేకపోయిన, లేదా ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయారు. ఓ రకంగా చెప్పాలంటే ... 2025 టాలీవుడ్‌కు ఒక కష్టమైన గుణపాఠం నేర్పింది. కేవలం స్టార్స్ కే కాదు, మన అగ్ర దర్శకులకు కూడా ఈ ఏడాది ఒక చేదు జ్ఞాపకంగా మిగిలిపోయింది. భారీ బడ్జెట్‌లు, స్టార్ కాస్టింగ్, క్రేజీ సీక్వెల్స్.. ఇలా అన్నీ ఉన్నా, కంటెంట్ లో బలం లేకపోతే ప్రేక్షకులు ఎంతటి వారినైనా నిర్దాక్షిణ్యంగా పక్కన పెడతారని ఈ ఏడాది నిరూపితమైంది. 2025 ముగిసే సమయానికి తమ క్రేజ్‌ను పెంచుకోలేక, ఉన్న ఇమేజ్‌ను కూడా డ్యామేజ్ చేసుకున్న 10 మంది దర్శకుల గురించి చూద్దాం...**



**సందీప్ రాజ్ మోగ్లీ** నేషనల్ అవార్డ్ విన్నింగ్ సినిమా కలర్ ఫోటో తర్వాత సందీప్ రాజ్ నుంచి వస్తున్న సినిమా కావడంతో మోగ్లీపై భారీ అంచనాలు ఉండేవి. కానీ, ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద దారుణంగా విఫలమైంది. బలహీనమైన రాత, ఆకట్టుకోని కథనం వల్ల ప్రేక్షకులు ఈ సినిమాకు అస్సలు కనెక్ట్ అవ్వలేకపోయారు. సందీప్ తన డైరెక్షన్, రైటింగ్ స్టైల్‌ను మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



**బోయపాటి శ్రీను అఖండ 2**

అఖండ లాంటి భారీ హిట్ తర్వాత వచ్చిన సీక్వెల్ ఇది. కానీ, బోయపాటి పాత ఫార్ములా ఈసారి బెడిసికొట్టింది. విపరీతమైన యాక్షన్, అర్థం లేని స్పీచ్‌లు, నాసిరకం వీఎఫ్ఎక్స్, బలహీనమైన విలన్లు.. వెరసి అఖండ 2 ఒక విసుగు పుట్టించే సినిమాగా మిగిలిపోయింది. బోయపాటి తన మేకింగ్ స్టైల్‌ను అప్డేట్ చేసుకోకపోతే కష్టమే!

**మహేష్ బాబు ఆంధ్ర కింగ్ తాలూకా**



మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి వంటి డీసెంట్ హిట్ తర్వాత మహేష్ బాబు నుంచి వచ్చిన ఈ చిత్రం అంచనాలను అందుకోలేకపోయింది. సినిమాకు పాజిటివ్ టాక్ వచ్చినా బాక్సాఫీస్ వద్ద నిలబడలేకపోయింది. ప్రమోషన్లలో వైఫల్యం, ఆసక్తి లేని ప్లాట్ వల్ల ఆడియన్స్ థియేటర్లకు రాలేదు.



**నీరజ కోన తెలుసు కదా**

ప్రముఖ కాస్ట్యూమ్ డిజైనర్ నీరజ కోన ఈ సినిమాతో మెగా ఫోన్ పట్టారు. ఫెమినిజం, సెన్సిటివ్ ఇష్యూస్ గురించి చెప్పాలనుకున్న ఈ ప్రయత్నం బెడిసికొట్టింది. పరిణతి లేని కథనం, గందరగోళమైన పాత్రల వల్ల ఈ సినిమా టాక్సిక్ () గా అనిపించిందే తప్ప, అనుకున్న సందేశాన్ని ఇవ్వలేకపోయింది.

**క్రిష్ జాగర్లమూడి ఘాటి**



ఈ ఏడాది అతిపెద్ద డిజాస్టర్లలో ఇదొకటి. అనుష్క వంటి స్టార్ ఉన్నా, క్రిష్ ఒక రొటీన్ రివెంజ్ డ్రామాను అందించారు. కథలో ఎమోషన్ లేకపోవడం, కేవలం అరుపులు, గోలలతో సినిమాను లాగించడం వల్ల ప్రేక్షకులు దీనిని తిరస్కరించారు. క్రిష్ మార్క్ మ్యాజిక్ ఇందులో అస్సలు కనిపించలేదు.



**గౌతమ్ తిన్ననూరి కింగ్డమ్**

జెర్సీ వంటి క్లాసిక్ ఇచ్చిన గౌతమ్ నుంచి వచ్చిన కింగ్డమ్ పెను నిరాశను మిగిల్చింది. సాగదీసిన కథనం, పస లేని ఎమోషన్స్, కొత్తదనం లేని రైటింగ్ వల్ల సినిమా బోర్ కొట్టించింది. జెర్సీ రేంజ్ ఎమోషన్ ను ఆశించిన ప్రేక్షకులకు ఇది ఒక సోల్-లెస్ ((జీవం లేని) మూవీలా అనిపించింది.

**ప్రవీణ్ కండ్రేగుల శుభం ? పరదా**



ప్రవీణ్ ఈ ఏడాది రెండు సినిమాలతో వచ్చారు. శుభంలో హ్యూమర్ ఉన్నా సాగదీసినట్టు అనిపించింది. ఇక పరదాలో ఒక మంచి ప్రోగ్రెసివ్ ఐడియా ఉన్నా, దానిని ఎగ్జిక్యూట్ చేయడంలో విఫలమయ్యారు. ప్రవీణ్ లో టాలెంట్ ఉన్నా, కథను నడిపించడంలో పట్టు కోల్పోయారు.



**శైలేష్ కొలను హిట్: ది థర్డ్ కేస్**

సైంధవ్ ఫ్లాప్ తర్వాత శైలేష్ కు హిట్ 3 చాలా కీలకంగా మారింది. సినిమా కమర్షియల్‌గా యావరేజ్ అనిపించుకున్నా, దర్శకుడిగా శైలేష్ కు ఏమీ కలిసి రాలేదు. సస్పెన్స్ మెయింటైన్ చేయడంలో, ఎమోషనల్ వెయిట్ చూపించడంలో శైలేష్ తడబడ్డారు.

**కళ్యాణ్ శంకర్ మ్యాడ్ స్క్వేర్**

మ్యాడ్ సీక్వెల్‌గా వచ్చిన ఈ సినిమా అక్కడక్కడా నవ్విం చినా, కథలో పస లేకపోవడంతో సాగదీసినట్టు అనిపించింది. మొదటి భాగంలోని ఫ్రెష్ నెస్ ఇందులో కనిపించలేదు. ఈ సినిమా వల్ల కళ్యాణ్ కెరీర్‌కు ఒరిగిందేమీ లేదు.







**చందూ మొండేటి తండేల్**

కార్తికేయ 2తో పాన్ ఇండియా హిట్ కొట్టిన చందూకు తండేల్ ఒక చేదు అనుభవం. మంచి బడ్జెట్, స్టార్ కాస్ట్ ఉన్నా.. సెకండ్ హాఫ్ లో కథా గమనం దెబ్బతింది. అద్భుతమైన విజువల్స్ ఉన్నా, కథలో బలం లేకపోవడంతో ఇది ఒక యావరేజ్ మూవీగా మిగిలిపోయింది.

ఏదైమైనా... స్ట్రాంగ్ ఉండే స్క్రిప్టు, రైటింగ్ , స్పష్టమైన విజన్ లేకపోతే ఎంతటి స్టార్ డైరెక్టర్ అయినా పతనం తప్పదని 2025 నిరూపించింది. కొందరికి ఇది కేవలం ఒక నిరాశాజనక ఏడాది అయితే, మరికొందరికి తమ కెరీర్‌ను మళ్ళీ మొదటి నుంచి నిర్మించుకోవాల్సిన పరిస్థితిని కల్పించింది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044